ఈనాడు
యాదాద్రి భువనగిరి
బుధవారం 3 జనవరి 2018
16 పేజీలు



ఎన్నికల వ్యయం చెప్పాల్సిందే

- తప్పుడు లెక్కలు చూపితే ఎన్నికల్లో పోటీకి అనర్హత
- వ్యయ పరిమితిని నిర్ణయించిన రాష్ట్ర ఎన్నికల సంఘం
- ప్రధాన పార్టీల పోటీదారుల్లో గుబులు


జిల్లా	పంచాయతీల సంఖ్య
నల్గొండ	502
సూర్యాపేట	323
యాదాద్రి భువనగిరి	334

ఈనాడు, యాదాద్రి

మరో ఆరేడు నెలల్లో పంచాయతీ ఎన్నికలు జరగనున్న దృష్ట్యా పోటీచేసే అభ్యర్థుల వ్యయపరిమితులను రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. గత పంచాయతీ ఎన్నికలు జరిగిన తరహాలోనే ఈసారి పది వేలలోపు జనాభా ఉన్న స్థానాల్లో పోటీచేసే సర్పంచి అభ్యర్థి రూ.40వేల వరకు, వార్డు సభ్యుడిగా పోటీ చేసే అభ్యర్థి రూ.6వేల వరకే ఖర్చు పెట్టాలి. ఒకవేళ 10వేల జనాభా కంటే ఎక్కువగా ఉన్న పంచాయతీ అయితే సర్పంచి అభ్యర్థి రూ.80 వేల వరకు, వార్డు సభ్యుడు గరిష్ఠంగా రూ.10వేల వరకే ఖర్చు పెట్టాలి. గ్రామ పంచాయతీల ఆర్థిక పరిపుష్టికి త్వరలోనే ప్రత్యేక పంచాయతీరాజ్ చట్టాన్ని తేస్తామని సర్కారు ప్రకటించడంతో ప్రస్తుతం సర్పంచి పదవికి పోటీ చేయడానికి చాలా మంది ఉత్సుకత చూపుతున్నారు. సర్కారు నుంచి పంచాయతీలకు నిధులు దండిగా వస్తాయని ప్రచారం ఊపందుకోవడంతో పల్లెల్లో ఇప్పటినుంచే ఎన్నికల వేడి పెరుగుతోంది.

అలాచేస్తే అనర్హత వేటు

ఎన్నికల ఫలితాలు వెలువడిన 45 రోజుల్లోపు పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులందరూ వారివారి ఎన్నికల వ్యయాన్ని రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమర్పించాలి. వీటన్నింటినీ సరిపోల్చడానికి ఈసారి నుంచి కొత్తగా కేంద్ర ఎన్నికల పరిశీలకులను రప్పించడానికి ఎన్నికల సంఘం నిర్ణయించడంతో ఒకవేళ తప్పుడు (మిగతా 7లో)



నూతన శుభాకాంక్షలు

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మంత్రి జగదీశ్‌రెడ్డితోపాటు ఉమ్మడి జిల్లాల ప్రజా ప్రతినిధులు మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో విప్ గొంగిడి సునిత, ఉమామాధవరెడ్డి, ఎమ్మెల్సీ కృష్ణారెడ్డి, ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, వేముల వీరేశం, గాదరి కిషోర్, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, భాస్కర్‌రావు, రవీంద్రకుమార్, అటవీ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, నోముల నర్సింహయ్య, కంచర్ల భూపాల్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి తదితరులున్నారు. – న్యూస్‌టుడే, నల్గొండ అర్బన్



- పేస్కూళ్ల ఏర్పాటులో జాప్యం
- 8 నెలలైనా ముందుకు పడని అడుగు
- స్థల పరిశీలనతోనే ఆగిన ప్రక్రియ
- నిరాశలో పేద, మధ్య తరగతి కుటుంబాలు

బడిబుడి అడుగులు

ఈనాడు, డిజిటల్, సూర్యాపేట

కేజీ టు పీజీ విద్యను ఉచితంగా అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా వెనుకబడిన తరగతుల విద్యార్థులు లబ్ధిపొందేలా అన్ని నియోజకవర్గాల్లో గురుకులాలు, డిగ్రీ కళాశాలలను నూతనంగా ప్రారంభించింది. కార్యక్రమంలో భాగంగా జిల్లాల్లో చిన్నారులకు ఉపయోగపడేలా ఆటల బడులు ప్రారంభించాలని తలచింది. వీటిని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని అమలు చేస్తామని స్వయంగా ముఖ్యమంత్రే ప్రకటించారు. వివిధ కారణాలతో ప్లేస్కూల్స్(ఆటల బడులు) ఏర్పాటయ్యేందుకు మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. వేసవి సెలవుల అనంతరం జూన్‌లో పాఠశాలలతోపాటు వీటిని ప్రారంభించాలని భావించారు. విద్యా సంవత్సరం ఆరంభమై ఆరు నెలల గడిచిపోయింది. పాఠశాలల ఏర్పాటుకు ఆయా జిల్లాల్లో అనువైన (మిగతా 7లో)

అనితా రామచంద్రన్‌కు అదనపు బాధ్యతలు 7లో



పింఛన్లకు ధర్నా

పింఛన్లు ఇవ్వాలని కోరుతూ కొలనుపాకకు చెందిన లబ్ధిదారులు మంగళవారం స్థానిక బ్రాంచి తపాలా కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. మూడు నెలలుగా తమకు పింఛన్లు అందలేదని.. ఫలితంగా అవి రద్దయ్యే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నిధులు రాకపోవడం వల్లే చెల్లించలేక పోతున్నామని బీపీఎం రమేష్ చెప్పారు. రెండు రోజుల్లో పింఛన్లు ఇచ్చేలా చూస్తానని ఎంపీడీవో శ్రీనివాస్ హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు శాంతించారు.

– న్యూస్‌టుడే, కొలనుపాక(ఆలేరు)





ఖజానాలు ఖాళీ

- మళ్లీ నగదు కొరత
- మూతపడుతున్న ఏటీఎంలు
- ఆగిన ఆసరా పింఛన్ చెల్లింపులు

భువనగిరి, న్యూస్‌టుడే

బ్యాంకుల్లో నగదు కొరత మళ్లీ మొదటికొచ్చింది. ఆర్బీఐ ఆంక్షలు, ఆదాయ పన్నుశాఖ నిఘాతో ప్రజల్లో అపోహలు నెలకొని చెల్లింపుల సంక్షోభం కొనసాగుతూనే ఉంది. ఆర్‌బీఐ నగదు విడుదల చేయడంతో కొంతకాలం తాత్కాలిక ఉపశమనం కలిగినా మళ్లీ ఆ పరిస్థితి మొదటికొచ్చింది. ప్రస్తుతం బ్యాంకుల్లో ఖజానా ఖాళీ కావడంతో చెల్లింపుల సంక్షోభం తీవ్రరూపం దాల్చింది. యాదాద్రి భువనగిరి జిల్లాలోని బ్యాంకులన్నింటిలో ఇదే పరిస్థితి నెలకొంది. జిల్లాలో 18 బ్యాంకులకు సంబంధించిన సుమారు 98శాఖలున్నాయి. దాదాపు అన్ని బ్యాంకుల్లోనూ కొంతకాలంగా ఇదే పరిస్థితి నెలకొంది. ఇటీవల సమస్య పెరిగింది. దీంతో ఖాతాదారులు నగదు కోసం ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రభావంతో ఏటీఎంలు కూడా మూతపడ్డాయి. అవి ఎప్పుడు తెరుస్తున్నారో.. ఎప్పుడు మూస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. ఎస్‌బీఐ ప్రధాన చెస్ట్‌లో నోట్ల రద్దుకు పూర్వం ఎప్పటికీ సుమారు రూ.50కోట్ల వరకు నిల్వ ఉండేది. నోట్ల రద్దుతో పరిస్థితి తారుమారైంది. ఆర్‌బీఐ నుంచి కొత్త నోట్లు రాక తగ్గడంతో ఏడాది కాలంగా (మిగతా 7లో)

ఆగిన పింఛన్లు

నగదునిల్వ కొరత వల్ల జిల్లాలో ఆసరా పింఛన్ల పంపిణీకి ఆటంకంగా ఏర్పడింది. డిసెంబర్‌లో చెల్లించాల్సిన పింఛన్లు సగం మందికి కూడా ఇంకా అందలేదు. ఆర్బీఐ నుంచి ఈ డబ్బు నేరుగా చెస్ట్ బ్యాంక్‌కు వస్తుంది. అక్కడి నుంచి తపాలాశాఖకు అందజేస్తారు. డిసెంబర్ నెలలో 92,943 మందికి రూ.11.24కోట్లు మంజూరుకాగా ఆర్బీఐ కేవలం రూ.4కోట్లు మాత్రమే ఇచ్చింది. రూ.కోటిన్నరను భువనగిరి ఎస్‌బీఐ సమకూర్చింది. డిసెంబర్ నెలాఖరు వరకు పూర్తిస్థాయిలో ఆర్బీఐ డబ్బులు విడుదల చేయాల్సి ఉన్నా ఇంత వరకూ సమకూర్చలేదు. సుమారుగా రూ.7.5 కోట్లు రావాల్సి ఉంది. ఇంకా 40వేల మంది వితంతువు, వృద్ధులు, ఇతర పింఛన్‌దారులు పింఛన్ డబ్బుల కోసం తపాలా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఈ నిధులు ఎప్పుడొస్తాయో తెలియని పరిస్థితి నెలకొంది.

మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి జైలు, జరిమానా

ఒకరికి నాలుగురోజుల జైలు

భువనగిరి నేరవిభాగం, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలు నడుపుతూ ట్రాఫిక్ పోలీసుల తనిఖీల్లో పట్టుబడిన వాహన చోదకులను మంగళవారం కోర్టులో హాజరుపర్చినట్లు ట్రాఫిక్ ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గత వారం నుంచి జాతీయ రహదారి వెంబడి రాయగిరి, గుడూరు టోల్‌ప్లాజా, నల్గొండ అండర్ పాస్ వంతెనల వద్ద వాహన చోదకులకు శ్వాస విశ్లేషణ పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా మద్యం తాగి వాహనాలు నడుపుతూ 17 మంది వాహన చోదకులు పట్టుబడినట్లు పేర్కొన్నారు. వారందరినీ భువనగిరి కోర్టులో ప్రవేశపెట్టగా ఒకరికి నాలుగు రోజులు, మరొకరికి మూడు రోజులు, ఒకరికి రెండు రోజులు, ఆరుగురికి 24 గంటల జైలు శిక్షతో పాటు రూ.2 వేల జరిమానా, మిగతా 8 మందికి రూ.2 వేల జరిమానాను అదనపు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి టి.నాగరాణి విధించినట్లు ఎస్సై తెలిపారు. వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలని, లేదంటే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్సై నాగేశ్వరరావు అన్నారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి

టీవీ పెడుతుండగా ఘటన

డిండి, న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో వివాహిత మృతి చెందిన ఘటన మండలంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. డిండి మండలం దేవత్‌పల్లితండాకు చెందిన రామావత్ హనుమంతు భార్య పార్వతి(40) తలస్నానం చేసి ఇంట్లోని టీవీ ఆన్ చేయడానికి ప్లగ్‌ను పెడుతుండగా విద్యుత్తు ప్రమాదానికి గురై అక్కడిక్కడే మృతి చెందారు. మృత్యురాలుకు ఇద్దరు కుమారులు ఉన్నారు. తమకెలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

నల్గొండ నేరవిభాగం, న్యూస్‌టుడే: రైలు కిందపడి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం నల్గొండలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం... యాదాద్రి భువనగిరి జిల్లా బండ సోమారం గ్రామానికి చెందిన కాకి మహేష్(34) కొంత కాలంగా యువతిని ప్రేమిస్తున్నాడు. ప్రేమ విఫలం కావడంతో మనస్తాపం చెంది నల్గొండ రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడినట్లు రైల్వే ఎస్సై అచ్చ్యుతం తెలిపారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

గొలనుకొండలో కూలిన విద్యుత్తు స్తంభాలు

గొలనుకొండ(ఆలేరు), న్యూస్‌టుడే : గొలనుకొండ - అమ్మనబోలు మార్గంలో వెళుతున్న వరికోత యంత్రం రోడ్డు పక్కనున్న విద్యుత్తు స్తంభానికి



హార్వెస్టర్ ఢీకొట్టడంతో కూలిన విద్యుత్తు స్తంభం, నియంత్రిక

తగలడంతో రెండు స్తంభాలు కూలిపోయాయి. హార్వెస్టర్‌ను నిర్లక్ష్యంగా నడపడంతోనే ఈ సంఘటన జరిగినట్లు డిస్కం అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. రెండు స్తంభాలతోపాటు ఒక నియంత్రిక కూడా నేల మీద పడిపోయింది. ప్రాణనష్టం జరగలేదు. ఈ ఘటనతో సుమారు పది వ్యవసాయ బావులకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. ఈ విషయమై పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని ఆలేరు డిస్కం ఏఈ అనిల్‌కుమార్ విలేకరులకు చెప్పారు.

పైవంతెన నిర్మించాలని రాస్తారోకో

కామినేని(నార్కట్‌పల్లి), న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై ప్రమాదకరమైన కామినేని వై జంక్షన్‌ను వెంటనే మూసివేసి పైవంతెన (ఫ్లైఓవర్) నిర్మించాలని స్థానికులు మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. ఎం.యడవల్లికి చెందిన పాశం క్రిష్టారెడ్డి సోమవారం తన వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్తూ గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో మృతిచెందిన విషయం తెలిసిందే. దీంతో ఆగ్రహించిన బంధువులు ప్రమాదానికి కారణమైన చౌరస్తాను మూసి వేయాలని రాస్తారోకో నిర్వహించారు. అనంతరం అంతిమయాత్రను కొనసాగించి అంత్యక్రియలు చేపట్టారు.



కామినేని వై జంక్షన్‌లో రాస్తారోకో చేస్తున్న స్థానికులు, బంధువులు

కుటుంబ కలహాలతో ఉన్మాదిగా మారిన తండ్రి

- కుమార్తెకు విషం తాగించిన తండ్రి
- తాను తాగి ఆత్మహత్యాయత్నం
- నిలదీసిన అత్తపై బ్లేడుతో దాడి
- తీవ్రగాయాలతో ఆసుపత్రికి తరలింపు



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నర్సింహారావు



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పాప

తమ్మారం(మేళ్లచెరువు), న్యూస్‌టుడే: భార్యపై అనుమానం, కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఉన్మాదిగా మారి కన్న కూతురినే బలితీసుకోబోయాడు. అంతేకాదు.. నిలదీసిన అత్తపై కూడా దాడి చేసి తానూ ఆత్మహత్యకు యత్నించాడు. ఈ ఘటన చింతలపాలెం మండలం తమ్మారంలో మంగళవారం చోటు చేసుకుంది. గరిడేపల్లి మండలం గానుగబండకు చెందిన చల్లా నర్సింహారావు చింతలపాలెం మండలం తమ్మారం గ్రామానికి చెందిన లావణ్యను ఐదేళ్ల కిందట వివాహమాడాడు. వీరికో పాప పేరు నవ్యశ్రీ(ఏడాది వయసు). ఈయన ప్రస్తుతం మేళ్లచెరువులోని కీర్తి సిమెంటు పరిశ్రమలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. కుటుంబంతో ఇక్కడే అద్దె ఇంట్లో నివాసముంటున్నారు. భార్యపై అనుమానంతో తరచూ ఘర్షణలు జరిగేవి. దీంతో ఆమె కుమార్తెతో పుట్టిళ్లు తమ్మారం గ్రామానికి వెళ్లిపోయింది. ఈ నేపథ్యంలో మంగళవారం చంటిపిల్లకు తల్లి పాలు పడుతుండగా లాక్కున్నాడు. పాపకు పట్టే పాలలో ఎలుకల మందు కలిపి తాపాడు. విషయాన్ని పసిగట్టిన భార్య పాపను లాక్కుంది. పాపకు మందు తాపాడని ఏడుస్తూ కేకలు వేసింది. అక్కడే ఉన్న అత్త లక్ష్మీ నిలదీసింది. దీంతో వారిద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. కోపోద్రిక్తుడైన నర్సింహారావు అత్తపై బ్లేడుతో దాడి చేసి మెడపై గాయపరిచాడు. చుట్టుపక్కల వారు గుమిగూడి పాపను, లక్ష్మీని కోదాడ ఆసుపత్రికి తరలించారు. ఇంతలో అతను అక్కడి నుంచి తప్పించుకున్నాడు. కొద్దిదూరం వెళ్లగానే పట్టుకుని నిలదీయగా.. తానూ ఎలుకల మందు తాగానని చెప్పాడు. దీంతో అతన్ని కూడా హుజూర్‌నగర్ ఆసుపత్రికి తరలించారు. వారిలో పాప ఆరోగ్యం నిలకడగానే ఉందని బంధువులు తెలిపారు. లక్ష్మీకి తీవ్ర గాయం ఉన్నట్టు వైద్యులు తెలిపారని బంధువులు పేర్కొన్నారు. నర్సింహారావుకు చికిత్స అందిస్తున్నట్లు వివరించారు. గాయపడిన వారిలో ప్రస్తుతం ఎవరికీ ప్రాణాపాయం లేదని, వైద్య చికిత్సలు జరుగుతున్నట్లు ఎస్సై పరమేష్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

తంగడపల్లిలో మంత్రాల కలకలం!

తాతామనవళ్లపై గ్రామస్థుల దాడి




విచారణ చేపడుతున్న చౌటుప్పల్ ఏసీపీ రమేష్, ఇన్‌స్పెక్టర్ నవీన్‌కుమార్

తంగడపల్లి(చౌటుప్పల్‌గ్రామీణం), న్యూస్‌టుడే : తంగడపల్లి గ్రామంలో వృద్ధుడు మంత్రాలు చేయడానికే తన మనవడితో ఓ మహిళ లోదుస్తులను దొంగతనం చేయించాడని కలకలం రేగింది. సోమవారం రాత్రే మహిళ దుస్తులను మనవడు ఎత్తుకెళ్తూ గ్రామస్థుల చేతికి చిక్కగా.. మంగళవారం ఉదయం ఇరుగు పొరుగు వారికి తెలిసి పోలీసులకు సమాచారం అందింది. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిత్రాల మల్లయ్య అనే వృద్ధుడికి ఇంటర్ చదువుతున్న మనవడు ఉన్నాడు. చౌటుప్పల్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మనవడు ఇంటర్ చదువుతుండగా.. తాత ఇంటి వద్దే ఉంటున్నాడు. సోమవారం రాత్రి పది గంటల తర్వాత గ్రామంలోని బొల్లమోని జంగయ్య ఇంట్లోకి గోడ దూకి ప్రవేశించాడు. దండెంపై ఉన్న దుస్తులను తీసుకొని పారిపోతుండగా కుటుంబ సభ్యులు గమనించి పట్టుకున్నారు. అతడిని ఆరా తీయగా తమ తాత తీసుకురమ్మన్నాడని తెలిపాడు. దీంతో గ్రామస్థులు తాతా, మనవుడిని అదుపులోకి తీసుకొని ఇంతకు ముందు ఎవరెవరికి, ఎప్పుడు మంత్రాలు చేశావో చెప్పాలని ఆవేశంతో వారిపై దాడి చేశారు. వృద్ధునికి స్వల్ప గాయాలయ్యాయి. అప్పటికే పోలీసులకు సమాచారం అందడంతో చౌటుప్పల్ ఏసీపీ శ్రీరామోజు రమేశ్, ఇన్‌స్పెక్టర్ నవీన్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. గ్రామస్థులంతా తిరగబడుతుండటంతో పరిస్థితి అదపు తప్పకుండా చౌటుప్పల్, సంస్థాన్‌నారాయణపురం నుంచి పోలీసు సిబ్బందిని రప్పించారు. గ్రామస్థులను శాంతింపజేసి తాతామనవళ్లను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. గతంలో కూడా గ్రామంలోని మహిళల దుస్తులను అపహరించినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. మంత్రాలు చేయడంతోనే కొంత మంది అనారోగ్యం బారిన పడ్డారని చెబుతున్నారు. కాగా.. పోలీసుల విచారణలో కొత్త విషయం వెలుగులోకి వచ్చింది. లైంగిక వాంఛతోనే వృద్ధుడి మనవడు మహిళల దుస్తులు అపహరిస్తున్నట్లు సమాచారం. ఇంకా తమకు ఫిర్యాదు అందలేదని పోలీసులు చెబుతున్నారు.

బ్యాటరీ పరిశ్రమలో దొంగతనం

రూ.2 లక్షల విలువైన ముడిసరుకుల చోరీ

భూదాన్‌పోచంపల్లి, న్యూస్‌టుడే: మండల కేంద్రం ఆవాస గ్రామమైన నారాయణగిరిలోని ఆకాష్ మెటర్ ఇండస్ట్రీస్‌లో ఆదివారం అర్ధరాత్రి దొంగతనం జరిగిన సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. పరిశ్రమ యజమాని పి.జగన్‌మోహన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ప్రతి రోజులాగే ఆదివారం పరిశ్రమకు తాళం వేసి వెళ్లగా సోమవారం సెలవు రోజు కావడంతో మంగళవారం పరిశ్రమకు వచ్చామని తెలిపారు. పరిశ్రమలోని గోడౌన్‌లో లెడ్‌బార్‌లు (బ్యాటరీ తయారీకి ఉపయోగించే ముడిసరుకు) 53 కనిపించకపోవడంతో అనుమానం వచ్చి గోడౌన్‌లో ఏర్పాటు చేసిన నిఘా కెమెరా దృశ్యాలను పరిశీలించగా దొంగ కిటికీ రంధ్రం నుంచి లోపలికి ప్రవేశించి దొంగతనం చేసినట్లుగా గుర్తించామన్నారు. ఆటోలో దొంగలు పరిశ్రమ వెనకభాగం నుంచి వచ్చి గోడౌన్ పక్కనే ఉన్న పరిశ్రమ ప్రహరీ గోడకు రంధ్రం చేసి లోపలికి ప్రవేశించారు. కిటికీకి ఉన్న రంధ్రం ద్వారా గోడౌన్‌లోకి ప్రవేశించాడు. లెడ్ బార్‌లను కిటికీ ద్వారా బయటకు వేసి ఆటోలో తరలించినట్లు ఆనవాళ్లు గుర్తించామన్నారు. దొంగతనం జరిగన లెడ్‌బార్‌లు విలువ రూ.2 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. గతంలో రెండు పర్యాయాలు ఇదే రీతిలో దొంగతనం జరిగిందని తెలిపారు. ఈ మేరకు పోలీసులకు పిర్యాదు చేయగా వచ్చి వివరాలను సేకరించి పంచనామా నిర్వహించారని తెలిపారు.



సినీ ఫక్కీలో రూ.2 లక్షలు చోరీ

- మనవడి ఇంటి కోసం అప్పు తీసుకెళ్తుండగా ఘటన
- బ్యాంకులో రుణం ఇప్పిస్తానని ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లి నగదు అపహరణ

నూతనకల్ గ్రామీణం, న్యూస్‌టుడే: తన మనవడు సూర్యాపేట జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఇంటి కోసం అప్పుచేసి మండల కేంద్రం నుంచి తీసుకెళ్తున్న వృద్ధుడిని సినీ ఫక్కీలో మోసం చేసి రూ.2 లక్షలు చోరీ చేసిన ఘటన మంగళవారం సాయంత్రం జరిగింది. పోలీసులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. మద్దిరాల మండలం పోలుమల్లకు చెందిన తొన్నునూరి నర్సయ్య తన కూతురు కుమారుడు బుర్ర వెంకన్న సూర్యాపేటలో నూతనంగా నిర్మిస్తున్న ఇంటి కోసం పోలుమల్లకు చెందిన బక్క వెంకటరెడ్డి వద్ద నుంచి రూ.2 లక్షలు అప్పుగా తీసుకుని పోలుమల్ల నుంచి నూతనకల్ వరకు ఆటోలో వచ్చి నూతనకల్ నుంచి సూర్యాపేటకు వెళ్లేందుకు బస్టాండు వద్ద వేచి ఉన్నారు. ఇంతలో ద్విచక్రవాహనంపై వచ్చిన అగంతకుడు నేరుగా నర్సయ్య వద్ద వాహనం నిలిపి పరిచయం చేసుకున్నాడు. మీ గ్రామంలో చాలా మందికి రుణాలు ఇప్పించినట్లు మాయమాటలు చెప్పాడు. రూ.20 వేల రుణం ఇప్పిస్తానని నమ్మబలికాడు. ఇందులో రూ.2 వేలు తనకు కమీషన్ ఇవ్వాలని కోరాడు. వెంటనే ఇవ్వడానికి సిద్ధపడగా.. బ్యాంకులో ఇవ్వాలని సూచించాడు. నర్సయ్యను ద్విచక్ర వాహనంపై కూర్చోబెట్టుకొని సూర్యాపేట వైపు వస్తూ గుండ్ల సింగారం సమీపంలో కల్లు తాగుదామంటూ ద్విచక్ర వాహనాన్ని నిలిపాడు. గ్రామ శివారులోని పాలేరు వాగులోకి తీసుకెళ్లి నర్సయ్య వద్ద ఉన్న రూ.2 లక్షల సంచిని తీసుకొని పరారయ్యాడు. బాధితుడు నర్సయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై లింగం తెలిపారు.

పథకం ప్రకారమే దోపిడీ..

గ్రామం నుంచి రూ.2 లక్షలతో బయలుదేరిన నర్సయ్యను పోలుమల్ల గ్రామం నుంచే పసిగట్టి పథకం ప్రకారం దోపిడీకి పాల్పడి ఉండవచ్చని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలుమల్ల నుంచి నేరుగా ఆటోలు సూర్యాపేట వరకు వెళ్తాయి. అయితే ఆటో నూతనకల్ వరకు మాత్రమే వచ్చి ఆగడంతో పాటు అపరిచిత వ్యక్తి ద్విచక్ర వాహనంపై నేరుగా నర్సయ్య వద్దకు రావడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తెలిసిన వారి పనా..? లేదా ఆటోలో ప్రయాణిస్తున్న సమయంలో నర్సయ్య దగ్గర ఉన్న డబ్బులు గమనించి పథకం ప్రకారం చోరీ చేశారా..? అనేది పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

హోరాహోరీగా సెమీఫైనల్స్

తుది దశకు క్రికెట్.... సమరం

నేడు ఫైనల్స్

నల్గొండ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: నల్గొండ పరిధిలోని స్వామి రామానందతీర్థ ఇంజినీరింగ్ కళాశాలలో నారాయణ విద్యా సంస్థల సహకారంతో 'ఈనాడు'-స్ప్రైట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న 'ఈనాడు' ఛాంపియన్ క్రికెట్ కప్ సమరం చివరి దశకు చేరింది. మంగళవారం నిర్వహించిన జూనియర్స్, సీనియర్స్ విభాగం సెమిఫైనల్ పోటీలు హోరాహోరీగా జరిగాయి. పలు మ్యాచ్‌ల్లో బౌలర్లు, బ్యాట్స్‌మెన్స్ నువ్వా...నేనా అన్నట్లు తలపడ్డారు. 10వ రోజు పోటీల్లో కేఎల్ఎన్ జూనియర్ కళాశాల మిర్యాలగూడ, అనురాగ్ పాలిటెక్నిక్ కళాశాల కోదాడ, వాత్సల్య కాలేజ్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ భువనగిరి, ఎస్ఎల్ఎన్ఎస్ కళాశాల యాదగిరిగుట్ట జట్లు విజయం సాధించాయి. స్వామి రామానందతీర్థ ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న 'ఈనాడు' ఛాంపియన్ క్రికెట్ కప్ పోటీలను తిలకించేందుకు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

ఈనాడు ఛాంపియన్స్ క్రికెట్ కప్ 2017

3వ తేదీ జరిగే మ్యాచ్‌ల వివరాలు

స్వామి రామానంద తీర్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ గ్రౌండ్, ఎస్.ఎల్.బి.సి., సాగర్‌రోడ్, నల్గొండ.

ఫైనల్స్ (జూనియర్స్)

ఉదయం 7.30 గంటలకు: అనురాగ్ పాలిటెక్నిక్ కాలేజి, కోదాడ X కె.ఎల్.ఎన్. జూనియర్ కాలేజి, మిర్యాలగూడ.

ఫైనల్స్ (సీనియర్స్)

ఉదయం 9.00 గంటలకు: వాత్సల్య కాలేజ్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్, భువనగిరి X ఎస్.ఎల్.ఎన్.ఎస్. డిగ్రీ అండ్ పీజీ కాలేజ్, యాదగిరిగుట్ట.

- ప్రతి జట్టు సభ్యులు కళాశాల గుర్తింపు కార్డుతో పాటు పదో తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్స్ తప్పనిసరిగా తీసుకురావాలి.
- సేఫ్టీ గార్డులు, ప్యాడ్లు, బ్యాట్లు, హెల్మెట్లు అన్నీ ఎవరికి వారే తెచ్చుకోవాలి.
- మ్యాచ్‌కు గంట ముందుగా టాస్ వేయబడును. కావున జట్లు గంట ముందుగా మైదానంలో ఉండాలి.
- అభ్యంతరాలు ఏవైనా ఉంటే మ్యాచ్‌కు ముందే నివృత్తి చేసుకోగలరు.

మ్యాచ్‌కు వచ్చే ముందు ఈ నంబర్‌కు ఫోన్ చేసి రాగలరు. 7032726179

ఫైనల్స్‌కు చేరిన జట్లు ఇవే...

జూనియర్స్ విభాగంలో

1) కేఎల్ఎన్ జూనియర్ కళాశాల, మిర్యాలగూడ
2) అనురాగ్ పాలిటెక్నిక్ కళాశాల కోదాడ

సీనియర్స్ విభాగంలో

1) వాత్సల్య కాలేజ్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ భువనగిరి
2) ఎస్ఎల్ఎన్ఎస్ డిగ్రీ, పీజీ కళాశాల యాదగిరిగుట్ట

10వ రోజు సెమీ ఫైనల్ ఫలితాలు



బ్యాటింగ్‌లో 30 బంతుల్లో 67 పరుగులు చేసిన అనురాగ్ పాలిటెక్నిక్ కళాశాల (కోదాడ) బ్యాట్స్‌మెన్ వికాస్

కేఎల్ఎన్ జూనియర్ కళాశాల జట్టు జైత్రయాత్ర



ఫైనల్‌కు చేరిన కేఎల్ఎన్ జూనియర్ కళాశాల, మిర్యాలగూడ

జూనియర్స్ విభాగం సెమిఫైనల్ తొలి మ్యాచ్‌లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నల్గొండ, కేఎల్ఎన్ జూనియర్ కళాశాల మిర్యాలగూడ జట్లు తలపడగా 9 వికెట్ల తేడాతో కేఎల్ఎన్ జూనియర్ కళాశాల జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల జట్టు నిర్ణీత పది ఓవర్లలో 7 వికెట్స్ కోల్పోయి 61 పరుగులు చేసింది. జట్టులోని క్రాంతి 23 పరుగులు, శివగోపాల్ 14 పరుగులతో బ్యాటింగ్‌లో రాణించారు. ఆ తర్వాత బ్యాటింగ్ చేసిన కేఎల్ఎన్ కళాశాల జట్టు కేవలం 6 ఓవర్లలోనే 62 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి విజయం సాధించింది. జట్టులోని మహేశ్ 19 పరుగులు, వంశీ 18 పరుగులతో బ్యాటింగ్‌లో రాణించారు.

అనురాగ్ కళాశాల జట్టు అదరహో



ఫైనల్‌కు చేరిన అనురాగ్ పాలిటెక్నిక్ కళాశాల, కోదాడ

జూనియర్స్ విభాగం సెమిఫైనల్ రెండో మ్యాచ్‌లో అనురాగ్ పాలిటెక్నిక్ కళాశాల కోదాడ, శ్రీనిధి జూనియర్ కళాశాల సూర్యాపేట జట్లు తలపడగా అనురాగ్ పాలిటెక్నిక్ కళాశాల జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన అనురాగ్ పాలిటెక్నిక్ కళాశాల జట్టు నిర్ణీత పది ఓవర్లలో 5 వికెట్స్ కోల్పోయి 123 పరుగుల భారీ స్కోర్ సాధించింది. జట్టులోని వికాస్ సూపర్ బ్యాటింగ్‌తో 67 పరుగులు సాధించి సత్తా చాటాడు. ఆ తర్వాత బ్యాటింగ్ చేసిన శ్రీనిధి కళాశాల జట్టు 64 పరుగులు మాత్రమే చేసి చేతులేత్తేసింది. అనురాగ్ కళాశాల జట్టులోని యశ్వంత్ కేవలం 11 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్స్ పడగొట్టి జట్టు విజయంలో కీలకమయ్యాడు.

వికాస్ అద్భుత బ్యాటింగ్

అనురాగ్ పాలిటెక్నిక్ కళాశాల కోదాడ జట్టుకు చెందిన క్రీడాకారుడు వికాస్ అద్భుత బ్యాటింగ్‌తో అదరగొట్టాడు. 30 బంతుల్లో 67 పరుగులు సాధించి సత్తా చాటాడు. ప్రత్యర్థి జట్టుపై తన శైలీలో పరుగులు సాధించి ప్రతిభ చాటాడు.

వాత్సల్య కళాశాల జట్టు జయహో



ఫైనల్‌కు చేరిన వాత్సల్య కాలేజ్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్, భువనగిరి

సీనియర్స్ విభాగం సెమిఫైనల్ తొలి మ్యాచ్‌లో వాత్సల్య కళాశాల భువనగిరి, శ్రీసాయివికాస్ కళాశాల కోదాడ జట్లు తలపడగా వాత్సల్య కళాశాల జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన వాత్సల్య కళాశాల జట్టు నిర్ణీత పది ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 108 పరుగులు సాధించింది. జట్టులోని వినయ్ 24 పరుగులతో బ్యాటింగ్‌లో రాణించాడు. ఆ తర్వాత బ్యాటింగ్ చేసిన శ్రీసాయివికాస్ కళాశాల జట్టు 69 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైంది.

ఎస్ఎల్ఎన్ఎస్ కళాశాల జట్టు విజయం



ఫైనల్‌కు చేరిన ఎస్ఎల్ఎన్ఎస్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల, యాదగిరిగుట్ట

సీనియర్స్ విభాగం సెమిఫైనల్ రెండో మ్యాచ్‌లో శాంతినికేతన్ కళాశాల మిర్యాలగూడ, ఎస్ఎల్ఎన్ఎస్ కళాశాల యాదగిరిగుట్ట జట్లు తలపడగా ఎస్ఎల్ఎన్ఎస్ కళాశాల జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఎస్ఎల్ఎన్ఎస్ కళాశాల జట్టు నిర్ణీత పది ఓవర్లలో 82 పరుగులు సాధించింది. జట్టులోని జాకీ 39 పరుగులతో బ్యాటింగ్‌లో రాణించాడు. ఆ తర్వాత బ్యాటింగ్ చేసిన శాంతినికేతన్ కళాశాల జట్టు 61 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైంది. ఎస్ఎల్ఎన్ఎస్ జట్టులోని జాకీ, జుబీర్ క్రీడాకారులు చెరో మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు.

పండగ పిండి వంటలకు బెల్లం కావాలని ధర్నా



ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేసి వినతిపత్రం ఇస్తున్న భాజపా మహిళా మోర్చ నాయకులు

మిర్యాలగూడ, న్యూస్‌టుడే: గుడుంబా తయారీ పేరిట తెల్ల బెల్లం విక్రయాలను నిషేధించటం సరికాదని పండగలకు తెల్ల బెల్లం అందుబాటులో ఉంచాలని కోరుతూ భాజాపా మహిళా మోర్చ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షురాలు కాసారపు ఉమ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని సూర్యాపేట, నల్గొండ, నేరేడుచర్ల ప్రాంతాల్లో తెల్లబెల్లం అందుబాటులో ఉందన్నారు. మిర్యాలగూడ ప్రాంతంలో మాత్రం అమ్మకుండా ఎక్సైజ్ అధికారులు దాడులు చేస్తూ కిరాణ వ్యాపారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. గుడుంబా తయారీదారులు ఆంధ్ర ప్రాంతం నుంచి అక్రమంగా నల్లబెల్లం తెచ్చి సారా తయారు చేస్తుంటే అడ్డుకోలేక తెల్లబెల్లంపై ఆంక్షలు పెట్టడం సరికాదన్నారు. అబ్కారీ శాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే సాధారణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. వివాహ వేడుకలు, పండగలు, మధుమేహ వ్యాధిగ్రస్తులకు బెల్లం అవసరం కాగా దీన్ని అందుబాటులో లేకుండా చేయటం సరికాదన్నారు. కార్యక్రమంలో భాజపా పట్టణ అధ్యక్షుడు రేపాల పురుషోత్తంరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బంటు సైదులు, జిల్లా ఉపాధ్యక్షురాలు జానాబాయి, సరిత, సీతమ్మ, భవాని, కమలాకర్‌రెడ్డి, బంటు గిరి, లక్ష్మారెడ్డి, చిలుకూరి శ్యామ్, మూల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు

6న విద్యాసదస్సు

అనంతారం(గుండాల), న్యూస్‌టుడే : జనగామలో 6న భారతీయ తొలి మహిళా ఉపాధ్యాయిని 'క్రాంతి జ్యోతి సావిత్రీబాయి పూలే' జయంతిని పురస్కరించుకుని మహిళా విద్యాసదస్సును నిర్వహిస్తున్నట్లు బీసీ ఉపాధ్యాయుల అసోసియేషన్ ప్రతినిధి మేడబోయిన లింగయ్య తెలిపారు. మంగళవారం అనంతారంలో మహిళా ఉపాధ్యాయులకు ఆహ్వాన పత్రాలను అందజేసి మాట్లాడారు. మహిళా ఉపాధ్యాయుల సమస్యలను చర్చించడంతోపాటు వారికి ఆత్మీయ సన్మానం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రతినిధులు లింగమల్లు, స్వప్న, రాంచందర్, మారయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మహబూబ్‌పేట (యాదగిరిగుట్ట పట్టణం), న్యూస్‌టుడే : మండలంలోని మహబూబ్‌పేట గ్రామానికి చెందిన కానుగు భరత్ ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడ్డాడు. భరత్‌కు ఇది వరకే తల్లిదండ్రులు చనిపోవడంతో అమ్మమ్మ, తాతల వద్ద ఉంటూ కుటుంబానికి పెద్దదిక్కుగా మారిన తరుణంలో ఈ ప్రమాదం వారి కుటుంబంలో నిస్తేజం నింపింది. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ పరిరక్షణ సమితి కన్వీనర్ కల్లూరి రాంచంద్రారెడ్డి మానవత దృక్పదం చాటారు. మంగళవారం బాధితుడిని పరామర్శించి రూ.6 వేల ఆర్థికసాయం అందించారు. ఆయన వెంట వీరస్వామి, వెంకటేశ్, మల్లేశ్, శివ, రమేష్, గణేశ్ తదితరులున్నారు.

సంక్షిప్త వార్తలు

ఆలేరు, న్యూస్‌టుడే :

- శ్రీమద్ రంభాపురి వీరసోమేశ్వర జగద్గురువు 62వ జన్మదినోత్సవం మరియు ధార్మిక కార్యక్రమాలు 7 నుంచి 9వ తేదీ వరకు కొలనుపాక సోమేశ్వరస్వామి ఆలయంలో జరుగనున్నాయి.
- టీఎస్‌డబ్ల్యూఆర్‌టీయూ డెలిగేట్లు మంగళవారం హైదరాబాదులో సంస్థ కార్యదర్శి డా. ఆర్. ఎస్. ప్రవీణ్‌కుమార్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో శ్రీశైలం, గణేష్ ఉన్నారు.

మోటకొండూరు, న్యూస్‌టుడే: 2016, 2017 ఆర్థిక ఏడాదికి జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ఋణాలను అందిచేందుకు లబ్ధిదారులను 614 మంది ఎంపిక చేసి ఒక్కరికి ఇంత వరకు ఇక్క రూపాయి విడుదల చేయకపోవడం బాధాకరమని పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం అన్నారు. వారికి వెంటనే డబ్బులు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

- మండల కేంద్రంలో జీపీడీపీ ఆధ్వర్యంలో ఐకేపీల ద్వారా సంఘబంధం మహిళా సభ్యులకు పారిశుద్ధ్యం, నగదు రహిత లావాదేవీలపై, ఆరోగ్య, లింగ సమానత్వంపై అవగాహన కల్పించారు.

తుర్కపల్లి, న్యూస్‌టుడే : తమ డిమాండ్ల పరిష్కారం కోరుతూ బుధవారం జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్‌టీఎస్ మండల అధ్యక్షుడు పి.మల్లిఖార్జున్ మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

- తుర్కపల్లి గ్రామానికి చెందిన పేద వృద్ధ మహిళ పెండెం వెంకటలక్ష్మి (90) మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి తెలంగాణ పరిరక్షణ సమితి ఆర్థిక సహాయం చేశారు. ప్రతినిధులు రూ.5 వేలు అందజేశారు. ఆర్టీసీ డ్రైవరు వేణు గోపాల్‌రెడ్డి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.
- టీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు కానుగంటి భాస్కర్ యాదవ్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పడాల శ్రీనివాస్, చందు, వెంకటేశ్‌యాదవ్, రమేష్, నర్సింహులు పాల్గొన్నారు.
- తుర్కపల్లి గ్రామ పంచాయలో గ్రామజ్యోతి కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. లోక్‌సత్తా సమన్వయ కర్త బండారు రాంమోహన్‌రావు, కాచరాజు జయప్రకాష్, పాల్గొన్నారు.

చీకటిమామిడి(బొమ్మలరామారం), న్యూస్‌టుడే : చౌటుప్పల్ మండల కేంద్రంలో గురువారం జరిగే జిల్లా ఏఐఎస్ఎఫ్ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేశం మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సభలకు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

పల్లె కబుర్లు

ఆలేరు, న్యూస్‌టుడే :

కొలనుపాక : కొలనుపాకలోని మరమగ్గాల యజమానుల సంఘం అధ్యక్షుడిగా కట్కం మల్లేశం మంగళవారం ఎన్నికయ్యారు.

రాఘవపురం : రాఘవపురం-పెద్దరామన్‌చెర్ల రహదారిని బీటీగా మార్చాలని సర్పంచి బి.రాంప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామస్థులు మంగళవారం ఎమ్మెల్యే సునీతకు వినతిపత్రం అందజేశారు.

విద్యుత్తు సమాచారం

తుర్కపల్లి న్యూస్‌టుడే: ఈ నెల 5 వరకు గ్రామాలలో మీటరు రీడింగ్ నమోదు చేస్తారు. విద్యుత్తు సిబ్బందికి వినియోగదారులు సహకరించాలని ఏఈ సత్యాచారి కోరుతున్నారు.

మీరూ స్పందించండి..

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, సంబంధిత వివరాలు క్లుప్తంగా రాసి వాట్సాప్ ద్వారా మాకు పంపించండి.

వాట్సాప్ సెల్ నెంబర్లు:
ఆలేరు: 80085 74375
యాదాద్రి: 99085 05650
రాజపేట: 94418 82220
ఆత్మకూరు(ఎం): 96187 80186
బొమ్మలరామారం: 98481 39159
గుండాల: 80085 74397
తుర్కపల్లి: 9705 026115

వృథాగా నల్లాపైపులు

సమస్య : మండలంలోని గౌరాయిపల్లిలో మిషన్ భగీరథ కోసం తెచ్చిన మిగులు నల్లా పైపులు వృథాగా పడేశారు. దీంతో తుప్పు పట్టిపోతున్నాయి. వీటి వినియోగానికి చర్యలు చేపట్టాలి.

పంపినవారు : **గొట్టం కృష్ణారెడ్డి, గౌరాయిపల్లి.**

సమాధానం : పరిశీలించి, చర్యలు చేపడుతాం.

సుప్రియ, ఏఈఈ, గ్రామీణ నీటి సరఫరాల శాఖ, యాదగిరిగుట్ట

సేకరణ : యాదగిరిగుట్ట పట్టణం, న్యూస్‌టుడే



వీధిని బాగు చేయాలి



సమస్య : గ్రామంలో ప్రధాన వీధి అధ్వానంగా తయారైంది. నేటికీ సిమెంటు రోడ్డు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలి.

పంపినవారు: **జహంగీర్, వాసాలమర్రి**

సమాధానం : నిధులు మంజూరు కాగానే ప్రధాన వీధిలో సీసీ రోడ్డును నిర్మిస్తాం.

-చంద్రమౌళి, ఈవోపీఆర్డీ

సేకరణ : న్యూస్‌టుడే, తుర్కపల్లి

లీకేజీని నివారించాలి

సమస్య : మండల కేంద్రంలో గోదావరి ప్రధానపైపు పగిలి మంచినీరు లీకవుతున్నాయి. వెంటనే లీకేజీని నివారించాలి.

పంపినవారు : **సత్యనారాయణ, బొమ్మలరామారం**

సమాధానం : మంచినీటి పైపు లైనుకు వెంటనే మరమ్మతులు చేయిస్తాం.

మాధవి, ఆర్‌డబ్ల్యూఎస్, ఏఈ, బొమ్మలరామారం

సేకరణ : బొమ్మలరామారం, న్యూస్‌టుడే



వర్గీకరణకు దశలవారీగా నిరసనలు



సమావేశంలో మాట్లాడుతున్న టీఎం ఐకాస జిల్లా అధ్యక్షుడు డప్పు వీరస్వామి

రాజపేట, న్యూస్‌టుడే : ఎస్సీ వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా జిల్లా వ్యాప్తంగా తెలంగాణ మాదిగ యూత్ ఐకాస ఆధ్వర్యంలో దశలవారిగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు జిల్లా అధ్యక్షుడు డప్పు వీరస్వామి తెలిపారు. మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 6న జిల్లా కేంద్రంలోని పాలనాధికారి కార్యాలయం ఎదుట ఒక రోజు నిరసన దీక్ష, 7న రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో, 8న నియోజకవర్గ కేంద్రాల్లో ఒక రోజు రిలేదీక్షలు చేపట్టనున్నట్లు చెప్పారు. మోత్కుపల్లి నవీన్‌కుమార్, చిన్న, భరత్, కరుణాకర్, భూపతి, రమేశ్, మహేశ్, ప్రవీణ్, రాజు, బాలరాజు, ప్రేమ్‌సాగర్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ఆలేరు, న్యూస్‌టుడే : ఆలేరు నియోజకవర్గ గోప(గౌడ అఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్) నూతన కమిటీ ఎన్నిక మంగళవారం ఆలేరులో జరిగింది. కమిటీ గౌరవాధ్యక్షుడిగా గాజుల రాంచంద్రయ్య, అధ్యక్షుడిగా బొమ్మకంటి బాలరాజుగౌడ్, ఉపాధ్యక్షులుగా మార్క రవి, డొంకెన భిక్షపతిగౌడ్, ప్రధాన కార్యదర్శిగా చెక్కిళ్ల నాగేశ్వర్ రావుగౌడ్, కోశాధికారిగా ఎం. విద్యాసాగర్‌గౌడ్ ఎన్నికయ్యారు.

కళారత్న పురస్కారం అందుకున్న విద్యార్థిని

రాజపేట, న్యూస్‌టుడే : తన గాన మాధుర్యంతో అలరిస్తున్న రాజపేటలోని శ్రీసరస్వతీ కళాశాలకు చెందిన విద్యార్థిని చెక్క సౌమ్యకు కళారత్న పురస్కారం దక్కింది. ఈ మేరకు హైదరాబాద్‌కు చెందిన శ్రీసాయిశాంతి సహాయ సేవాసమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ట్రస్ట్ డైరెక్టర్ ఎర్రం పూర్ణశాంతి ఈ పురస్కారం అందజేశారు. కళారత్న పురస్కారం దక్కినందుకు ప్రిన్సిపల్ సోమసాని సురేందర్, అధ్యాపకులు సౌమ్యను మంగళవారం కళాశాలలో ప్రత్యేకంగా అభినందించారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

కొలనుపాక(ఆలేరు), న్యూస్‌టుడే : విత్తనోత్పత్తిలో రైతులు విధిగా యాజమాన్య పద్ధతులు పాటించాలని ఆలేరు మండల వ్యవసాయాధికారిణి ఎస్.పద్మజ చెప్పారు. కొలనుపాకలో మంగళవారం గ్రామవిత్తన పథకంపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. సదస్సులో రైతు సమన్వయ కమిటీ కన్వీర్ డా.బి.రమేష్, బి.సిద్ధిరాములు, రైతులు పాల్గొన్నారు.

పనితీరుతోనే ఉద్యోగులకు గుర్తింపు

ఆలేరు, న్యూస్‌టుడే : పనితీరుతోనే ప్రజల్లో గుర్తింపు లభిస్తోందని ఆలేరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి మణికంఠ చెప్పారు. ఆలేరులోని కోర్టులో బాధ్యతలను నిర్వర్తిస్తూ బదిలీ అయిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఉపేందర్‌కు మంగళవారం ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఉపేందర్‌ను న్యాయమూర్తి మణికంఠ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.స్వామి, న్యాయవాదులు, కోర్టు రక్షక విభాగం పోలీసులు ఘనంగా సన్మానించారు.

అన్నదానం

కాచారం (యాదగిరిగుట్ట పట్టణం), న్యూస్‌టుడే : ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మండలంలోని కాచారంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో మంగళవారం అన్నదానం నిర్వహించారు. అన్నదానం మహాదానమని ఆ సంఘం మండల అధ్యక్షుడు కోకల రవీందర్ అన్నారు. గుట్ట పట్టణంలోని గణేశ్‌నగర్‌లో శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

కాలమానిని ఆవిష్కరణ

తుర్కపల్లి, న్యూస్‌టుడే : తుర్కపల్లి మండల పరిషత్ కార్యాలయం ఎదుట మంగళవారం టీపీయూఎస్ కాలమానిని ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్‌గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రగతి ఉపాధ్యాయులపైనే ఉందని పేర్కొన్నారు. తపస్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకుడు పెసరు లింగారెడ్డి మాట్లాడారు. ఎంపీడీవో రామిడి జలందర్‌రెడ్డి, విద్యాధికారి జంగిటి కృష్ణ, తపస్ జిల్లా ఉపాధ్యక్షుడు టీవీ రావు, సత్యనారాయణ, రమేష్‌రెడ్డి, స్వామి, పావని, భాగ్యశ్రీ పాల్గొన్నారు.



తుర్కపల్లిలో టీపీయూఎస్ కాలమానిని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్‌గౌడ్

పీఆర్టీయూ-టీఎస్

ఆలేరు : ఆలేరు మండల వనరుల కేంద్రంలో మంగళవారం పీఆర్టీయూ-టీఎస్ -2018 కాలమానిని ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్టీయూ -టీఎస్ ముందంజలో ఉందని సంఘం మండల అధ్యక్షుడు ఎం.భాస్కర్ చెప్పారు. ఎంపీపీ కె.అనసూర్య, ఎంపీడీవో సీహెచ్.శ్రీనివాస్, ఎం.సోమరాజు, టి.సంధ్యారాణి, ఎస్,ఉదయిశ్రీ, బి.రాములు, కె.శ్రీనివాసరావు, డి.విద్యావతి, పి.నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

బొమ్మలరామారం, న్యూస్‌టుడే : మండల పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం తయారు చేసిన 2018 కాలమానిని మండల కేంద్రంలోని విద్యాధికారి కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. జడ్పీటీసీ సభ్యురాలు మర్రిజయమ్మ, ఎంపీడీవో కృష్ణరెడ్డి, ఉపేందర్‌రావు, కరుణాకర్ రెడ్డి, సీతరాంరెడ్డి, గోవర్ధన్, సుగుణ పాల్గొన్నారు.

ఆలేరు

చిన్నమేడారంలో ఎదురుపున్నమి పూజలు

రాజపేట, న్యూస్‌టుడే : మండలంలోని చిన్నమేడారంలో మంగళవారం ఎదురు పున్నమి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతరకు నెలరోజుల ముందు పౌర్ణమి పురస్కరించుకుని సమ్మక్క, సారలమ్మల గుట్టలవద్ద జాతర నిర్వాహకులు జెండాలను ఎగురవేశారు. అనంతరం గద్దెల వద్ద భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి అమ్మవార్లకు వడి బియ్యం సమర్పించారు. ఆలయ ఛైర్మన్ చింతల అంజయ్య, కార్యదర్శి సంపత్, కోశాధికారి మహేందర్‌లతో పాటు పాల్గొన్నారు.

విద్యార్థులకు నైతిక విలువలు నేర్పించాలి

ఆత్మకూర్(ఎం), న్యూస్‌టుడే : విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలను నేర్పించాలని ఎంపీపీ కె.భాగ్యశ్రీ ఉపాధ్యాయులను కోరారు. మంగళవారం మండల కేంద్రంలో పీఆర్‌టీయూ కాలమానిని ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు సీహెచ్.చిత్తరంజన్, ఎ.నర్సింహ, జ్ఞానప్రకాష రావు, రాములు నాయక్, మల్లేష్, శంకర్ పాల్గొన్నారు.

వృత్తి నిబద్ధతోనే జర్నలిస్టులకు గుర్తింపు

ఆత్మకూర్(ఎం), న్యూస్‌టుడే : చీకటికోణంలో జరిగే విషయాలను వెలుగులోకి తెచ్చే జర్నలిస్టులు వృత్తి నిబద్ధతతో పని చేసినప్పుడే సమాజంలో గుర్తింపు లభిస్తోందని తహసీల్దార్ జె.నర్సింహ, ఎస్సై కె.యాదగిరి అన్నారు. స్థానిక తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (ఐజేయూ) నూతనంగా ఏర్పాటు చేసిన ప్రెస్‌క్లబ్ కార్యాలయాన్ని మంగళవారం వారు ప్రారంభించి మాట్లాడారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పి.జహంగీర్, ఎ.నర్సింహ, సభ్యులు ఎన్.యాదిరెడ్డి, సత్యపాల్, ఇంద్రారెడ్డి, శివ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

బర్ధన్ ఆశయాలు సాధించాలి

యాదగిరిగుట్ట పట్టణం, న్యూస్‌టుడే : కార్మికరంగ సమస్యలు, హక్కుల సాధనకు అనేక ఉద్యమాలు, సమరశీల పోరాటాలు చేసిన మహా నాయకుడు ఏబీ బర్ధన్ అని, ఆయన ఆశయాలు సాధించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొలగాని సత్యనారాయణ అన్నారు. మంగళవారం గుట్టలోని ఆ పార్టీ కార్యాలయం వద్ద బర్ధన్ వర్ధంతి సభను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు నివాళి అర్పించారు. పేరబోయిన పెంటయ్య, బబ్బూరి శ్రీధర్, కోకల రవీందర్, రాములు, బాలకిషన్, సోమయ్య, శంకరమ్మ పాల్గొన్నారు.

వర్షాధార పంటలపై దృష్టి పెట్టాలి

తిమ్మాపురం(బొమ్మలరామారం), న్యూస్‌టుడే : రైతులు వర్షాధార పంటలపై దృష్టి పెట్టాలని యాదగిరిగుట్ట ఏడీఏ పద్మావతి అన్నారు. మండలంలోని తిమ్మాపూరం గ్రామంలో మండల వ్యవసాయశాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి లింగస్వామి, సర్పంచి పల్లె ఉపేందర్, నీలిమబిందు, నారాయణ, మొహారీన్నీస బేగం, శ్రవణ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

పశుపోషణపై శ్రద్ధచూపాలి

వెల్మజాల(గుండాల), న్యూస్‌టుడే : పశుపోషణపై రైతులు శ్రద్ధచూపాలని ఎంపీపీ సంగి వేణుగోపాల్ అన్నారు. మంగళవారం వెల్మజాలలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను అందజేసే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సర్పంచి రమేష్, కొమురయ్య, నవీన్, యాకూబ్, వేణు పాల్గొన్నారు.

గ్రామ స్వచ్ఛతతోనే సంపూర్ణ ఆరోగ్యం

పల్లెపహాడ్, (ఆత్మకూర్(ఎం), న్యూస్‌టుడే : వ్యక్తిగత స్వచ్ఛతోపాటు పరిసరాలను స్వచ్ఛంగా ఉంచినప్పుడే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతోందని గుండాల వైస్ ఎంపీపీ కాలె మల్లేష్ అన్నారు. గ్రామీణ స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా గ్రేస్ సోషల్ సర్వీసెస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామంలో గ్రామ జ్యోతి కమిటీలకు స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సర్పంచి కె.హరిచంద్ర మాట్లాడారు. కార్యక్రమంలో గ్రేస్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు కొండల్‌రావు, పురుషోత్తం, రామనర్సయ్య, శైలజ, సరోజన, కృష్ణమూర్తి, ఉపేందర్ పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత

మోటకొండూరు, న్యూస్‌టుడే : మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామస్థులు భరత్, మహేష్ ఇటీవల రోడ్డులో ప్రమాదానికి గురై హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వారికి ఎమ్మెల్యే గొంగిడి సునీత రూ.2లక్షలు, రూ.2.56లక్షలు సీఎం సహాయ నిధి చెక్కులను మంగళవారం అందజేసి మాట్లాడారు. రాష్ట్రంలో పేదలకు ఎల్లవేలలా కేసీఆర్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఏ పేదవాడు డబ్బులు లేక అనారోగ్యంతో బాధపడకూడదనేదే తెలంగాణ ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. అకాల కష్టం పేదలకు వస్తే వారి దీనస్థితి ఏ విధంగా ఉంటుందో తనకు తెలుసని పేర్కొన్నారు.

బిందు సాగు.. లాభాలు బాగు

❖ నీటిని పొదుపుగా వాడుకుని పంటల సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న రైతులు


సోలిపేట గ్రామంలో బోరుపైపులకు అమర్చిన బిందు సేద్యం పరికరాలు


ఖాజీపేట గ్రామంలో బిందుసేద్యం ద్వారా సాగు అవుతున్న బెండ తోట

బొమ్మలరామారం, న్యూస్‌టుడే : గతంలో పంటలు సాగుకు అధికంగా నీటి వినియోగం అవసరం ఎక్కువగా ఉండేది. ఏ పంటలు వేసినా సాగునీరు అధికంగా ఉపయోగించాల్సి వచ్చేది. వ్యవసాయ బోరు బావుల్లో సమృద్ధిగా నీరున్న రైతులు ఎక్కువగా పంటలను అవసరమైన మేరకు సాగు చేసేవారు కాదు. ఇటీవల వ్యవసాయరంగలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. వాటిని అందిపుచ్చుకొని మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన రైతులు తక్కువ నీటితో ఎక్కువ ఫలితాలను సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

సీజన్ల వారీగా పంటల సాగు

మండల కేంద్రంతోపాటు మర్యాల, చౌదర్‌పల్లి, సోలిపేట, ఖాజీపేట, రంగాపురం, హాజీపూర్, మాచనపల్లి గ్రామాలతో పాటు మరికొన్ని గ్రామాల్లోని రైతులకు ఉద్యానవన శాఖ వారు 90శాతం రాయితీలపై బిందు సేద్యం పరికరాలను అందజేస్తున్నారు. ఈ సౌకర్యం ఉన్న రైతులు సీజన్‌లను బట్టి వివిధ రకాల పంటల సాగు చేసి మంచి లాభాలు గడిస్తున్నారు. బోరుబావిలో తక్కువ నీరు ఉన్న రైతులు ఈ విధానంపై దృష్టి సాధిస్తున్నారు. పంట మార్పిడి విధానాన్ని పాటిస్తున్నారు. తక్కువ పాటి పొలంలో బిందు సేద్యం ద్వారా ఎక్కువ దిగుబడులు సాధిస్తున్నారు.

గతంలో రైతులకు ఈ విధానంపై అవగాహన లేదు. ఉన్న భూగర్భ జలాలు అడుగంటడంతో వేసవిలో తమ కళ్ల ముందే పంటలు ఎండిపోయాయి. ఈ క్రమంలో పంటలను రక్షించుకునేందుకు రైతులు ప్రత్యామ్నాయంగా భావించి బిందుసేద్యంపై దృష్టి సాధించారు. తక్కువ నీటి సౌకర్యం ఉన్న రైతులు బిందు పరికరాల కోసం అధికారులకు దరఖాస్తు చేసుకొని పొందుతున్నారు.

ఆరుతడి పంటలకే ప్రాధాన్యం :



ఉప్పల ఇంద్రసేనారెడ్డి, బొమ్మలరామారం

నీటి లభ్యతను బట్టి ఆరుతడి పంటలకే ప్రాధాన్యమిస్తున్నాం. మార్కెట్‌లో డిమాండ్‌ను బట్టి ఆయా సీజన్‌లో పంటలను సాగు చేస్తున్న మిరప, బెండ, టమాట, వంకాయ, బీర, కాకర పంటలను పండించి మంచి లాభాలను పొందుతున్నాం. గతంలో బిందుసేద్యం పరికరాలను గ్రామంలో కొంత మంది రైతుల వద్ద మాత్రమే ఉండేవి. మూడు సంవత్సరాల నుంచి వర్షాలు లేకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బిందు సేద్యానికి డిమాండ్ పెరిగింది. ప్రస్తుతం గ్రామంలో ప్రతిరైతు బిందు సేద్యం ద్వారా పంటలు సాగు చేస్తున్నారు. సమయం ఆదా అవుతోంది. పనిభారం తగ్గుతోంది. నీటిని పొదుపుగా వాడుకుంటూ వివిధ రకాల పంటలు పండిస్తున్నాం.

అధికారుల ప్రోత్సాహంతో :



గొలిపల్లి మోహన్‌రెడ్డి, సోలిపేట

అధికారుల ప్రోత్సాహంతోనే వినూత్న పద్ధతుల ద్వారా పంటలు పండిస్తున్నాం. నీటి ఆవశ్యకతను తెలుసుకొని పొదుపుగా వాడుకోవాలనేదే లక్ష్యం అందుకే ఆరుతడి పంటలైతే బాగుంటోందని ఎక్కువగా కూరగాయల పంటలు సాగు చేస్తున్నాం. ఇది మంచి ఫలితాలను ఇస్తోంది. బిందు సేద్యం పద్ధతి ద్వారా బెండ సాగు చేస్తున్నాం.

మంత్రి హరీశ్‌రావును కలిసిన నాయకులు


మంత్రి హరీశ్‌రావుకు పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న తెరాస నాయకులు

ఆలేరు, న్యూస్‌టుడే : ఆలేరు మండల తెరాస నాయకులు మంగళవారం హైదరాబాదులో భారీ నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావును కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎమ్మెల్యే సునీత ఇప్పటికే పలుమార్లు ఆలేరుకు సాగు నీటి కల్పన విషయాన్ని తన దృష్టికి తీసుకొచ్చిందని మంత్రి చెప్పారని పార్టీ మండల అధ్యక్షుడు ఆకవరం మోహన్‌రావు విలేకరులకు చెప్పారు. రానున్న 20 నెలల్లో ఆలేరు నియోజకవర్గానికి గంధమల్ల ప్రాజెక్టు ద్వారా సాగు నీరందించి ఆలేరు ప్రజల రుణం తీర్చుకుంటామని మంత్రి చెప్పారని మోహన్‌రావు చెప్పారు. మంత్రిని కలిసిన వారిలో దూడం మధు, కోటగిరి అంజనేయులు, ఎం.డి.మదార్ ఉన్నారు.

చదువుపైనే ధ్యాస ఉంచాలి

గుండాల, న్యూస్‌టుడే : తల్లిదండ్రులను వదిలి వసతిగృహాల్లో ఉంటూ విద్యనభ్యసిస్తున్నందున ఇంటిపై బెంగను వీడి చదువుపైనే ధ్యాసను ఉంచాలని జనగామ డీఈవో యాదయ్య అన్నారు. మంగళవారం గుండాలలోని కేజీబీవీని సందర్శించి విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. వసతి గృహాల్లో పౌష్టికాహార భోజనంతోపాటు నాణ్యమైన విద్యనందిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలన్నారు. పదో తరగతి విద్యార్థులు చదువులను ఇష్టంగా చదివి వార్షిక ఫలితాల్లో ఉత్తమ ప్రతిభను కనబరచాలని కోరారు. అనంతరం అభ్యసనాభివృద్ధి ముగింపు పరీక్షా మూల్యాంకన పత్రాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమకు గణనయంత్ర బోధకురాలిని నియమించాలని కోరగా త్వరలో నియమిస్తానని తెలిపారు. ఆయన వెంట లింగాలఘనపూర్ ఎంఈవో చంద్రారెడ్డి, ఎస్‌వో విజయలక్ష్మి తదితరులు ఉన్నారు

7న ధర్మదీక్ష


రాజపేటలో ధర్మదీక్ష గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

రాజపేట, న్యూస్‌టుడే : ఉద్యోగుల సీపీఎస్ రద్దు డిమాండ్‌తో 7న గజ్వేల్‌లో నిర్వహించే ధర్మదీక్షను విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈ ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సదరు గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఇన్‌ఛార్జి ఎంపీడీవో ఆర్.రామకృష్ణ మాట్లాడుతూ పింఛన్ విధానం ఉద్యోగుల ప్రాథమిక హక్కు అన్నారు. సంఘం జిల్లా బాధ్యుడు బాశెట్టి విష్ణు, మండల అధ్యక్షుడు కె.నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని సంఘాల బాధ్యులు, సభ్యులు విధిగా హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. నాయకులు సంతోష్ కుమార్, భాస్కర్, శేఖర్, భరణికుమార్, నాగలింగం, రమేశ్, విజయ్, శశికాంత్, కేశవులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానం రద్దు చేయాలి

యాదగిరిగుట్ట పట్టణం, న్యూస్‌టుడే : భాగస్వామ్య పింఛను పథకం (సీపీఎస్) రద్దు చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా ఉపాధ్యక్షుడు సోమనబోయిన లింగస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం గుట్టలో స్థానిక నాయకులతో కలిసి దీక్ష గోడ పత్రికలను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. రద్దుపై ఈనెల 7న గజ్వేల్‌లో నిర్వహించే ఆయుత ధర్మదీక్షను జయప్రదం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. పాత పింఛను పథకాన్ని పునరుద్ధరించేంత వరకు ఆందోళన కొనసాగించాలని పిలుపునిచ్చారు. వీరస్వామి, సంతోష్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, కందుల ఉపేందర్, కృష్ణ తదితరులున్నారు.

ఎక్సైజ్‌శాఖ మంత్రిని కలిసిన గీత కార్మికులు

కొలనుపాక(ఆలేరు), న్యూస్‌టుడే : కొలనుపాకకు చెందిన గీత కార్మిక సంఘం ప్రతినిధులు మంగళవారం ఎక్సైజ్‌శాఖ మంత్రి పద్మారావును హైదరాబాదులో కలిశారు. గీతకార్మిక సంఘం భవన నిర్మాణానికి ప్రభుత్వ పరంగా నిధులు కేటాయించాలని, గ్రామ శివారులో ఉన్న తాటి వనానికి ఇనుప కంచెను ఏర్పాటు చేయాలని కోరగా అందుకు మంత్రి సమ్మతించారని సంఘం అధ్యక్షుడు దూడల బాగయ్య విలేకరులకు చెప్పారు. ఆరె మల్లేశం, విశ్వనాథం, రమేష్, పి.సోమయ్య, ఎన్.బలరామ్, పాండు, ఉప్పలయ్య పాల్గొన్నారు.

సభకు తరలిరావాలి

యాదగిరిగుట్ట పట్టణం, న్యూస్‌టుడే : సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని బుధవారం గుట్టలోని బీసీ కాలనీలో సభ నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి మహిళలు పెద్దఎత్తున తరలిరావాలని ఆ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు గుర్రం వసంత పిలుపునిచ్చారు. మంగళవారం గుట్టలో ఆమె విలేకరులతో మాట్లాడారు. గుర్రం పద్మ, రుక్కమ్మ, అచ్చయ్య, వెంకటరత్నం తదితరులున్నారు.

'ఆలేరు అభివృద్ధి అంతంతే'

రాజపేట, న్యూస్‌టుడే : మూడున్నరేళ్లలో నియోజకవర్గ అభివృద్ధి అంతంతే జరిగిందని తెలంగాణ పరిరక్షణ సమితి అధ్యక్షుడు కల్లూరి రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం స్థానికంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించడంలో పాలకులు వివక్ష చూపుతున్నారన్నారు. త్వరలో జరిగే చిన్నమేడారం భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం ఇప్పటి నుంచే సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని రామచంద్రారెడ్డి అన్నారు.

నేడు చెర్వుగట్టు ఛైర్మన్ ప్రమాణ స్వీకారం

చెర్వుగట్టు(నార్కట్‌పల్లి), న్యూస్‌టుడే: జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయం ఛైర్మన్ ప్రమాణ స్వీకారం బుధవారం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో సైకం అంజనారెడ్డి తెలిపారు. ఛైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిలుగా హాజరు కానున్నట్లు తెలిపారు.

శ్రీ స్వామి చెంత అధ్యయన వేడుకలు



అలంకార సేవలు

యాదగిరిగుట్ట, న్యూస్‌టుడే : వైష్ణవ ఆచారంగా కొనసాగే ఆలయాల్లో అధ్యయనోత్సవాలు నిర్వహించడం ఆచారం. ఆ క్రమంలోనే యాదాద్రి క్షేత్రంలో జరుగుతున్న అధ్యయన వేడుకలు ఐదో రోజుకు చేరాయి. ఉదయం అలంకార సేవోత్సవం, రాత్రి పరమపదోత్సవాన్ని నిర్వహించారు. ఆళ్వారులను స్తుతిస్తూ కొనసాగే అధ్యయనోత్సవాల్లో ప్రత్యేక రుత్వికులు ప్రబంధ పఠనం చేస్తుండగా మంగళవారం అలంకార వేడుకలను చేపట్టారు. ఉదయం శ్రీ స్వామిని వటపత్ర శయనుడిగా అలంకరించి సేవోత్సవాన్ని చేపట్టారు. సాయంత్రంవేళ ద్రావిడ ప్రబంధ పఠనం జరిగింది. వటపత్ర శయనుడి అలంకార విశిష్టతను స్థానాచార్యులు, ప్రధాన పూజారులు వివరించారు. రాత్రివేళ వైకుంఠనాథ పెరిమాళ్ అలంకార వేడుకల్లో పరమ పదోత్సవాన్ని చేపట్టారు. అధ్యయనోత్సవాలలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ వేడుకలను ఆలయ ఆచారంగా వైభవంగా చేపట్టారు. బుధవారం నాటితో అధ్యయనోత్సవాలు ముగుస్తాయని ముగింపు వేడుకల్లో సంప్రదాయ పర్వాలు కొనసాగుతాయని ఆలయ పూజారులు వెల్లడించారు. ఈ వేడుకల్లో ఆలయ ఈవో గీత, నిర్వాహకులు, ఉద్యోగులు, భక్తులు పాల్గొన్నారు.

సంప్రదాయంగా నిత్యారాధనలు

యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో మంగళవారం నిత్యారాధనలు, సంప్రదాయ పూజలు కొనసాగాయి. మంగళవారం వేకువజామున సుప్రభాతం నిర్వహించిన పూజారులు ప్రతిష్ఠామూర్తులకు హారతి నివేదన జరిపారు. ఉత్సవమూర్తులను పంచామృతంతో అభిషేకించి తులసీదళాలతో అర్చన చేపట్టారు. దర్శనమూర్తులకు స్వర్ణ పుష్పార్చన జరిగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకూ కొనసాగిన అష్టోత్తరంలో పలువురు భక్తులు పాల్గొని ఆశీస్సులు పొందారు. పుష్కరిణి చెంత గల గుళ్లో ఆంజనేయస్వామిని ఆరాధిస్తూ ఆకుపూజ నిర్వహించారు. నిత్యపూజలు అందుకుంటున్న ఆంజనేయస్వామికి తమలపాకులతో అర్చన జరిపారు.

అమ్మవారి వ్రతం

బాలాలయంలో వైష్ణవ ఆచారంగా వేకువజామున ధనుర్మాస వేడుకలను నిర్వహించారు. శ్రీ గోదాదేవి తన మనోవల్లభుడైన శ్రీ పాండురంగనాథుడిని ఆరాధించే పర్వాన్ని చేపట్టారు. పాశురాల పఠనంతో రంగనాథుడిని సేవించే పర్వాన్ని శాస్త్రోక్తంగా పూజారులు నిర్వహించారు. పాశుర విశిష్టతను భక్తులకు తెలిపారు. ఈ పర్వాలలో ఆలయ ఈవో గీత, ధర్మకర్త నరసింహమూర్తి, పేష్కార్ భాస్కర్‌శర్మ, పర్యవేక్షకులు జి.రఘు, ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.



సేవోత్సవంలో పాల్గొన్న ఈవో, ఆలయ ఉద్యోగులు

నిత్యరాబడి

శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ఖజానాలో మంగళవారం వివిధ విభాగాల ద్వారా రూ.7,17,126 నిత్యరాబడి పద్దు కింద జమయ్యాయని దేవస్థానం ఈవో ఎన్.గీత తెలిపారు. ఈ రాబడిలో ప్రధాన పూజలతో రూ.36,340 ప్రత్యేక దర్శనాలతో రూ.43,350, వ్రతాలతో రూ.38,000, కల్యాణకట్టతో రూ.18,000, అద్దె గదులతో రూ.37,170, శాశ్వత పూజలు రూ.10,116, అన్నప్రసాదంతో రూ.8,565, ప్రసాదాల విక్రయంతో రూ.3,57,710 మిగతావి వివిధ విభాగాల ద్వారా చేకూరాయని ఈవో వివరించారు.



బింబం.. ప్రతిబింబం

నల్గొండ పట్టణానికి సమీపంలో ఉన్న అక్కలాయిగూడెం వద్ద పంట పొలాలు వరినాట్లకు సిద్ధం చేసేందుకు ఇలా నీరు నింపి పెట్టారు. మంగళవారం సాయంత్రం వేళలో ఆ నీటిలో తాటిచెట్ల ప్రతిబింబాలతోపాటు అస్తమించే సూర్యభగవానుడు ఇలా అందంగా కనిపించాడు.

సాయి శతాబ్ది ఉత్సవాలు

భువనగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: శిష్యుడి ఆధ్యాత్మిక ఉన్నతిని అతని అనుభవాలు, అనుభూతులు, పరమానంద స్థితిని బట్టి తెలుసుకోవచ్చని సిద్ధగురు రమణానంద మహర్షి ప్రబోధించారు. నాగిరెడ్డిపల్లిలోని శివశక్తి శిరిడిసాయి అనుగ్రహ మహాపీఠంలో జరుగుతున్న శిరిడిసాయి శతాబ్ధి ఉత్సవాల్లో భాగంగా ఉపాసనబాబా గురించి మంగళవారం భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో రమణానంద మహర్షి ఆధ్వర్యంలో శాస్త్రోక్త పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులచే హోమాలు జరిపించారు.

ఏబీ బర్ధన్ ఆశయాలను సాధించాలి

భువనగిరి అర్బన్, న్యూస్‌టుడే: కార్మిక వర్గానికి నాయకత్వం వహించిన అవిశ్రాంత యోధుడు ఏబీ బర్ధన్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దేశంలో అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం చట్టం తీసుకురావాలని ఎన్నో పోరాటాలు చేశారన్నారు. సామాజిక న్యాయం, లౌకికవాదం, సామ్యవాద ఆదర్శాలకు ప్రాతినిధ్యం వహించేటట్లుగా ఉద్యమాలను నిర్మాణం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఏశాల అశోక్, ఎండీ ఇమ్రాన్, వెంకటేశ్, సామాల శోభన్, నర్సయ్య, లక్ష్మణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి లతీషాపుల్లా ఖాద్రీ ఉర్సు ఉత్సవాలు



గుట్టపైన లతీషాపుల్లా ఖాద్రీ దర్గా

నీలగిరి, న్యూస్‌టుడే: కులమతాలకతీతంగా ఈ నెల 4 నుంచి నిర్వహించనున్న లతీషా పుల్లా ఖాద్రి దర్గ ఉర్సు ఉత్సవాలు వైభవంగా నిర్వహించడానికి మృతవలీలు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని వారే కాకుండా తెలంగాణలోని అనేక ప్రాంతాల నుంచి లతీపుల్లా షా ఖాద్రీ దర్గా ఉత్సవాలను దర్శించుకుంటారు. ఏటా నిర్వహించే దర్గా ఉర్సు ఉత్సవాలు రెండు వారాలపాటు సాగుతాయి. హిందూ, ముస్లింలు సామూహికంగా పాల్గొనే ఉత్సవాలలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధాన ద్వారం వద్ద విద్యుత్తు దీపాలు, స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. 4న సాయంత్రం మదీనా మజీద్ నుంచి గంధం ఊరేగింపు పట్టణంలోని ప్రధాన వీధుల గుండా గుట్ట వద్దకు చేరుకుంటుంది. రాత్రి 9 గంటల ప్రాంతంలో గుట్ట

అధికార లాంచనాలతో గంధం ఊరేగింపు

మెట్లవద్ద ప్రజాప్రతినిధులు, అధికారులు గంధంకు స్వాగతం పలుకుతారు. అనంతరం గంధంగుట్ట పైనగల దర్గా వద్దకు తీసుకెళ్తారు. ప్రత్యేక ప్రార్థనలు, కవి సమ్మేళనాలు, గానా బజానా కార్యక్రమాలు ఉంటాయి.

ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి:

దర్గా ఇనాందారు మృతవలీలు సయ్యద్ బషారతుల్లా ఖాద్రీ, సలీం ఖాద్రీ

ఉర్సు ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేశాం. మున్సిపాలిటీ వారు పారిశుద్ధ్య పనులలో జాప్యం చేయకుండా చూడాలని అధికారులను కోరాం. తాగునీరు, విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేశాం. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూస్తున్నాం.



లతీషాపుల్లా ఖాద్రీ దర్గా ముఖద్వారం

దర్గా చరిత్ర ఇది

ఎన్నో దశాబ్దాల చరిత్ర కలిగిన లతీషాపుల్లా ఖాద్రీ దర్గాకు ప్రత్యేక చరిత్ర ఉంది. సూఫిమత బోధకులు ఇరాక్ రాజధాని బాగ్దాద్ నుంచి హజ్రత్ లతీపుల్లా షా ఖాద్రీ తన సోదరుల కుమారులతో కలిసి క్రీ శకం *960-1050* మధ్యకాలంలో దేవరకొండ ప్రాంతంలో తిరుగుతూ నల్గొండకు చేరుకున్నారు. నల్గొండలో ప్రజలకు సందేశం చెబుతూ గుట్టపైన నివాసం ఏర్పాటు చేసుకున్నారు. కొన్నాళ్లకు లతీపుల్లా సమాధి అయిన తర్వాత రెండు దశాబ్దాల తర్వాత ఆయన కుమారులు ఇక్కడకు వచ్చి మత ప్రచారం చేస్తూ ఇక్కడే సమాది అయ్యారు. అప్పటి నుంచి వారి సంస్కరణార్థం ఏటా ఉర్సు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. *1922-1936* మధ్య కాలంలో గోల్‌కొండ నవాబులు దర్గా దాని పక్కన అతిథి గృహం నిర్మించారని ప్రచారం ఉంది.

అనితా రామచంద్రన్‌కు అదనపు బాధ్యతలు

భువనగిరి, న్యూస్‌టుడే: జిల్లా పాలనాధికారి అనితారామచంద్రన్‌కు జనగాం కలెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జనగామ పాలనాధికారి ఎ.శ్రీదేవసేనను పెద్దపల్లి కలెక్టర్‌గా నియమిస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తూ ఆమెకు ఎఫ్‌ఏసీ బాధ్యతలు ఇచ్చింది. తదుపరి ఉత్వర్వులు వెలువడే వరకు అనితారామచంద్రన్ జనగామ కలెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతల్లో కొనసాగుతారు.

ఎంపీపీ ఇంట్లో అగ్ని ప్రమాదం

☛ సుమారు రూ.30 లక్షల ఆస్తి నష్టం



కాలి బూడిదైన దుస్తులు..

భువనగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: భువనగిరి మండలం పగిడిపల్లి గ్రామంలో ఎంపీపీ తోటకూరి వెంకటేశ్‌యాదవ్ ఇంటిలో మంగళవారం సాయంత్రం అగ్ని ప్రమాదం సంభవించింది. సుమారు రూ.30లక్షల ఆస్తి నష్టం జరిగిందని అంచనా. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. ఇంటిలో ఎంపీపీ కుమారుడు బాలమహేష్ టీవీ చూస్తున్నారు. ఒక్కసారిగా పడకగది నుంచి దట్టమైన పొగలు కమ్మాయి. దీంతో బయటికి వచ్చి ఇరుగు పొరుగు వారిని పిలిచారు. వంటగదిలోకి వెళ్లి గ్యాస్ సిలిండర్‌ను పరిశీలించారు. కాలిన వాసన రావడంతో విద్యుత్ ప్రమాదం జరిగిందని భావించి గ్యాస్ సిలిండర్‌ను బయటకు తీసుకువచ్చారు. ఇంతలో పెద్దగా మంటలు కమ్మాయి. ఎంపీపీకి ఈ విషయం తెలియజేయగా వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. దీంతో వెంటనే అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పే ప్రయత్నం చేసే లోగా అప్పటికే రెండు గదుల్లో రెండు టీవీలు, రెండు సోఫా సెట్లు, దస్త్రాలు, దుస్తులతో పాటు విలువైన సామాగ్రి పూర్తిగా కాలి బూడిదయ్యాయి. ఇంటిపై కప్పు పెచ్చులు ఊడిపడ్డాయి. కుటుంబ సభ్యులు వచ్చే వరకు గృహోపకరణాలన్నీ కాలి బూడిద కావడంతో విషాదంలో మునిగి పోయారు. సుమారు రూ.30లక్షల వరకు నష్టం జరిగి ఉండవచ్చని ఎంపీపీ చెప్పారు. ఎంపీపీని వివరణ అడుగగా ఏం జరిగిందో.. ఎలా జరిగిందో.. ఇప్పుడే చెప్పలేమని.. ఇంటిలో ఎవరు లేక పోవడం, గ్యాస్ సిలిండర్ బయట వేయడంతో ఇల్లు పూర్తిగా దహనం కాకుండా బయటపడ్డామని చెప్పారు.

సమాచారం ఇవ్వని డీసీసీబీ సీఈవో

❒ సెలవు కూడా పొడిగించలేదు ❒ వస్తారో రారో తెలియదంటున్న అధికారులు



డీసీసీబీ బ్యాంకు

నల్గొండ గ్రామీణం, న్యూస్‌టుడే: నల్గొండ డీసీసీబీ సీఈవో మదన్‌మోహన్ సెలవు పొడిగింపు జనవరి 1న ముగిసింది. ఎలాంటి సమాచారం తెలపకుండా మంగళవారం విధులకు హాజరు కాలేదు. అసలు వస్తారో రారోనని ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. సెలవు పూర్తయినా ఎలాంటి సమాచారం సీఈవో నుంచి రాలేదని అధ్యక్షుడు పాండురంగా రావు, ఇన్‌ఛార్జి సీఈవో నర్మద మంగళవారం 'న్యూస్‌టుడే'కు తెలిపారు. డీసీసీబీ సీఈవో మదన్‌మోహన్‌తో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చరవాణిలో దుర్భాషలాడిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఒక రోజు సీఈవో సెలవు పెట్టారు. దానిని గత నెల 22 వరకు పొడగించారు. మళ్లీ జనవరి 1వ తేదీ వరకు సెలవు పెట్టారు. కానీ మంగళవారం విధులకు హాజరు కావాల్సి ఉన్నా అధ్యక్షుడు, ఇన్‌ఛార్జి సీఈవోకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా విధులకు హాజరుకాలేదు.

నేడు సీఈవోల సమావేశం

యాదాద్రి భువనగిరి జిల్లా సహకార సంఘాల సీఈవోలతో బుధవారం కంప్యూటరీకరణపై ఒక రోజు శిక్షణ సమావేశం నల్గొండ బ్యాంకులో జరగనుంది. ఇందులో అధికారులు పాల్గొంటారు. ఈ సందర్భంగా సీఈవో సెలవుపై చర్చించనున్నట్లు అధికారి ఒకకరు తెలిపారు.

పంటరుణాలకు ఇబ్బంది

సీఈవో మదన్‌మోహన్ లేకున్నా యాసంగి పంటరుణాలు ఇప్పటికీ రూ.1.75 కోట్లు రైతులకు పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. కానీ నల్గొండ బ్యాంకు బ్రాంచి పరిధిలోని సహకార సంఘాలకు పెంచిన రుణాలు ఇంత వరకు రూపాయ కూడా పంపిణీ చేయలేదు. నల్గొండ సహకార సంఘానికి నూతనంగా రుణాల పంపిణీకి రూ.10 లక్షలు ఇస్తామని డీసీసీబీ అధికారులు నోటి మాటగా చెప్పారు. కానీ మంజూరు పత్రాలు పంపలేదని రైతులు తెలిపారు. బ్యాంకు చుట్టూ తిరుగుతున్నా ఆదేశాలు ఇవ్వలేదన్నారు. అందుబాటులో ఉన్న నల్గొండ పీఏసీఎస్‌కు నూతన రుణాలు పంపకుంటే ఇతర సంఘాలకు పంపిణీ ఎలా జరుగుతుంది. పంట రుణాలు త్వరితగతిన రైతులకు అందించాల్సి ఉంది. సీఈవో లేకున్నా రుణాలు పంపిణీ చేయాలని రైతులు కోరుతున్నారు.

ఎలాంటి సమాచారం లేదు:

ఇన్‌ఛార్జి సీఈవో నర్మద

సీఈవో మదన్‌మోహన్ సెలవు ఈ నెల 1తో ముగిసింది. సెలవు పొడిగింపు విషయం తెలపలేదు. ఎలాంటి సమాచారం కూడా ఇవ్వలేదు.

బడిబుడి అడుగులు

(మొదటి పేజీ తరువాయి) స్థలాలను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక అందజేశారు. ఈ తంతు ముగిసి కూడా నెలలు కావస్తోంది. అయినా వీటి ఏర్పాటుకు ప్రభుత్వం తదుపరి ఉత్తర్వులు జారీ చేయలేదు. మంత్రులు, అధికారులు మౌనం పాటిస్తున్నారు. ఈ ఏడాది వీటి ఏర్పాటుపై నీలినీడలు కమ్ముకున్నాయి. దీంతో దిగువ మధ్య., మధ్య తరగతి, పేదలు నిరాశకు గురవుతున్నారు.

అడుగు పడదు.. ఆశతీరదు

చిన్నారులకు ఆటపాటలతో విద్య నందిస్తే.. వారి బంగారు భవితకు మంచి పునాదులు పడతాయని తల్లిదండ్రులు భావిస్తుంటారు. అందుకనుగుణంగా నగరాల్లో చిన్నారులను ప్లేస్కూళ్లలో చేర్పించే సంస్కృతి పెరుగుతోంది. ఇది ఖర్చుతో కూడుకున్నది. వీటిని చిన్నచిన్న పట్టణాలకు సైతం విస్తరించి.. ఉచితంగా విద్యనందిస్తే.. పేద, మధ్య తరగతి వర్గాలకు మేలు జరుగుతుందనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జిల్లాకు రెండుచొప్పున రాష్ట్రవ్యాప్తంగా 62 పాఠశాలలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఇందులో ఒకటి బాలురకు, మరొకటి బాలికలకు కేటాయించాలని నిర్ణయించారు. వాటిని ఏర్పాటు చేయటానికి చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల రీజినల్ కోఆర్డినేటర్లకు మార్చి నెలలోనే మౌఖిక ఆదేశాలందాయి. ఏర్పాటుకు అన్ని వసతులున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, గురుకుల వసతి గహాలను పరిశీలించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల కార్యదర్శి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ వారికి చెప్పినట్లు సమాచారం. ఉమ్మడి నల్గొండ, వరంగల్, మహబూబ్‌నగర్, సంగారెడ్డి, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల రీజినల్ అధికారులు పరిశీలన పూర్తి చేసి నివేదికను ఉన్నతాధికారులకు పంపించారు. ఈ మొత్తం తంతు ముగిసి నేటికి ఎనిమిది నెలలు గడుస్తోంది. తర్వాత ఒక్క అడుగు ముందుకు పడలేదు.

నిరాశలో పేద, మధ్యతరగతి వర్గాలు

ఆటలబడుల ఏర్పాటుతో ముఖ్యంగా రాజధానికి చుట్టుపక్కలున్న జిల్లాల ప్రజలకు ప్రయోజనం కలగనుంది. పిల్లల చదువుకోసం జిల్లాల్లో పనిచేసే చాలామంది 100 కి.మీ. ప్రయాణించి ఉద్యోగాలు చేస్తారు. ఇలాంటి వారు వేలసంఖ్యలో ఉంటారు. ముఖ్యమంత్రి ప్రకటనతో వారంతా ఆనందపడ్డారు. ఇప్పటి వరకు తమ పిల్లలను ఇంటి వద్ద వదలి వెళ్లాలంటే వారి సంరక్షణకు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాల్సి వుండేది. ప్రభుత్వ నిర్ణయంతో ఇలాంటి ఇబ్బందులు తొలగుతాయని ఆనందపట్టారు. అలాగే ఉద్యోగాలు చేసే భార్యాభర్తలు ఈ పాఠశాలల్లో తమ చిన్నారులను వదిలి వెళ్లి భరోసాగా పనులు చేసుకునే వెసులుబాటు ఉంటుందనుకున్నారు. వాటిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వక పోవడంతో ఆయా వర్గాల్లో నిరాశ అలముకుంది.

లక్ష్యం ఇదే

ఆటల బడుల్లో చిన్నపిల్లలకు వారిస్థాయిలో ఆటలను ఆడిస్తూ.. విద్యాబుద్ధులు నేర్పిస్తారు. నర్సరీతోపాటు నాలుగు తరగతులు నిర్వహిస్తారు. పిల్లల ఆలనా పాలనా చూసేందుకు ఆయాలను, ప్రత్యేక సిబ్బందిని నియమిస్తారు. మంచి వాతావరణంలో వారికి ఇష్టమైన ఆటలు ఆడిస్తూ.. పద్యాలను చెబుతూ విద్యను అందిస్తారు. పిల్లలను లాలిస్తూ.. ఉత్సాహన్ని, ఉల్లాసాన్ని కలిగించేలా బోధన సాగుతుంది. చిట్టిపొట్టి కథలు, నీతివాక్యాలు, ఆంగ్ల, తెలుగు పద్యాలు చెబుతూ. . చిన్నతనంలోనే చదువుతోపాటు క్రమశిక్షణను అలవాటు చేయాలన్నది లక్ష్యం.

ఎన్నికల వ్యయం చెప్పాల్సిందే

(మొదటి పేజీ తరువాయి) లెక్కలు సమర్పిస్తే వారిని వచ్చే ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హత వేటు వేయడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఇప్పటికే గత స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసి వ్యయ పరిమితులను సమర్పించని వారిపై రానున్న మూడేళ్లలో ఏ ఎన్నికల్లోనూ పోటీ చేయకుండా అనర్హత వేటు వేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. దీంతో ఎన్నికల వ్యయ వివరాల సమర్పణ అభ్యర్థులకు కత్తిమీద సాముగా మారనుంది. ప్రస్తుతం ఏ చిన్న ఎన్నికలైన ధనమే ప్రధాన పాత్ర పోషించడంతో ఇంత వ్యయమే ఖర్చు పెట్టుకొని ఎన్నికల్లో ఎలా గెలుస్తామని పోటీచేయడానికి సిద్ధమవుతున్న అభ్యర్థులు మీమాంసలో పడిపోయారు. ఇప్పటికే భువనగిరి జిల్లాలో తప్పుడు వ్యయ పరిమితులు చూపిన నలుగురు అభ్యర్థులను వచ్చే మూడేళ్ల పాటు పోటీకి అనర్హులుగా ఎన్నికల సంఘం ప్రకటించడం కొసమెరుపు. రాష్ట్రంలో ఏ జిల్లాలో లేని విధంగా ఉమ్మడి జిల్లాలోనే అధికార పక్షం, ప్రతిపక్షం బలంగా ఉన్నాయి. ఎలాగైనా ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పావులు కదిపే ఉద్దండ నేతలున్నారు. రానున్న పంచాయతీ ఎన్నికలు రసవత్తరంగా సాగుతాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2013లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మొత్తం 73 పంచాయతీలు ఏకగ్రీవాలు కాగా.. ప్రస్తుతం గ్రామాల్లో ఉన్న పరిస్థితిని బట్టి ఇప్పుడు ఆ సంఖ్య 50కి మించక పోవచ్చు. పంచాయతీ., సార్వత్రిక ఎన్నికలకు మధ్య సుమారు ఆరు నెలల పాటే సమయం ఉండటంతో ముందస్తుగా గెలిచి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పాగా వేయాలనే ఆలోచనతో అధికార తెరాస, ప్రతిపక్ష కాంగ్రెస్ ఇప్పటి నుంచే ఎన్నికల ప్రణాళికలు రచిస్తున్నాయి.

సాక్షాలివిగో..

❒ గతేడాది జరిగిన తిప్పర్తి మండలం రాజుపేట పంచాయతీ ఎన్నికల్లో ఇరు పక్షాలు కలిపి దాదాపు రూ.30లక్షల వరకు ఖర్చు చేశాయి. ఈ పంచాయతీ జనాభా పదివేల కంటే తక్కువ.

❒ గతేడాది మార్చిలో జరిగిన కనగల్ మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సైతం ఇరుపక్షాల అభ్యర్థులు పోటాపోటీగా ఖర్చుపెట్టారు. ఒక్క అధికార పార్టీయే రూ.15 లక్షల వరకు ఖర్చుపెట్టగా ప్రతిపక్ష కాంగ్రెస్ రూ.10లక్షల వరకు ఖర్చుచేసింది. అదే మండలం రేగట్టే, పగిడిమర్రి ఎంపీటీసీల స్థానాలకు జరిగిన ఎన్నికల్లోనూ ధన ప్రవాహం జరిగినట్లు జిల్లా ఉన్నతాధికారులు అప్పట్లోనే అధికారికంగా వెల్లడించారు.

❒ గతానుభవాలను దృష్టిలో ఉంచుకొని ధన ప్రవాహ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నా క్షేత్రస్థాయిలో ఏ మేరకు ప్రభావవంతంగా పనిచేస్తుందో త్వరలోనే తేలనుంది.

ఖజానాలు ఖాళీ


(మొదటి పేజీ తరువాయి) రూ.5కోట్లకు మించి నగదు ఉండడంలేదు. నగదురహిత లావాదేవీలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో నగదు నిల్వలను తగ్గిస్తూ వచ్చారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయని కారణంగా ఈ సంక్షోభం కొనసాగుతూనే ఉంది.

ప్రస్తుత పరిస్థితుల్లో బ్యాంకుల్లో నగదు నిల్వలు తగ్గిపోవడంతో చెల్లింపులపై ఆంక్షలు విధించారు. రూ.50వేలకు మించి నగదు ఉపసంహరించుకునేందుకు అనుమతించడంలేదు. ప్రస్తుతం భువనగిరి ఎస్‌బీఐ ప్రధానశాఖలోనే దాదాపు ఖజానా ఖాళీ అయింది. రోజువారీ ఖాతాదారులు జమచేస్తున్న డబ్బులనే చెల్లిస్తున్నారు. ప్రధానంగా మద్యం దుకాణాల ద్వారానే రోజూ రూ.లక్షల్లో నగదు బ్యాంకుల్లో జమవుతోంది. ఇతరులు బ్యాంకుల్లో జమ చేసేందుకు ఆసక్తి చూపడంలేదు. డబ్బులు వేసినా, తీసినా ఛార్జీలు వేయడం, ప్రభుత్వ ఆంక్షలు, ఐటీ కన్నుండడంతో బ్యాంకుల నుంచి డబ్బులు తీసినా, నగదు ఉపసంహరించుకున్నా తిరిగి వేయడానికి ముందుకు రావడంలేదు. వారిలో నెలకొన్న అపోహలతో తీసుకున్న డబ్బులను మళ్లీ బ్యాంకుల్లో జమ చేసేందుకు వెనుకాడుతున్నారు. ఆర్బీఐ నుంచి డబ్బులు విడుదల కాలేదు. ఆసరా పింఛన్లకు మూడు నెలలుగా డబ్బులు రాలేదు. ప్రతి రోజూ సగటున రూ.2కోట్ల నుంచి రూ.3కోట్ల వరకు చెల్లింపులు ఉంటాయి. నగదు జమ రూ.కోటి మాత్రమే ఉంటుంది. జమ, చెల్లింపులకు సుమారు రూ.కోటికి పైగా వ్యత్యాసం ఉండడంతో ఖాతాదారుల ఖాతాల్లో నిల్వలు ఉన్నప్పటికీ రూ.50వేలకు మించి ఇవ్వని పరిస్థితి నెలకొంది. ఆర్బీఐ నుంచి చెస్ట్ బ్రాంచ్‌కు డబ్బులు వస్తేతప్ప పరిస్థితిలో మార్పు వచ్చే అవకాశాలు లేవు. భువనగిరి ఎస్‌బీఐ చెస్ట్ ద్వారా తపాలా కార్యాలయం సహా 18 శాఖలకు రోజూవారి కార్యకలాపాలకు అవసరమయ్యే నగదు ఇస్తుంటారు. ప్రధాన శాఖలోనే పరిస్థితి ఇలా ఉంటే చిన్నశాఖల్లో ఇబ్బందులు ఎలా ఉంటాయో అర్థం అవుతుంది.

సమస్య తీవ్రమవుతుంది:

సత్యంనాయుడు, చీఫ్‌మేనేజర్, ఎస్‌బీఐ

నగదు సమస్య మళ్లీ మొదటికొచ్చింది. 15 రోజులుగా తీవ్రంగా ఉంది. ఖాతాదారులకు రూ.50వేలకు మించి నగదును చెల్లించలేకపోతున్నాం. బ్యాంకుల్లో నగదు జమచేసే ఖాతాదారుల సంఖ్య తగ్గుతోంది. ఆర్బీఐ నుంచి నగదు వస్తే తప్ప ఈ సమస్యకు ఇప్పట్లో పరిష్కారం లభించేట్లులేదు. ఆసరా పింఛన్లకు ప్రతి నెల రూ.14 కోట్ల వరకూ అవసరం ఉంటుంది. రిజర్వ్ బ్యాంక్ ఈనెలలో రూ.4కోట్లు మాత్రమే పంపగా, తాము రూ.1.50కోట్లు సర్దుబాటు చేశాం. డబ్బులు విడుదల చేయాలని ఆర్బీఐకి లేఖరాశాం.






ఈనాడు, హైదరాబాద్

నగరంలో పండ్ల వినియోగం భారీగా పెరుగుతోంది. టోకునే కాకుండా చిల్లరగానూ ఎక్కువ మంది కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఒకప్పుడు ఎక్కడో ఒక చోట వీటి స్టాళ్లు కన్పిస్తే.. నేడు ఏ గల్లీలో చూసినా పండ్లు విక్రయించే చిల్లర వ్యాపారులు కనిపిస్తున్నారు. ఆరోగ్యంపై స్పృహ పెరగడం వీటి అమ్మకాలు ఊపందుకోవడానికి ఒక కారణం.

దేశవాళితో పాటు విదేశీ రకాలు ఎక్కువగా అమ్ముడు పోతున్నాయి. ఇవి ఒకప్పుడు పెద్దపెద్ద వాణిజ్య కేంద్రాల్లో కన్పించేవి. ప్రస్తుతం వాటిని దాటి ఇళ్ల ముంగిట తోపుడు బండ్లపైనా దర్శన మిస్తున్నాయి. గతంతో పోల్చితే ధరలు దిగి రావడం ఇందుకు కారణమని వ్యాపారులు చెబుతున్నారు.





ఆరోగ్య 'ఫలం' ప్రాప్తిరస్తు

✦ నిత్యం 12 వేల టన్నుల వినియోగం ✦ విదేశీ పండ్లపై నగర వాసుల మక్కువ ✦ వాణిజ్య కేంద్రాలను దాటి తోపుడు బండ్లపైనా అమ్మకాలు

అమెరికా స్ట్రాబెర్రీ... న్యూజిలాండ్ కివి... వాషింగ్టన్ ఆపిల్.. కాలిఫోర్నియా ద్రాక్ష.. ఆస్ట్రేలియా లియన్ పియర్.. డ్రాగన్.. ఎడారి దేశాల ఖర్జూరాలు.. ఇలా అనేక రకాల విదేశీ పండ్లు ప్రస్తుతం భాగ్యనగర సందు సందుల్లోనూ దర్శనమిస్తున్నాయి. విదేశీ రకాలైన జామ, బొప్పాయి, హిమాచల్‌ప్రదేశ్, కాశ్మీర్ ఆపిల్, దానిమ్మ, నేల పనస, కర్బూజ తదితర రకాలు మార్కెట్‌ను ముంచెత్తుతున్నాయి. అన్ని రకాల రుచులను ఆస్వాదించడానికి భాగ్యనగర వాసులు ఆసక్తి చూపుతున్నారు. కివీ, స్ట్రాబెర్రీ లాంటి విదేశీ రకాలను ఇళ్ల వద్దకు తెచ్చి విక్రయిస్తుండటం విశేషం. ఆరోగ్యవంతులైనా... అనారోగ్యంతో బాధపడే వారైనా పండ్లను తినవచ్చు. కొన్నిటిలో పీచు పదార్థం ఎక్కువ ఉండటం వల్ల మలబద్ధక సమస్య ఉండదు. మరికొన్ని రకాలు అధిక రక్తపోటును నియంత్రిస్తాయి. అధిక బరువుతో ఇబ్బంది పడే వారు పండ్లను తీసుకోవడం వల్ల బరువును తగ్గించుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు.



భారీగా పెరిగిన దిగుమతులు..

ఇటీవల నగరంలో విదేశీ స్వదేశీ రకాల పండ్ల దిగుమతులు భారీగా పెరిగాయని కొత్త పేట పండ్ల మార్కెట్ వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. సీజన్‌లో కేవలం భాగ్యనగరంలో 12 వేల టన్నుల వరకు అన్ని రకాల వినియోగం ఉంటోంది. నగరం నుంచి ఇతర ప్రాంతాలకు అదే మొత్తంలో వినియోగం అవుతున్నాయి. ఇటీవల విదేశీ ఫలాలకు డిమాండ్ పెరుగుతున్నా.. దేశవాళి రకాలకు కూడా ఎక్కువ ఆదరణ లభిస్తోంది. విదేశీ రకాల కంటే ధర అందుబాటులో ఉండటంతో అన్ని వర్గాల వారు తినగలుగుతున్నారు. ఈ కాలంలో ఎక్కువగా వచ్చే ఆపిల్, ద్రాక్ష, బత్తాయి. నేలపనస, బొప్పాయి, జామ తదితర రకాలు ఎక్కువగా అమ్ముడు పోతున్నాయి. ప్రస్తుతం వివిధ రకాల విదేశీ పండ్లు 8-12 వేల పెట్టెలు మార్కెట్‌కు దిగుమతి అవుతున్నాయి. గతంలో ఈ సంఖ్య 4-5 వేల పెట్టెలే. ధరలు తగ్గడం వల్ల మధ్య, దిగువ తరగతి వారు కొనుగోలు చేస్తున్నారు. ఒకటి రెండేళ్ల కిందట ఒక్కో కివీ పండు రూ.40 వరకు ధర పలికేది. నేడు అది రూ.10-12లోపే లభిస్తోంది. డ్రాగన్ పండు ఒక్కొక్కటి రూ.120 వరకు విక్రయించే వారు. నేడు రూ.50-60లోపే అమ్ముతున్నారు. గ్రీన్ ఆపిల్ కేజీ రూ.350 నుంచి తగ్గి నేడు రూ.200లోపే లభిస్తున్నాయి.

ఎక్కడ నుంచి వస్తున్నాయంటే..

చైతన్యపురి, న్యూస్‌టుడే: రాష్ట్రంలోనే అతి పెద్దదైన గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్ విదేశీ పండ్లకు పెట్టింది పేరు. నెదర్‌లాండ్స్ యూఎస్, చైనా, కెనడా, ఆస్ట్రేలియాలకు చెందిన వివిధ రకాలను ఇక్కడ హోల్‌సేల్ ధరలకు కొనుగోలు చేసి రిటైల్ వ్యాపారులు నగరంలోని వివిధ ప్రాంతాల్లో విక్రయిస్తున్నారు.



● **గ్రీన్ ఆపిల్..** దీనికి ఇటీవల ఆదరణ పెరిగింది. నెదర్‌లాండ్స్, కెనడా, చైనా నుంచి ఇక్కడి హోల్‌సేల్ వ్యాపారులు దిగుమతి చేసుకుంటారు. నెలకు 10 వేల పెట్టెలు ఇక్కడికి దిగుమతి చేసుకుంటున్నారు. సిమ్లా నుంచి కూడా గ్రీన్ ఆపిల్ వస్తుంది



● **ఆపిల్..** ప్రధానంగా కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్‌ల నుంచి ఎక్కువగా వచ్చే ఆపిల్‌తో పాటు యూఎస్, చైనాకు చెందినవి కూడా ఇక్కడ లభ్యమవుతున్నాయి. స్వదేశీ, విదేశీ రకాల ధరల్లో కొంత వ్యత్యాసం ఉంటుంది. కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్‌లకు చెందిన ఆపిల్ పెట్టె (60-100 పండ్లు) సీజన్‌లో ధర రూ.1200 నుంచి 2వేల వరకు ఉంటే విదేశీ రకాల పెట్టె రూ.3వేల వరకు అమ్ముడుపోతోంది.



● **కివి..** యూఎస్, కెనడా, నెదర్‌లాండ్స్ ప్రాంతాల నుంచి వచ్చే కివి పండ్లకు గిరాకీ బాగా ఉంటోంది. 15 కిలోల పెట్టె ధర రూ.1000 వరకు పలుకుతోంది.



● **పియర్స్‌లో ఆకుపచ్చ, ఎరుపు రకాలు..** వీటిలో విదేశీ రకం కెనడా నుంచి దిగుమతి అవుతున్నాయి. స్వదేశీ రకం సిమ్లా నుంచి ఎక్కువగా వస్తున్నాయి. ఆకుపచ్చ, ఎరుపు రకాల్లో ఇవి ఆకట్టుకుంటున్నాయి. ఈ రెండింటికి ఆదరణ ఉంది. 32 పండ్లు ఉండే పెట్టె విదేశీ రకం అయితే రూ.2వేలు, స్వదేశీ రకం రూ.15 వందల వరకు అమ్ముడుపోతున్నాయి.



● **సంత్రాలు..** కెనడా, చైనా, నెదర్‌లాండ్స్ నుంచి వస్తున్నాయి. ఈ రకాలు ఎక్కువగా జూస్‌కు వినియోగిస్తారు. విదేశీ కావడంతో ధర ఎక్కువే 10 కిలోల పెట్టె ధర రూ.2వేల వరకు ఉంది. దేశవాళి రకాలు మహారాష్ట్ర, కర్నాటక నుంచి వస్తాయి. ధర విదేశీ రకంతో పోలిస్తే సగాని కంటే తక్కువే.





పోషకాలు.. ఔషధ గుణాల సమ్మేళనం...

ప్రతి పండు పోషకాల సమ్మేళనమే. ఆయా సీజన్‌లో వచ్చే ఫలాలను తినడం ఎంతో మేలని పౌష్టికాహార నిపుణులు సూచిస్తున్నారు. కొన్ని రకాల పండ్లు రోగాలను నయం చేస్తాయి. అధిక రక్తపోటు, అల్జీమర్స్ లాంటి జబ్బులకు ఔషధాలుగా పనిచేస్తాయని చెబుతున్నారు.



● విటమిన్ సి, కె., రకరకాల పోషకాలతో నిండిన దానిమ్మ, జామ వంటి సీజనల్ పండ్లు శరీరంలోని రోగ నిరోధక శక్తిని పెంచుతాయి.

● జామపండులోని పీచు పదార్థం వల్ల మలబద్ధకం ఉత్పన్నం కాదు. జీర్ణ వ్యవస్థ సక్రమంగా పనిచేసేందుకు దోహదం చేస్తుంది. ఇది శరీర బరువును నియంత్రిస్తుంది. ఈ పండును తీసుకోవడం కడుపు నిండిన భావన కలుగుతుంది. సరైన పోషకాలు అందుతాయి. దీంతో ఇతర ఆహారం తక్కువగా తీసుకోవడం వల్ల అధిక బరువు సమస్య తగ్గుతుంది. ఏ విటమిన్ ఉండటం వల్ల కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది.



● దానిమ్మలో పొటాషియం, ఏ, సి, బి6 విటమిన్లు, ఫోలిక్ యాసిడ్ పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు రొమ్ము, ప్రొస్టేట్ ఇతర కేన్సర్లు రాకుండా నివారిస్తాయి. గర్భిణులు దానిమ్మ పండ్లు తీసుకుంటే శిశువు ఎదుగుదలకు ఉపకరిస్తుంది. కాలేయ సమస్యలు నివారిస్తుంది. దానిమ్మ వివిధ రకాల అలెర్జీలను నియంత్రణలో ఉంచుతుంది.

● నేరేడు పండులో కాల్షియం, ఐరన్, పొటాషియం, విటమిన్ సి అధికంగా ఉండటం వల్ల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. వ్యాధి నిరోధక శక్తి పెంచడటంతోపాటు కళ్లు, చర్మ సౌందర్యానికి మంచివి. శరీరంలో హిమోగ్లోబిన్ శాతం పెంచడానికి ఇవి దోహదం చేస్తాయని అధ్యయనంలో తేలింది. అధిక రక్తపోటును నియంత్రణలో ఉంచడానికి నేరేడు పండ్లు ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు.

● బొప్పాయిలో ఉండే పీచు పదార్థం చెడు కొలెస్ట్రాల్‌తో పాటు పెద్ద పేగు కేన్సర్ ముప్పును తప్పిస్తుంది. వీటిలో సి, ఎ విటమిన్లు ఉంటాయి. ఇందులో ఉండే బీటా కెరోటిన్ వ్యాధి నిరోధక శక్తిని ఇనుమడింపజేస్తుంది. కంటి ఆరోగ్యానికి మేలుచేస్తుంది.

● అన్ని ఫలాల కంటే చౌక అరటి పండు. దీనిలో తక్షణం శక్తిని ఇచ్చే గుణం ఉంటుంది. కాలంతో పని లేకుండా అన్ని సీజన్లలో ఇవి దొరుకుతాయి. యాంటీ ఆక్సిడెంట్లుతోపాటు విటమిన్లు, మినరళ్లు పుష్కలంగా ఉంటాయి. 100 గ్రాముల అరటి పండులో 90 కాలరీల శక్తి, 10 గ్రాముల పీచు, 12 గ్రాముల చక్కెర లభిస్తుంది. జీవక్రియలకు ఉపయోగపడే పోషకాలతోపాటు కాల్షియం, ఐరన్ ఉంటుంది. రక్తపోటును నియంత్రించి గుండె పనితీరును మెరుగు పరుస్తుంది.

ఆసక్తి పెరిగింది..

- క్రాంతి ప్రభాత్‌రెడ్డి, విదేశీ పండ్ల హోల్‌సేల్ వ్యాపారి



గతంతో పోల్చితే ప్రతి రోజు ఏదో ఒక పండు తినాలనే ఆసక్తి పెరిగింది. ముఖ్యంగా ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకుంటున్నారు. ఆపిల్, కివి, పియర్స్‌తో పాటు మరిన్ని విదేశీ రకాల వైపు మొగ్గు చూపుతున్నారు. మందులకు పెట్టే ఖర్చుకంటే విటమిన్లు ఇచ్చే పండు తింటే మేలనే తపనతో కొనడానికి వినియోగదారులు వెనకాడడం లేదు. ముఖ్యంగా పిల్లలకు నిత్యం పండ్లు తినిపిస్తున్నారు.

అన్ని రకాలు కొంటున్నారు...

- సయ్యద్ అఫ్సర్, హోల్‌సేల్ వ్యాపారి



స్వదేశీ, విదేశీ రకాలు కొంటున్నారు. సీజన్‌లో ధరలు కొంత తక్కువగా ఉండటంతో ఎక్కువగా కొంటారు. మిగతా రోజుల్లో కొంత డిమాండ్ తక్కువే. అధిక ధరల వల్ల తక్కువగా కొంటారు. గతంతో పోలిస్తే దేశవాళి రకాలైన ఆపిల్, బత్తాయి, జామ, సంత్రా, దానిమ్మ ఇలా ఏదో ఒకటి ఇంటిల్లిపాదీ తింటున్నారు. దీంతో పండ్లకు ఇటీవల ఆదరణ ఎక్కువైంది.

విదేశీ పండ్లలో.. పోషకాలు భలే...

● **కివి:** ద్రాక్షలాగానే ఇది తీగకు వేలాడే పంట. పులుపు తీపి కలిగిన రుచి ఉంటుంది. విటమిన్ సి, కె, ఇ అధికంగా ఉంటాయి. ఔషధ గుణం సంపన్నం.

● **ప్లమ్:** చూడటానికి చిన్న ఆపిల్, చిన్న సైజు టమాటాలా కనిపిస్తుంది. పెద్ద రేగు పండు సైజులో ఉంటుంది. ఇందులో క్యాల్షియం, సి, బి విటమిన్లు, మెగ్నీషియంతోపాటు ఇతర పోషకాలు ఈ పండులో మెండుగా ఉంటాయి. ఫైబర్ వల్ల జీర్ణశక్తి పెంచుతుంది.

● **డ్రాగన్:** క్యాబేజీ సైజులో పైకి గులాబి రంగులో ఉండే ఈ పండుకు దళసరి తొక్క ఉంటుంది. లోపల ఎక్కువగా తెలుపు, కొన్ని ఎరుపు రంగులో కనిపిస్తాయి. చిన్న గింజలు ఉంటాయి. విటమిన్ సి, ఫాస్ఫరస్, కాల్షియం, ఫైబర్‌తోపాటు యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. వ్యాధి నిరోధక శక్తితోపాటు కేన్సర్లను నియంత్రిస్తుంది.

● **చెర్రీ:** ఇవి నగరానికి అధికంగా దిగుమతి అవుతుంటాయి. ఇందులో కార్బొహైడ్రేట్లు, షుగర్స్, విటమిన్ సి, పొటాషియం పుష్కలంగా లభిస్తాయి.

● **స్ట్రాబెర్రీ:** విదేశాలతోపాటు మన వద్ద కూడా ఇది పండుతుంది. ఇందులోనూ విటమిన్ సి, కాల్షియం అధిక స్థాయిలో ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి.

మైనపు పూత, కార్బైడ్‌లతో జాగ్రత్త...

చాలా విదేశీ పండ్లను విదేశాల నుంచి రప్పిస్తున్నారు. ఆపిల్‌ను పలు దేశాల నుంచి నేరుగా ముంబయి నౌకాశ్రయానికి దిగుమతి చేస్తున్నారు. అక్కడ శీతల గిడ్డంగుల్లో నిల్వ చేసి దేశంలోని ఇతర నగరాలకు పంపుతున్నారు. అమెరికా నుంచి ఆపిల్స్ హైదరాబాద్ మార్కెట్‌కు రావాలంటే తక్కువలో తక్కువ 40 రోజులు పడుతుంది. ఈ నేపథ్యంలో తాజాదనం కాపాడడానికి మైనం(వ్యాక్స్) పూత పూస్తున్నారు. ఇది మరీ ఎక్కువైతే అనారోగ్య సమస్యలకు దారి తీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తొక్క తీయకుండా నేరుగా తినే ఏ పండ్లు అయినా సరే బాగా శుభ్రం చేసిన తర్వాత తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు. నల్లా నుంచి ధారగా పడుతున్న నీటి కింద ఉంచి బాగా కడిగితే మైనపు పూతతోపాటు రసాయన అవశేషాలు లేకుండా చేసుకోవచ్చు. విదేశాల నుంచి వస్తున్న పండ్లను కొని తినాలంటే దుకాణం నుంచి తెచ్చాక తినే వరకు చాలా భద్రంగా కాపాడాలి. 2 డిగ్రీల ఉష్ణోగ్రత లోపు నిల్వ చేయాలి. ఏ మాత్రం ఆలస్యమైనా వాటిపై ఉన్న మైనపు పూత కరిగి త్వరగా పాడయ్యేందుకు ఆస్కారం ఉంది. మామిడి పండ్ల సీజన్‌లో వాటిని ఎక్కువగా మగ్గించడానికి కార్బైడ్ వినియోగిస్తుంటారు. శరీర అవయవాలను ఇది తీవ్రంగా దెబ్బ తీస్తుంది. అయితే ప్రస్తుత రకాల్లో దీనిని వినియోగించడం తక్కువ. మైనపు పూత విషయంలో మాత్రం జాగ్రత్తగా ఉండాలి.

ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి...

● పండ్లలో సహజంగానే ఫ్యాట్, సోడియం, కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్ అసలు ఉండదు. అతి ప్రధానమైన పోషకాలు లభిస్తాయి. వివిధ రోగాలతో బాధపడే వారికి పండ్లు తినాలని వైద్యులు సూచిస్తుంటారు.

● అరటి పండ్లు, కమలాల్లో పొటాషియం అధిక స్థాయిలో లభ్యమవుతుంది. ఇది ఎక్కువగా ఉన్నవి తీసుకోవడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది.

● పండ్లలోని పీచు పదార్థాల వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ప్రమాణాలు నియంత్రణలో ఉంటాయి. దీని వల్ల గుండె జబ్బుల బారిన పడే ముప్పు తగ్గుతుంది. జీర్ణక్రియకు సహాయపడి మలబద్ధకం రాదు.

● సి విటమిన్ శరీరంలోని కణాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. గాయాలు తొందరగా మానేలా చేస్తుంది. దంతాలను, చిగుళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది.

గడ్డిఅన్నారం మార్కెట్ కళకళ...

గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్‌కు వివిధ రాష్ట్రాల నుంచి రకరకాల పండ్లు విక్రయానికి తేవడంతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి విరివిగా వస్తాయి. ఆపిల్, బత్తాయి, సంత్రా, దానిమ్మ, జామ, సపోట, పైనాపిల్, ద్రాక్ష దిగుమతి అవుతున్నాయి. మహారాజ రకం ఆపిల్‌పై ఎక్కువ మంది ఆసక్తి చూపుతుంటారు. దానిమ్మలో గణేష్, బేదా రెండు రకాలు వినియోగదారులను ఆకట్టుకుంటాయి. ఇప్పుడిప్పుడే ద్రాక్ష పంట చేతికందడంతో మార్కెట్‌కు వస్తోంది. గింజ లేని ద్రాక్షకు మంచి డిమాండ్ ఉంది. ఇది హోల్‌సేల్ కావడంతో వినియోగదారులకు నేరుగా కొనుగోలు చేసుకునే అవకాశం ఇక్కడ లేదు. నలుగురు కలిసి వారికి కావాల్సిన పండ్ల రకాలు ఒకటి రెండు పెట్టెల చొప్పున కొనుగోలు చేసుకుని విడివిడిగా పంచుకుంటారు.

అలర్జీలు ఉంటే.. 'అవి' తినొద్దు

-డాక్టర్ రమణప్రసాద్, శ్వాసకోశ వ్యాధి నిపుణులు, కిమ్స్



సాధారణ జలుబు నుంచి కాపాడుకోవడానికి నిమ్మజాతి పండ్లు నిమ్మకాయ, బత్తాయి, ఆరెంజ్, ఉసిరి కాయ మంచిది. వీటిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెంచుతుంది. తీవ్రమైన శ్వాసకోశ వ్యాధులైన బ్రాంకైటీస్, అలర్జిక్ బ్రాంకైటిస్, ఆస్తమా ఉన్న వారు వీటిని తీసుకుంటే మాత్రం కొందరిలో సమస్య పెరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి శ్వాసకోశ అలర్జీలు ఉన్నవాళ్లు ఈ రకాల పండ్లకు దూరంగా ఉండటమే మంచిది. కొందరు అప్పటి వరకు మంచిగా ఉన్నా సరే... ఈ రకాల పండ్లు తిన్నా, జ్యూస్ తాగినా.. కొంత సేపటికి ఒక్కసారిగా గొంతులో నస, దగ్గు, జలుబు, ముక్కు కారడం తదితర ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఇలాంటి వారు వాటి జోలికి వెళ్లకుండా ఉండటమే మేలు. సీతాఫలం కూడా ఆస్తమా ఉన్నవారిలో సమస్యను ఎక్కువ చేస్తుంది. సాధారణంగా ఆపిల్, బొప్పాయి, సపోటా, దానిమ్మ పండ్లు అలర్జీలకు గురి చేయవు. ఇవి తినవచ్చు. ముఖ్యంగా శీతాకాలంలో పండ్లను ఫ్రిజ్‌లో పెట్టకుండా శుభ్రంగా కడిగి తీసుకోవాలి. సిట్రస్ అధికంగా ఉండే వాటిని ఖాళీ కడుపుతో తింటే ఎసిడిటీ పెరిగి ఆస్తమా తీవ్రతకు కారణమవుతుంది. బెర్రీ పండ్లు కూడా అలర్జీలకు కారణమవుతాయి.

కిడ్నీ రోగులు వీటికి దూరంగా ఉండాల్సిందే..

-డాక్టర్ శ్రీభూషణ్‌రాజు, సీనియర్ నెఫ్రాలజిస్టు, నిమ్స్



కిడ్నీ సమస్యలతో బాధపడే వారు ఆపిల్, బొప్పాయి తప్ప అన్ని రకాల పండ్లకు దూరంగా ఉండటమే మేలు. ఎందుకంటే పండ్లలో పొటాషియం శాతం ఎక్కువగా ఉంటుంది. ఆరోగ్యవంతమైన వ్యక్తుల్లో ఇది అవసరం. అదే కిడ్నీ వ్యాధి ఉన్నవారిలో పొటాషియంను మూత్రపిండాలు వడ పోయలేవు. ఫలితంగా రక్తంలో పేరుకు పోతుంది. దీంతో గుండె పనితీరుపై ప్రభావం పడుతుంది. పుచ్చకాయ, దానిమ్మ, అరటి, మామిడి పండ్లు, సపోటాల్లో ఎక్కువగా పొటాషియం ఉంటుంది. వీటికి దూరంగా ఉండాలి. అధిక రక్తపోటు ఉన్నవాళ్లు ఎక్కువ పండ్లు తీసుకోవాలి. కాల్షియం, పొటాషియం ఉన్నవి తీసుకోవడం వల్ల రక్త నాళాలు బాగా పనిచేస్తాయి. 5-10 శాతం బీపీ తగ్గించుకోవచ్చు. నిత్యం వ్యాయామం, పండ్లు తీసుకోవడం వల్ల బీపీని నియంత్రణలో పెట్టుకోవచ్చు. మధుమేహం ఉన్నవాళ్లు అన్ని రకాల పండ్లు మితంగా తినొచ్చు. అయితే భోజనంతో పాటు తినకూడదు. భోజనంలో చాలా కేలరీలు ఉంటాయి. శరీరంలో సుగర్ స్థాయి పెంచుతాయి. స్నాక్స్, అల్పాహారం సమయంలో వీటిని తీసుకోవాలి. ఒక్కసారిగా ఎక్కువగా తీసుకోకూడదు.

మోక్షం కలిగేనా..!

❒ గతేడాది రూ. 9 కోట్ల యాంత్రీకరణ నిధులు కేటాయింపు

❒ రూ. 5 కోట్లకుపైనే పెండింగ్ ❒ ఈ ఏడాదీ నిధులు రూ.14.94కోట్లలో కోత

❒ ఈసారైనా విడుదలయ్యేనా



మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయం భారంగా మారుతుంది. పెరుగుతున్న పెట్టుబడులకు తోడుగా గ్రామాల్లో కూలీల కొరత తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తోంది. మరోవైపు పశుసంపద బాగా తగ్గిపోయింది. దుక్కులు దున్నడం మొదలుకొని కలుపు తీసే యంత్రాల వరకు వాటి అవసరం పెరిగింది. తక్కువ సమయంలో ఎక్కువ మంది కూలీల అవసరంలేకుండా వ్యవసాయ పనేలు చేసేందుకు వీలుగా యాంత్రీకరణ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. – నల్గొండ వ్యవసాయం, న్యూస్‌టుడే:

గతేడాదీ రూ.9.84కోట్ల బడ్జెట్ కేటాయింపు

వ్యవసాయ రంగంలో పెరిగిన యాంత్రీకరణ అవసరాల దృష్ట్యా ప్రభుత్వం నిధుల కేటాయింపు మాత్రం భారీగానే చేస్తుంది. కానీ వాటిని విడుదల చేయటం, రైతులకు అందించటంలోనే కొంత వెనుకడుగు వేస్తున్నట్లు తెలుస్తుంది. 2016-17 ఆర్థిక సంవత్సరంలో విభజన నల్గొండ జిల్లాకు యాంత్రీకరణ పథం అమలు కోసం రూ. 9.84కోట్ల నిధుల కేటాయింపు జరిగింది. కానీ ఆర్థిక సంవత్సరం చివరి వరకు నిధులు విడుదల కాలేదు. కానీ పరికరాలు సరఫరా చేసే సంస్థల నుంచి అప్పు రూపంలో పరికరాలు రైతులకు సరఫరా చేసేలా సంస్థ యాజమాన్యాలను ఒప్పించాలని జిల్లా వ్యవసాయ అధికారులకు ఆదేశాలందాయి. దీంతో అధికారులు హడావుడి చేసి కొంత సఫలీకృతమయ్యారు. దాదాపు 150 ట్రాక్టర్లతోపాటుగా వ్యవసాయంలో ఉపయోగించే పనిముట్లను కూడా కొన్నింటిని రైతులకు అందించారు. ఆ ఏడాదికి సంబంధించిన నిధులలో దాదాపు రూ. 4కోట్ల వరకు నిధులు ప్రభుత్వం విడుదల చేసింది. మిగతా బడ్జెట్ నేటికీ పెండింగ్‌లోనే ఉంది.

ఈ ఏడాది బడ్జెట్‌లో కోత

2017-18 ఆర్థిక సంవత్సరంలో యాంత్రీకరణ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు రూ. 14.94కోట్లు కేటాయించింది. ఈ నిధులను వచ్చే మార్చి వరకు వినియోగించాల్సి ఉంది. ఈ నిధులతో పెద్ద ట్రాక్టర్లు, చిన్న ట్రాక్టర్లు, వరి కోత మిషన్లు, వరినాటు యంత్రం, ట్రాక్టర్‌తో లాగు యంత్రాలు, టార్పాలిన్లు, పవర్ టిల్లర్స్, ఎక్కువ ధర కలిగిన యంత్రాలు, స్ప్రేయర్లతో పాటుగా దాదాపు 14,413 యూనిట్లు, అయితే ప్రధానంగా ట్రాక్టర్లు 222 యూనిట్లు ఉన్నాయి. కానీ ఈ బడ్జెట్‌లో కోత విధించినట్లు సమాచారం. అయితే దాదాపు రూ. 2.96కోట్ల బడ్జెట్‌ను తగ్గించినట్లు సమాచారం. దీంతో జిల్లాకు రావాల్సిన 222 ట్రాక్టర్లకు ఇప్పుడు 147 ట్రాక్టర్లు మంజూరయ్యే అవకాశం ఉంది. అయితే ఈ ఏడాది రైతు బృందాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది.

సమీపిస్తున్న గడువు

ప్రభుత్వ శాఖలన్నీ ఆర్థిక సంవత్సరం ముగింపునకు మూడు, నాలుగు నెలల ముందు నుంచే ఆయా శాఖలకు కేటాయించిన బడ్జెట్ వినియోగంపై పూర్తిగా దృష్టిసారిస్తాయి. మిగిలి ఉన్న నిధులను వెంటనే సంక్షేమ పథకాల కోసం వినియోగిస్తారు. ఎందుకంటే బడ్జెట్ మిగిలితే నిధులు మురిగిపోతాయని, కానీ ప్రస్తుతం వ్యవసాయశాఖలో ఏ భయంలేకుండా పోయింది. బడ్జెట్ కేటాయింపులే కానీ నిల్వ నిధులు లేవు. గతేడాది కేటాయించిన నిధులు రూ. 9 కోట్లు అయితే రూ. 5కోట్లు పెండింగ్‌లోనే ఉండగా, 2017-18 ఆర్థిక సంవత్సరంలో యాంత్రీకరణ పథకం అమలు కోసం రూ. 14.94 కోట్లు కేటాయింపులు చేసినప్పటికీ వాటిల్లో కూడా కోత విధించినట్లు తెలిసింది. అయినా ఒక్క రూపాయి కూడా ఇప్పటివరకు విడుదల చేయలేదు. పెండింగ్‌లో ఉన్న నిధులకు మోక్షమెప్పుడూ... ఈసారి నిధులు విడుదల జరిగేదెన్నడూ.. పథకానికి అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకునేదెన్నడూ... వారిలో అర్హులను ఎంపిక చేసేదెప్పుడూ.. అర్థం కావటంలేదు. మరో మూడు నెలలు గడిస్తే ఆర్థిక సంవత్సరం ముగిసినట్లే. ఇలాంటి పరిస్థితిలో నిధుల విడుదలకు మోక్షం ఎప్పుడు కలగనుందో.

పరికరాల సరఫరా యాజమాన్యాలతో మాట్లాడాల్సి ఉంది:



బి.నర్సింహారావు, జిల్లా వ్యవసాయ అధికారి నల్గొండ

జిల్లాలో యాంత్రీకరణ పథకం ద్వారా అందించే యంత్రాలను సరఫరా చేసే సంస్థల యాజమాన్యాలతో మాట్లాడాల్సి ఉంది. ప్రభుత్వం నిధులు విడుదల చేసిన తర్వాత తీసుకొని, మొదటగా పరికరాలు అందించే వీలుగా యాజమానులతో మాట్లాడి, అగ్రిమెంటు చేసుకోవాలని ప్రభుత్వం నుంచి తమకు ఆదేశాలందాయి. రెండు మూడు రోజుల్లో వారితో మాట్లాడి ఒక నిర్ణయానికొస్తాం.

సమాచార కాలమ్

మార్గదర్శి చిట్టీ గ్రూపుల వివరాలు...

మిర్యాలగూడ: మార్గదర్శి చిట్‌ఫండ్ మిర్యాలగూడ బ్రాంచిలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న చిట్టీ గ్రూపుల వివరాలు ఇలా ఉన్నాయి. అదనపు సమాచారం కోసం వి.విజయ కుమార్, బ్రాంచి మేనేజర్, మిర్యాలగూడను సంప్రదించవచ్చు. ఫోన్ నెంబర్లు: 08689 - 243661, 242147. మొబైల్ నెం: 80082 24361.

చిట్టి గ్రూపు	నెలలు	నెలసరి చిట్టి	చిట్టి విలువ
LT"V"MG	50	1,00,000	50,00,000
TT"V"MG	30	1,00,000	30,00,000
LT"D"MG	50	50,000	25,00,000
FT"Z"MG	40	25,000	10,00,000
LT"T"MG	50	10,000	5,00,000
LT"S"MG	50	6,000	3,00,000
TT"T"MG	30	10,000	3,00,000
FT"B"MG	40	5,000	2,00,000
TT"B"MG	30	5,000	1,50,000
LT"M"MG	50	2,000	1,00,000

ప్రభుత్వ జూనియర్ కళాశాలల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా నర్సిరెడ్డి



నల్గొండ టౌన్, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జూనియర్ కళాశాలల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా నల్గొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు చెందిన మందడి నర్సిరెడ్డి నియమితులయ్యారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన సంఘం సమావేశంలో నర్సిరెడ్డిని అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. నర్సిరెడ్డి ఇప్పటి వరకు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సేవలందించారు. రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నిక కావటంతో జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి హన్మంత్‌రావు, ప్రభుత్వ బాలుర, ఒకేషనల్ కళాశాలల ప్రిన్సిపాళ్లు నరేందర్‌కుమార్, అశోక్‌రెడ్డి, ప్రతీక్ ఫౌండేషన్ సీఈవో గోనారెడ్డి, మంగ్యానాయక్‌లు అభినందనలు తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా విద్యాసాగర్



నూతనకల్, న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి నూతనకల్ మండలం యడవెల్లి గ్రామానికి చెందిన బోయిళ్ల విద్యాసాగర్‌ను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. కమిషన్‌కు ఛైర్మన్, ఐదుగురు సభ్యులను ప్రకటిస్తూ ప్రభుత్వం మంగళవారం జాబితాను విడుదల చేసింది. విద్యాసాగర్ ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ, ఎంఫిల్, సోషియాలజీలో పీహెచ్‌డీ పూర్తిచేశారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో విద్యాసాగర్ 2002 నుంచి 2006 వరకు ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి నాయకుడిగా ముందుండి ఉద్యమాలు చేపట్టారు. హైదరాబాద్ మేయర్ బొంతు రాంమ్మోహన్, ఎంపీ బోల్క సుమన్, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ తదితరులకు ఉద్యమకాలంలో నాయకుడిగా వ్యవహరించారు. ఉద్యమకాలంలో తాను చేసిన పోరాటం, యువతకు పరిపాలనలో స్థానం కల్పించాలని ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయంతో తనకు సభ్యుడిగా అవకాశం లభించిందని విద్యాసాగర్ అభిప్రాయపడ్డారు.

ఒగ్గు కళాకారుడు బిక్షపతి మృతి



రాయిపల్లి, (ఆత్మకూర్(ఎం), న్యూస్‌టుడే : గ్రామానికి చెందిన ఒగ్గుకథ కళాకారుడు మల్లెల బిక్షపతి(73) మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందారు. ఐదు దశాబ్దాలుగా ఆయన తెలంగాణ జిల్లాలో వేల సంఖ్యలో ఒగ్గు కథలను ప్రదర్శించారు. పలు ప్రభుత్వ పథకాలపై రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శణలిచ్చి ప్రజలను చైతన్యపరిచారు. ఒగ్గుకళ ఉద్దండుడు అనే బిరుదును పొందారు. ఆయన మృతికి ఒగ్గు కళాకారులు, స్థానిక సర్పంచి పి. వెంకటేషం, ఎంపీటీసీ సభ్యురాలు పి. హేమలత, ముద్దసాని సిద్దులు సంతాపం ప్రకటించారు.

వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవాలి

ఆలిండియా హ్యాండ్లూమ్ హౌస్ డైరెక్టర్ భారత వాసుదేవ్

భూదాన్‌పోచంపల్లి, న్యూస్‌టుడే: చేనేత కార్మికులు వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా డిజైన్‌లలో మార్పులు తీసుకువస్తే చేనేతకు మంచి భవిష్యత్‌తో పాటు డిమాండ్ ఉంటుందని ఆలిండియా హ్యాండ్లూమ్ హౌస్ డైరక్టర్ భారత వాసుదేవ్ అన్నారు. మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘం భవనంలో ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన కింద చేనేత వృత్తినైపుణ్య శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంచే అందిస్తున్న శిక్షణ ద్వారా ఎన్నో మెళకువలను నేర్చుకోవడంతో పాటు శిక్షణ పొందినట్లు ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తారని తెలిపారు. దీంతో బ్యాంకుల్లో ముద్రా రుణాలు పొందడానికి సులువుగా ఉంటుందని తెలిపారు. చేనేత కార్మికులు చేనేత కళాకారులుగా తమ పనితనంతో ఆకట్టుకోవాలని సూచించారు. రెండు రోజుల శిక్షణకు హాజరయ్యే కార్మికులకు గౌరవవేతనం అందించనున్నట్లు తెలిపారు. అవకాశాన్ని చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తడ్క వెంకటేశం, ఎంపీటీసీ సభ్యుడు కర్నాటి రవీందర్, సూరపల్లి శ్రీనివాస్, అంకం మురళి, రుద్ర రాంచంద్రం, గంజి అంజయ్య, సీత చక్రపాణి, బోడ దయాకర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న భారత వాసుదేవ్




శిక్షణకు హాజరైన చేనేత కార్మికులు

8న కేంద్ర బృందం రాక

భువనగిరి టౌన్, న్యూస్‌టుడే: పట్టణంలో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమం అమలును పరిశీలించేందుకు కేంద్ర బృందం ఈనెల 8న పట్టణానికి రానుంది. ప్రజలకు సేవలు మెరుగుపర్చేందుకు, పురపాలకుల పనితీరును మెరుగుపర్చేందుకు కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని చేపడుతుంది. పనితీరు, పరిశీలన, ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా అధికారుల బృందం మార్కులు కేటాయించనుంది. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ర్యాంకును సాధించేందుకు మున్సిపాలిటీ సుమారు రూ. 10లక్షల వ్యయంతో పలు పనులు చేపట్టింది. ప్రధాన కూడళ్లు, రహదారి వెంట డస్ట్ బిన్‌లను ఏర్పాటు చేసింది. చెత్త వాహనాలకు మరమ్మతులు, స్టిక్కరింగ్‌ను ఏర్పాటు చేయించింది. అధికారుల బృందం రెండు రోజుల పాటు పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించే అవకాశం ఉంది. ఇళ్ల నుంచి చెత్త సేకరణ, మరుగుదొడ్ల నిర్మాణాలు, నిర్వాహణ, పాఠశాలలు, ఆస్పత్రుల నిర్వాహణ, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించనున్నారు. మున్సిపాలిటీ అందిస్తున్న సేవలపై ప్రజల అభిప్రాయాలు సేకరించనున్నారు. బృందం పర్యటనను పురస్కరించుకుని మున్సిపల్ అధికారులు అప్రమత్తమై ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

సాగర్ సమాచారం




నాగార్జునసాగర్, న్యూస్‌టుడే

సాగర్ జలాశయ నీటిమట్టం:	541.30 అడుగులు
ఎడమకాల్వ ద్వారా నీటివిడుదల:	7,029 క్యూసెక్కులు
కుడి కాల్వద్వారా నీటి విడుదల:	9,354 క్యూసెక్కులు
ప్రధాన విద్యుత్ కేంద్రం ద్వారా నీటి విడుదల:	నిల్
సాగర్ జలాశయానికి నీటిరాక :	1,154 క్యూసెక్కులు
శ్రీశైలం జలాశయ నీటిమట్టం :	869.80 అడుగులు
శ్రీశైలం జలాశయానికి నీటిరాక :	నిల్
ఎస్ఎల్బీసీ ద్వారా నీటివిడుదల :	2,200 క్యూసెక్కులు
సాగర్ జలాశయం నుంచి పూర్తి నీటి విడుదల:	23,101 క్యూసెక్కులు

కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

భువనగిరి టౌన్, న్యూస్‌టుడే: జిల్లాలో రెండు కందుల కొనగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా యంత్రాంగం నిర్ణయించింది. మరో పది రోజుల్లో కందులు మార్కెట్‌కు అమ్మకానికి రానున్నాయి. గత సంవత్సరం హాకా ఆధ్వర్యంలో భువనగిరి కొత్త మార్కెట్ యార్డులో, ఆలేరు, చౌటుప్పల్‌లోని వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సీజన్‌లో భువనగిరి, ఆలేరుల్లోనే కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వారం రోజుల వ్యవధిలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానున్నాయి. గత సంవత్సరం క్వింటా కందులకు ప్రభుత్వం మద్దతు ధర రూ. 5,050 ఉండగా, ఈసారి మద్దతు ధరను రూ. 5,450కి ప్రభుత్వం పెంచింది. కొనుగోలు కేంద్రాల ఏర్పాటుతో గత సంవత్సరం రైతులకు మద్దతు ధర లభించింది. జిల్లాలోని పలు ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాలైన గజ్వేల్, సిద్దిపేట, జనగాం జిల్లాల కందులు మన జిల్లా మార్కెట్‌కు వచ్చే అవకాశం ఉంది.



సమావేశంలో మాట్లాడుతున్న ఎండీ జహంగీర్

ప్రజా సమస్యల పరిష్కారానికే టీ మాస్

భువనగిరి గంజ్, న్యూస్‌టుడే: భువనగిరి పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో టీమాస్ జనరల్ బాడీ సమావేశం జెట్ట రాములు అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా టీ మాస్ నాయకులు ఎండీ జహంగీర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిన దళితులకు భూ పంపిణీ, రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, ఇంటికో ఉద్యోగం, కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరిస్తామని హామీలు అమలుకు నోచుకోవడంలేదని విమర్శించారు. కార్యక్రమంలో టీ మాస్ ఫోరం జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు బట్టుపల్లి అనూరాధ, దొనకొండ రాములు, దాసరి పాండు, మాయ క్రిష్ణ, రామ్మోహన్, వంగాల సువర్ణ, సంతోష్, తదితరులు పాల్గొన్నారు

బీసీలకు ఉచిత విద్య అందించాలి

భువనగిరి ఆబాది, న్యూస్‌టుడే: ప్రైవేట్ విద్యాసంస్థలలో 25 శాతం పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలనే ప్రభుత్వ ఆదేశాలను వెంటనే అమలు చేసేలా చూడాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మందుల రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.



సమావేశంలో మాట్లాడుతున్న మందుల రవి

ప్రైవేట్ విద్యా సంస్థలలో 25 శాతం పేద విద్యార్థులకు ఉచితవిద్యను అందించాలని చట్టం చేసి పదేళ్లు కావస్తున్నా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగా అమలుకు నోచుకోవటం లేదని విమర్శించారు. బీసీ సంఘం నాయకులు ఏరుగంటి శ్రీనివాస్‌గౌడ్, చంద్రమౌళి, శేఖర్, కృష్ణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండలో ధ్యాన శిక్షణ తరగతులు

వలిగొండ, న్యూస్‌టుడే: ది సైన్స్ ఆఫ్ స్టిల్‌నెస్ సౌజన్యంతో పైళ్ల సత్తిరెడ్డి ఆధ్వర్యంలో వలిగొండలో ఏర్పాటైన మూడు రోజుల ధ్యాన్య శిక్షణ తరగతులను మంగళవారం ప్రారంభించారు. 'రిలాక్స్ అవ్వండి-చైతన్యాన్ని విస్తరించండి' అనే అంశంపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు సత్తిరెడ్డి తెలిపారు. తొలిరోజు శిక్షణ తరగతుల్లో స్థానిక గాయత్రి, పవిత్రాత్మ, ప్రతిభ ఆంగ్ల పాఠశాలలకు చెందిన 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



శిక్షణ తరగతుల్లో పాల్గొన్న విద్యార్థులు

ప్రారంభోత్సవ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశంతోపాటు ఆయా పాఠశాలలకు చెందిన మురళీధర్‌రెడ్డి, భిక్షపతి, సిస్టర్ ఫిలోమినా, సాంబశివుడు, ఆంజనేయులు, శ్వేత పాల్గొన్నారు.

ఇగ్నోలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నల్గొండ విద్యావిభాగం, న్యూస్‌టుడే: నల్గొండ జిల్లా కేంద్రంలోని కాకతీయ డిగ్రీ, పీజీ కళాశాలలోని ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ(ఇగ్నో) స్టడీసెంటర్‌లో డిగ్రీ, పీజీ డిప్లొమా సర్టిఫికెట్ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 31 వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ మహేశ్‌కుమార్ తెలిపారు. మాస్టర్ డిగ్రీలో ఎంఏ(ఇంగ్లిష్), మాస్టర్ సోషల్ వర్క్(ఎంఎస్‌డబ్ల్యూ), బ్యాచిలర్ డిగ్రీలో బ్యాచిలర్ ఆఫ్ సోషల్ వర్క్, బ్యాచ్‌లర్ ఆఫ్ ప్రిపరేటరీ ప్రోగాం కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. సర్టిఫికెట్, డిప్లొమా, పీజీ డిప్లొమా బ్యాచిలర్ డిగ్రీ కోర్సుల్లో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్ ఉందని పేర్కొన్నారు. వివరాలకు డబ్ల్యూ.డబ్ల్యూ.డబ్ల్యూ.ఐజీఎన్ఓయూ.ఏసీ.ఇన్ లేదా 9985245036 చరవాణి సంఖ్యను సంప్రదించాలని కోరారు.

"శ్రీరాంనగర్‌కు చెందిన ఒకరు ఇల్లు కట్టుకోవడానికి పురపాలిక అనుమతికి దరఖాస్తు చేసుకున్నారు. అన్ని పత్రాలు సరిగానే ఉన్నా అనుమతి ఇవ్వకుండా తిప్పుతుండటంతో విసిగిపోయి సిబ్బందికి రూ.పదివేలు ముట్టజెప్పాడు. వెంటనే పది రోజుల్లో పనైపోయింది. అనుమతి తీసుకొని ఇల్లు నిర్మించుకొని ఇంటి నెంబరుకు దరఖాస్తు చేశాడు. అప్పుడూ రూ.మూడు వేలు అమ్యామ్యా ఇచ్చేశారు. అన్ని దస్త్రాలున్నా.. అధికారుల చుట్టూ రోజుల తరబడి తిరగక తప్పలేదని ఆయన 'న్యూస్‌టుడే'తో వాపోయారు."





పురపాలికలో అవినీతి మేట..!

- అన్నీ ఉన్నా అమ్యామ్యా ఇవ్వాల్సిందే
- పుర సిబ్బంది తీరుతో సూర్యాపేట పట్టణవాసులు బెంబేలు
- చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న ఉన్నతాధికారులు

పట్టణానికి చెందిన జనార్దన్ తన బంధువు చనిపోతే పురపాలికలో మరణ ధ్రువీకరణ పత్రం కోసం మీసేవ కేంద్రం పుర అధికారులకు ద్వారా దరఖాస్తు చేశారు. వారం రోజుల్లో ఇస్తామని పురపాలిక ఉద్యోగి వెల్లడించారు. వారం తర్వాత వచ్చి అడిగితే సర్వర్ డౌన్ అయ్యింది.. మరో పది రోజులు పడుతోందని సమాధానమిచ్చాడు. తిరగలేక ఆ సిబ్బందికి రూ.మూడు వందలు ఇస్తే మూడు రోజుల్లో ఇస్తానన్నాడు. అప్పటికీ రాకపోతే పురపాలిక కార్యాలయంకు వచ్చి సిబ్బందితో గొడవకు దిగినా..మరణ ధ్రువీకరణ పత్రం మాత్ర జారీ చేయలేదు.

– భానుపురి, న్యూస్‌టుడే:

పురపాలికలో అవినీతిని కట్టడి చేయడానికి ప్రభుత్వం అంతర్జాల (ఆన్‌లైన్) వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చింది. సూర్యాపేటలోనూ ఇళ్ల అనుమతుల నుంచి పన్నుల చెల్లింపు ఇలా పలు సేవలను అంతర్జాలం ద్వారాని నిర్వహిస్తున్నారు. కానీ, కొందరు అక్రమార్కులు మాత్రం సేవలు ఆన్‌లైన్ చేయాల్సినా.. అమ్యామ్యా మత్తును మాత్రం వీడటం లేదు. కార్యాలయంలో అధికారులను నేరుగా కలువకుండా పౌరసేవా కేంద్రం ద్వారానే దరఖాస్తు చేయాలని ఇటీవల సూర్యాపేటలో పౌరసేవా కేంద్రంను ఏర్పాటు చేశారు. అయినా ఫలితమివ్వడం లేదు.. ఏదైనా దరఖాస్తును పౌరసేవా కేంద్రంలో నమోదు చేసుకుంటే అధికారులతో నేరుగా కలవాల్సిన అవసరం లేకుండా నిర్ణీత వ్యవధిలోగా పూర్తి చేయాలి. కానీ, వచ్చిన దరఖాస్తులు నిబంధనల ప్రకారం లేవంటూ కొందరు అధికారులు లంచాలకు తెరలేపుతున్నారు. ఎంతో కొంత ముట్టచెబితే కానీ, ఏ పని జరగని పరిస్థితి నెలకొంది. ఇళ్ల అనుమతి మంజూరుకు, ఇంటి నెంబరు జారీకి, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాలన్నా ఆమ్యామ్యాలు సమర్పించుకోవాల్సిందేనని, లేదంటే తిరగక తప్పడం లేదని కొందరు బహిరంగంగానే చెబుతుండటంతో అర్జీదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. కొందరు అధికారుల చుట్టూ తిరగలేక కౌన్సిలర్లతో తమ పనులు చేయించుకుంటున్నారు. కొంత మంది సిబ్బంది పర్యవేక్షణ పేరుతో విధులకు డుమ్మా కొడుతున్నా పట్టించుకునే వారే కరవయ్యారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే పట్టణవాసులకు మరిన్ని ఇబ్బందులు తప్పేలా లేవు. రెవెన్యూ విభాగంలో 250, ఇంజినీరింగ్ విభాగంలో 29, పారిశుద్ధ్య విభాగంలో ఆరు, పట్టణ ప్రణాళిక విభాగంలో ఐదు, యూపీఏ విభాగంలో 32 దరఖాస్తులు వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.

ఫిర్యాదు చేస్తే విచారించి చర్యలు తీసుకుంటాం:

ఎన్.శంకర్, పురపాలిక కమిషనర్, సూర్యాపేట

కార్యాలయంలో సిబ్బంది డబ్బులు డిమాండ్ చేస్తున్న



విషయం నా దృష్టికి రాలేదు. ఎవరైనా లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే వెంటనే విచారించి చర్యలు తీసుకుంటాం. పట్టణవాసులు తమ దరఖాస్తులను అంతర్జాలంలో నమోదు చేసి అధికారుల దృష్టికి తీసుకొస్తే నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తారు.

'ఆయనే' కీలకం

కొందరు ఉద్యోగులు పాలకవర్గంతో సఖ్యతగా ఉంటూ సూర్యాపేట పురపాలిక కార్యాలయంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. కార్యాలయంలో ఇతర అధికారులు వారి మాట వినలేదంటే పాలకవర్గంతో చెప్పి వారిని ఇబ్బందులకు గురి చేస్తారు. దీంతో ఉద్యోగులంతా వారంటేనే భయపడుతున్నారు. పురపాలిక ఉద్యోగులకు ఉన్న వాట్సప్ గ్రూపులో ఓ ఉద్యోగే అధికారులకు ఆదేశాలు జారీ చేస్తారని సమాచారం. గుత్తేదారులు పనులు చేయాలన్నా, వారు చేసిన పనులకు బిల్లులు చేయాలన్నా అతనికి వాటా వెళ్లాల్సిందే. ఆయనకు 'ప్రసాదం' అందకుంటే బిల్లులు పక్కకు పడేస్తాడనే విమర్శలు వినిపిస్తున్నాయి. వార్డుల్లో చేపట్టాల్సిన పనులను ఆ వార్డు కౌన్సిలర్‌తో సంబంధం లేకుండా ఆయనే ప్రతిపాదిస్తాడని సమాచారం. పనుల్లో నాణ్యత లోపిస్తే గుత్తేదారులకు, అధికారులకు మధ్య బేరసారాలు కుదుర్చుతాడనే ఆరోపణలున్నాయి. కొందరు ఉద్యోగులు నిబంధనల ప్రకారమే విధులు నిర్వహిస్తున్నా కొందరు పాలకవర్గంతో సఖ్యతగా ఉంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేరు చెప్పడానికి నిరాకరించిన ఓ ఉద్యోగి తన ఆవేదనను వెల్లడించాడు. ఆ ఉద్యోగి ఒప్పంద ప్రాతిపదికన పని చేస్తుండటం గమనార్హం.

ఎంపీపీపై కలెక్టర్‌కు ఫిర్యాదు

భువనగిరి, న్యూస్‌టుడే: భూ ఆక్రమణలకు పాల్పడుతున్న రాజపేట ఎంపీపీ పులి సత్యనారాయణపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ బచ్చన్నపేట మండలం దబగుంటపల్లికి చెందిన రొండ్ల తిరుపతిరెడ్డి అనే వ్యక్తి కలెక్టర్ అనితారామచంద్రన్‌కు మంగళవారం ఫిర్యాదు చేశారు. నెమిల గ్రామంలో తాను కొనుగోలు చేసిన భూమిని ఎంపీపీ కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అందులో నాటిన కంచెను ధ్వంసం చేశారని ఆరోపించారు. చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

కలెక్టర్ అనితారామచంద్రన్‌కు ఫిర్యాదు చేస్తున్న తిరుపతిరెడ్డి



పల్స్‌పోలియోపై శిక్షణ కార్యక్రమం

భువనగిరి, న్యూస్‌టుడే: జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఆరోగ్య సిబ్బంది, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని డీఎంహెచ్‌వో సాంబశివరావు, జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ పరిపూర్ణాచారి అన్నారు. మంగళవారం స్థానిక డీఎంహెచ్‌వో కార్యాలయంలో మండల వైద్యాధికారులు, వైద్య సిబ్బందితో జనవరి 28న నిర్వహించే పల్స్ పోలియోపై సమీక్ష నిర్వహించారు. పీహెచ్‌సీ అధికారులు సమర్పించిన కార్యాచరణపై సమీక్షించి మాట్లాడారు. 0-5ఏళ్ల వయస్సున్న వారిని గుర్తించి ప్రతి ఒక్కరికీ పోలియో చుక్కలు వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా వలస కూలీలు, కార్మికులు నివసించే ప్రాంతాలను గుర్తించి వారి పిల్లలకు పోలియో చుక్కలు వేసే విధంగా చూడాలని సూచించారు. పల్స్‌పోలియోకు సంబంధించి 61,898 మంది పిల్లలను గుర్తించామని వీరికి పోలియోచుక్కలు వేసేందుకు 625 కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 245 హైరిస్క్ ప్రాంతాల్లో 1924 మంది పిల్లలు ఉన్నారన్నారు. వీరందరికీ పోలియో చుక్కలు వేయాలన్నారు. సమావేశంలో హెచ్‌ఈవో షౌకత్‌అలీ, ప్రపంచ ఆరోగ్య సంస్థ సలహాదారు డాక్టర్ పి.ప్రమోద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, పర్యవేక్షకులు పాల్గొన్నారు.



వైద్యాధికారుల సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో సాంబశివరావు, పక్కన ఇమ్యునైజేషన్ అధికారి పరిపూర్ణాచారి

BANK EXAMS

GENERAL AWARENESS

1. PCA framework initiated by RBI to monitor certain performance indicators of the banks. In this context, PCA stands for ....
1) Prompt Corrective Action
2) Punitive Corrective Action
3) Punish Corrective Action
4) Punctual Corrective Action
5) Preference Coercive Action

2. Prompt Corrective Action is triggered by RBI when banks breach certain regulatory requirements like CRAR , ROA and NPA. In this context, CRAR, ROA and NPA stand for ....
1) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
2) Capital to Risk (Weighted) Assets Ratio, Rotation On Assets and Non-Performing Assets
3) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Notable-Performing Assets
4) Capital to Random (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
5) Capital to Risk (Weighted) Assets Ratio, Ruin Of Assets and Non-Performing Assets

3. On 20th December 2017, RBI puts Bank of India under Prompt Corrective Action. Who is the present MD & CEO of Bank of India?
1) Rajanish Kumar
2) Usha Ananthasubramanian
3) Aditya Puri 4) M.K.Sharma
5) Dinabandhu Mohapatra

4. The Non-Executive Chairman of Bank of India is ....
1) Ravi Venkatesan 2) Ashwani Kumar
3) T.C. Venkat Subramanian
4) T C A Ranganathan 5) G. Padmanabhan

5. Which among the following bank so far not cover under Prompt Corrective Action by 20th December 2017?
1) IDBI 2) UCO bank
3) State Bank of India 4) Dena Bank
5) Central Bank of India

6. On 22 December 2017, Loksabha was informed by Shiv Pratap Shukla that 'the amount lost on account of frauds during 2016-17 was Rs 16,789 crore' in banks and select financial institutions. In this context, who is Shiv Pratap Shukla?
1) Chairman , SEBI
2) Chairman,Economic Advisory Council to the Prime Minister
3) Finance Secretary
4) Deputy Governor, RBI
5) Union Minister of State for Finance

7. By the end of September 2017, as government informed Loksabha, the Gross Non-performing Assets (NPAs) of banks crossed ....
1) Rs 6.50 lakh crore 2) Rs 8.50 lakh crore
3) Rs 9.50 lakh crore 4) Rs 5.50 lakh crore
5) Rs 10.50 lakh crore

8. HDFC Bank's Artificial Intelligence (AI)-based chatbot is ....
1) Inka 2) Laxmi100 3) Eva
4) Trail 5) GoogBot

9. Shashi Arora stepped down as the CEO and Managing Director of .... after controversy over Aadhaar e-KYC
1) India Post Payment Bank
2) Vodafone M-Pesa 3) FINO PayTech
4) Airtel Payments Bank
5) Paytm Payment Bank

10. CCEA (Cabinet Committee on Economic Affairs) SCBTS scheme of Rs.1300 crore for Capacity Building in ....
1) Leather Sector
2) Information Technology
3) Textile Sector 4) Jute Industry
5) Coal Sector

11. Cabinet Committee of Economic Affairs (CCEA) headed by ....
1) Finance Minister 2) Governor, RBI
3) Prime minister of India
4) Minister of State for Finance
5) Minister of Corporate Affairs

12. SEBI raised the investment limit for FPIs in central government securities. The term FPI stands for ....
1) First Portfolio Investors
2) Front Portfolio Investors
3) Foreign Position Investors
4) Foreign Portfolio Investors
5) Folio Portfolio Investors

13. World Bank committed $125 million loan to India for the STRIVE scheme. STRIVE stands for ....
1) Skills Suggestion for Industrial Value Enhancement
2) Skills Strengthening for Industrial Vote Enhancement
3) Skills Strengthening for Industrial Value Enhancement
4) Skills Strengthening for Initiation Value Enhancement
5) Skills Store for Industrial Value Enhancement

14. Which Bank announced signing MOU with Sahaj e-Village for extending its banking service in remote areas through Business Correspondent Agent (BC) model?
1) Karnataka Bank
2) Kotak Mahindra Bank
3) AU Small Finance Bank
4) Bank of Baroda
5) Equitas Small Finance Bank

15. RBI imposed a penalty of Rs 5 crore on .... for non-compliance with its directions on 'Cheque Purchase or Discounting, Bill Discounting, and KYC' norms on 12th December 2017?
1) SBI 2) Union Bank of India
3) Syndicate Bank 4) Bank of India
5) Kotak Mahindra Bank

16. HDFC Realty and HDFC Developers acquired by .... for Rs.357 crore
1) UBER 2) Paytm 3) Quikr
4) OLA 5) Amazon

17. Finance Minister on 7 December 2017 said that FDRI Bill protects the rights of depositors of the banks. In this context, FRDI Bill stands for ....
1) Financial Resolution and Deposit Insurance Bill
2) Financial Revolution and Deposit Insurance Bill
3) Financial Resolution and Deposit Investigation Bill
4) Fund Resolution and Deposit Insurance Bill
5) Financial Reduction and Deposit Insurance Bill

18. Bhavantar Bhugtan Yojana (Price deficit financing scheme) launched by which state?
1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Bihar 4) Arunachal Pradesh 5) Goa

19. In Bhavantar Bhugtan Yojana, Madhya Pradesh government would pay the farmers the difference between modal rate (the average prices in major mandis) and the MSP for the kharif crops if the latter prices could not be fetched by them. In this context, MSP stands for ....
1) Minimum Slow Price
2) Model Support Price
3) Minimum Standard Price
4) Minimum Support Price
5) Maximum Support Price

20. National Investment and Infrastructure Fund (NIIF) inks pact worth .... with Abu Dhabi Investment Authority
1) $2 billion 2) $1.5 billion 3) $3 billion
4) $1 billion 5) $1 million

21. NIIF is a fund created by the Government of India for enhancing infrastructure financing in the country. Present CEO of NIIF is.......?
1) Rajiv Dhar 2) Srinivas Jain
3) Subramanayam Amara 4) Sujoy Bose
5) Saurabh Jain

22. USA central bank raised the bench mark interest rate to 1.25 % - 1.5 % recently. Present chair person of the US Federal Reserve is.......
1) Janet Yellen 2) Jim-Yong-Kim
3) Christine Lagarde 4) Suma Chakrabarti
5) Werner Hoyer

23. The deadline for linking Aadhaar with financial investments/ instruments extended till ....
1) March 1, 2018 2) January 31, 2018
3) December 31, 2018 4) April 30, 2018
5) March 31, 2018

24. Which among the following became the first-ever broking arm of a bank to take membership of a commodity exchange by registering itself with NCDEX on 4 December 2017?
1) HDFC Securities
2) Kotak Mahindra Securities
3) Axis Securities 4) ICICI Securities
5) SBI Securities

25. National Commodity & Derivatives Exchange Limited (NCDEX) is an online multi commodity exchange. It was incorporated in ....
1) 2000 2) 1999 3) 2010 4) 2003 5) 2012

26. Where is the headquarters of NCDEX?
1) Delhi 2) Pune 3) Mumbai
4) Kolkata 5) Hyderabad

27. Present CEO of NCDEX is ....
1) Samir Shah 2) Sujay Bose
3) T.S.Vijayan 4) Santosh Kumar Gangwar
5) Arun Jaitley

28. Punch line of NCDEX is ....
1) Pragati Ka Solid Exchange
2) Experience The New
3) The edge is Efficiency
4) Stock of the Nation
5) Reap The Opportunity

29. Government of India engaged which bank to enable online payments at 470 mandis integrated with national portal of electronic National Agriculture Market (e-NAM)?
1) HDFC bank 2) ICICI bank
3) United bank of India 4) Yes bank
5) Bank of Baroda

30. World Bank and .... releases the Financial Sector Assessment (FSA) and Financial System Stability Assessment (FSSA) respectively.
1) AIIB 2) ADB 3) IMF
4) NDB 5) US Federal Bank

31. Union Government on 30 October 2017 set up Alternative Mechanism panel, to consider and oversee mergers among the country's 21 state-run banks. The panel headed by ....
1) Arun Jaitley 2) Urjith Patel
3) P. Radhakrishnan 4) Shiv Pratap Shukla
5) Rajiv Shukla

32. Which committee in 1991 recommended that the actual numbers of public sector banks need to be reduced?
1) Y.V.Reddy 2) Raja Challiah
3) M. Narasimham 4) Bimal Jalan
5) Manmohan Singh

33. In 2014, which committee suggested that government either merge or privatize state-owned banks?
1) Chidambaram 2) Rangarajan
3) Usha Thorat 4) P.J.Nayak
5) Syamala Gopinath

34. Which Bank merged with Kotak Mahindra Bank in 2014?
1) ICICI Bank 2) Axis Bank
3) ING Vysya 4) Indus Ind Bank
5) Karnataka Bank Limited

35. In 2010, which Associate of SBI merged with SBI?
1) State Bank of Hyderabad
2) State Bank of Mysore
3) State Bank of Patiala
4) State Bank of Indore
5) State Bank of Bikaner and Jaipur

36. State Bank of Saurashtra merged with which Bank in 2008?
1) Bank of Baroda 2) Bank of Saurashtra
3) ICICI Bank 4) SBI
5) Union Bank of India

37. RBI has discretionary powers to approve the voluntary amalgamation of two banking companies under the provisions of .... of the Banking Regulation Act, 1949.
1) Section 32A 2) Section 14A
3) Section 44A 4) Section 34A
5) Section 4A

★ Bank of Madhura Limited merged with .... A: 2
1) HDFC bank 2) ICICI
3) Andhra Bank 4) Bank of Baroda 5) Axis Bank

★ Which bank merged with Oriental Bank of Commerce in 2004? A: 3
1) Bank of Calcutta 2) Bank of Rajasthan
3) Global Trust Bank Limited 4) Bank of Upper Shimla
5) Bank of Maharashtra

ప్రతిభ

Present CEO of NCDEX is ...?



Writer:
Veeraswamy. A
Subject Expert

Answers

1-1	11-3	21-4	31-1
2-1	12-4	22-1	32-3
3-5	13-3	23-5	33-4
4-5	14-3	24-3	34-3
5-3	15-3	25-4	35-4
6-5	16-3	26-3	36-4
7-2	17-1	27-1	37-3
8-3	18-2	28-1	
9-4	19-4	29-2	
10-3	20-4	30-3	

టీఆర్‌టీ-2017

ENGLISH METHODOLOGY

ప్రతిభ

Teaching is a continuous process. In the process of teaching and learning careful selection of a method or approach is significant. A good teacher always in search of a good method or approach for his/her successful teaching. In fact the selection of a right method or approach paves the way for efficient learning.

Oral fluency is the hall mark of...?



Writer:
Sk. Rahamatulla
Subject Expert

METHODS OF TEACHING ENGLISH APPROACHES, METHODS AND TECHNIQUES

'A language teaching method is a single set of procedures which teachers are to follow in the class room. Methods are usually based on a set of beliefs about the nature of language and learning.'

- DAVID NUNAN (2003)

There are variety of terms which are sometimes used interchangeably in the same sense. Method, approach and technique are the terms that have created a lot of confusion in the minds of teachers of language. It is worthwhile to define these terms before the discussion of different methods, approaches and techniques can be taken up.

DIRECT METHOD

'A language could best be taught By using it actively in the class room' -Franke

METHOD

1. An overall procedure for an orderly presentation of language material.
2. Concerned with 'How to teach'?
3. Involves selection, grading, presentation and repetition of instructional material.

Eg: GT Method, Direct Method, Bilingual Method.

APPROACH

1. Refers to the nature of language.
2. It is axiomatic
3. Needs no support to justify its effectiveness.
4. States a point of view or philosophy or an assumption.

Eg: Structural Approach, Communicative Approach

TECHNIQUE

1. Refers to a class room device, a trick or strategy to achieve the objective of teaching.
2. It is implementational.

Eg: Using flash cards, Using substitution tables, Language games etc

METHODS OF TEACHING ENGLISH

GT- METHOD

★ This method was mainly advocated by the German scholars Johann Seidenstucker, Karl Plotz, HS OllenDorf and Johann Meidienger
★ Grammar is believed to be the starting point of instruction

Characteristic features:

★ Also known as Classical method/ Prussian method (USA).
★ Foreign phraseology can be learnt through translation.
★ Word-for word translation is the focus.
★ Vocabulary is taught through bilingual list.
★ Grammar is taught deductively (Rules first-Examples next).
★ Structures of English are learnt by comparing and contrasting with that of mother tongue.
★ Priority is given to accuracy and completeness of sentences.

Advantages:

★ Establishes a bond between foreign phraseology (new ideas) and mother tongue (old ideas). Proceeds from known to unknown.
★ Not required by the teacher to use sophisticated or extensive A.V.Aids.
★ Rapid expansion of vocabulary is possible.

Limitations:

✪ Literal translation (word for word translation) ruins the sense and sometimes becomes ridiculous.
✪ Natural order of language learning (LSRW) is not followed. The teacher takes up reading first followed by writing.
✪ No scope for the students to learn English quickly, the mother tongue influence becomes the hurdle.
✪ Oral practice is neglected.

Characteristic features:

★ Establishes a direct bond between word, idea and experience.
★ Translation in every form is banished from the class room.
★ Attaing oral fluency (speech training) is the prime focus.
★ Vocabulary is taught by means of objects/ natural context.
★ Grammar is taught inductively (Examples first Rules-next)
★ Unit of teaching is a sentence.
★ Extensive use of AV aids.

Advantages:

★ Makes the pupils think in English.
★ Cramming of words is discouraged (memorisation).
★ An English atmosphere is created in the class room.

Limitations:

✪ Concentrates on oral aspect of language learning and ignores reading and writing.
✪ Laborious method as it needs lot of preparation by the teacher.
✪ Complete banishment of use of M.T is not possible.
✪ According to Thomson & Wyatt we cannot for bid the child to think in his mother tongue.
✪ Expensive method as it needs lot of AV Aids.

Bilingual method

★ Invented by Professor C.J. Dodson of Wales University.
★ Mother tongue is used to activate the target language by the teacher.
★ A mid way approach between GT- Method and Direct Method.

Characteristic Features:

★ Mother tongue equivalents of English words are told to the class.
★ Rules of grammar are not taught separately.
★ Word for word translation is not done by the teacher. When the meaning of a word is difficult to explain it is translated into mother tongue.
★ The use of mother tongue is made only at the initial stages. This practice is dropped as soon as students develop sufficient vocabulary of foreign language.
★ Sentence is the unit of teaching.

Advantages:

★ Less expensive than direct method.
★ Not necessary to use costly aids.
★ Easy for the language teacher to deal with a heterogeneous class.

Limitations:

✪ Careless handling of this method would end up as GT method.
✪ May be suitable for adult learners.
✪ Students are likely to develop an undesirable habit of language mix ups that may last long.

Dr. West's New Method

'Learning to read a language is by far The shortest road to speak and write it.'

- Dr.West

★ This method is also known as Reading method or Text Book method.
★ Dr. M.P.West, the former Director of Education and Principal of Training College in Bengal in Pre Independent India was the propounder of this method.
★ Dr.West says 'the bilingual child does not so much need to speak his second language (English) but rather to read it.'

Characteristic features:

★ A revolt against Direct method.
★ As there are more chances of hearing in correct English for the Indian students, this method therefore envisages emphasis on 'Reading skills'.
★ It gives due importance to Text Books and Readers.
★ Permits the use of mother tongue wherever necessary.
★ Dr.West laid emphasis on silent Reading.

Advantages:

★ Reading helps to make the writing easy.
★ It helps to increase the vocabulary of the students.
★ This method is economical in terms of time and money.

Limitations:

✪ Dr.West's notion that ability to read should be developed before developing the ability to speak does not seem sound because reading has some inner speech in it.
✪ Emphasis on reading rather than speech is against the Psychological principle that we always learn a new language by first speaking it.

TOTAL PHYSICAL RESPONSE

★ Total Physical Response is established by James Asher, an experimental Psychologist.
★ Listening comprehension plays a vital role in language learning.

Characteristic features:

★ Learners learn by doing things.
★ Imperative drills (command) make the learners to acquire the language.
★ This method believes in the fact that children develop Listening competence before they gain speech and expression.
★ This method believes in the Psychological principle advocated by Jean Piaget who holds that child acquires language through motor movement.
★ Grammar is taught inductively.

Advantages:

★ Practice in the target language makes young children speak. Adhering to instructions (following commands) paves the way to acquire the target language.
★ Learning is made permanent as it is experienced.
★ It is more enjoyable and less stressful.

Limitations:

✪ The whole of language cannot be taught through commands.
✪ It is difficult to teach Reading and writing skills through TPR.

MODEL QUESTIONS

1. Oral fluency is the hall mark of ....
1) GT method 2) Direct method
3) Bilingual method 4) Dr.West's method

2. 'Imperative drills in the class room'- is the chief tenet of ....
1) Direct method 2) Reading method
3) Prussian method 4) TPR

3. The learners cannot be confident in speech in the target language when the teacher seeks to adopt ....
1) GT method 2) Direct method
3) TPR 4) Bilingual method

4. To make students speak and write fluently and accurately in the target language is the basic idea of ....
1) Bilingual method 2) Direct method
3) GT method 4) Reading method

5. A reaction to GT method is ....
1) TPR 2) Bilingual method
3) Prussian method 4) Direct method

6. 'Learning to read a language is by far the shortest road to speak and write' applies to ....
1) Dr.West's New method 2) TPR
3) Direct method 4) GT method

7. The restricted use of M.T by the teacher is the principle of ....
1) GT method 2) Prussian method
3) Bilingual method 4) Reading method

8. Use of bilingual lists to teach vocabulary prevails in ....
1) Reform method
2) Prussian method
3) Text Book Method
4) Total Physical method

Answers

1-2 2-4 3-1 4-2 5-4 6-1 7-3 8-2

హాయ్! బుజ్జీ!!



అనగనగా ఓ ఊరుంది...
అక్కడంతా
బోలెడు వజ్రాలు....
ఎన్నంటే
టన్నులకు టన్నులు...
ఏ గోడ చూసినా వజ్రాలే...
ఏ గుంజ చూసినా అవే...
అయితే వాటిని
ఎవ్వరూ తియ్యరు...
అస్సలు పట్టించుకోరు...
ఎందుకో? ఏంటో?

తళుకుల్ బెళుకుల్... ఊరంతా వజ్రాల్!



ఎక్కడైనా వజ్రాలు దొరుకుతాయంటే అంతా వెళ్లి గబగబా ఏరేసుకుందాం అనుకుంటాం. అయితే ఓ చిన్న టౌనుంది. ఎక్కడంటే జర్మనీలో. చూస్తే మామూలు టౌనుల్లానే ఉంటుంది ఇదీనూ. ఇక్కడ బోలెడన్ని వజ్రాలుంటాయి. ఎన్నంటే ఏకంగా 72,000 టన్నుల వరకూనట. అయినా చిత్రంగా వాటిని ఎవ్వరూ పట్టించుకోరు.

- ఈ ఊరి పేరు నోర్డ్‌లింగన్. వజ్రాల్ని పొదుముకున్న టౌనని దీన్ని పిలుస్తారు. ఇక్కడుండే గోడలు, దుమ్ము... ఇలా అన్ని చోట్లా వజ్రాలు నిక్షిప్తమై ఉంటాయి. కావాలని ఎవరూ వీటినిలా నిక్షిప్తం చెయ్యలేదు.
- తొమ్మిదో శతాబ్దానికి ముందు నుంచే ఇక్కడ నివాసాలు ఉన్నాయి. అయితే అందుకు పూర్వం ఇక్కడ ఒక అగ్నిపర్వత బిలం ఉండేది. 15 మిలియన్ సంవత్సరాల క్రితం ఇక్కడో గ్రహ శకలం వచ్చి భూమిని బోలెడు ఒత్తిడితో ఢీకొంది.
- దీంతో అక్కడ రసాయన సమ్మేళనాలు జరిగి చాలానే ఖనిజాలు పుట్టాయి. వీటిల్లో వజ్రాలూ ఉన్నాయి. అయితే అవి మైక్రోస్కోప్‌లో పెట్టి చూస్తే గాని కనిపించనంత బుల్లి బుల్లి రేణువుల్లా ఉంటాయి. ఇక్కడి దుమ్ముల్లో కలిసిపోయి ఉంటాయి.
- కనీసం కంటికి కనిపిస్తే వాటిని మనం ఆభరణాల్లోనో, మరో విధంగానో వాడుకుంటాం. కానీ రేణువుల్లా కంటికి కనిపించకుండా ఉండే వాటిని ఏం చేసుకుంటాం. అందుకే వాటికి మార్కెట్ విలువా అంతంత మాత్రమే.
- అందుకే వీటిని ఇక్కడ ఎవ్వరూ పట్టించుకోరన్నమాట. అయితే రెండో ప్రపంచ యుద్ధం సమయంలో జర్మనీలో భీకర వాతావరణం ఉండేది. ఎప్పుడూ యుద్ధాలు జరుగుతుండేవి. ఈ ఊరిని రక్షించుకునేందుకు ఇక్కడి వారు ఆ పక్క పక్కన దొరికే ఇసుక, మట్టిని ఉపయోగించి గోడలు కట్టుకున్నారు. దానితోనే ఇక్కడ కొన్ని ఇళ్లు కూడా కట్టుకున్నారు.
- సూర్యరశ్మి ఎప్పుడైనా ఏటవాలుగా ఆ గోడలపై పడితే వజ్రాలు ధగధగమని మెరుస్తూ మనకు కనిపిస్తాయి తప్ప ఒట్టిగా అయితే అవి కనే కనిపించవు.
- ఇక్కడి అగ్ని పర్వత బిలం దాదాపుగా 25 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉండేదట. దీంతో ఆ చోటంతా ఇలా చిన్న రేణువుల్లాంటి వజ్రాలు నిక్షిప్తమయ్యాయట.
- ఈ వివరాలన్నీ తెలిపేలా ఇక్కడ ఒక మ్యూజియం కూడా ఉంది. పేరు రైస్ క్రేటర్ మ్యూజియం. ఆ అగ్ని పర్వతం పేరు మీదే దీనికీ పేరు పెట్టారు.
- దీంతో ఈ చిత్రమైన ఊరుని, మ్యూజియంని చూడటానికి ఇక్కడికి ఏటా బోలెడు మంది పర్యాటకులు వస్తుంటారు. తమాషాగా ఉన్న ఈ వివరాలన్నీ వినడానికైతే భలేగా ఉన్నాయి కదూ!

> వజ్రాలు చిన్న చిన్న రాళ్లలా కాకుండా ఇలా రేణువుల్లా ఎందుకు మారిపోయాయబ్బా? అని ఎవ్వరికైనా సందేహం కలుగుతుంది కదూ! అంతకు ముందు ఇక్కడ గ్రహశకలం పడటం వల్ల పుట్టిన ఒత్తిడికే ఇవిలా రేణువుల్లా మారిపోయాయని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి.

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Bomb - బామ్
Climb - క్లైమ్

ఆణిముత్యం

శక్తి అనేది డబ్బులో లేదు, మంచితనం, పవిత్రతల్లో ఉంటుంది
- స్వామి వివేకానంద

చిటపట చినుకులు!

కథ

పిల్లగాలి తెమ్మెరొకటి రాలడానికి సిద్ధంగా ఉన్న వాన చినుకుతో కబుర్లకు దిగింది. మబ్బులోని ఆ చినుకు దిగాలుగా ఉంది. కారణమడిగిన గాలితో 'ఎక్కడ రాలతానో, నా బతుకేంకానుందో' అంది దిగులుగా. 'చక్కగా మట్టిలోనో, చెరువులోనో పడతావంతేగా' అంది గాలి.

'అంటే పురుగులు, క్రిములు ఉండే మట్టిలోకో, నాచు నిండిన చెరువులోకో పడి పతనం కావాలా నేను?' అంది చినుకు ఏడుపు ముఖంతో.

'పోనీ ఏ వేడి పదార్థంపైనో పడి ఆవిరవుదువుగానీలే' అంది గాలి ఓదార్పుగా. 'అంటే పుట్టి క్షణం గడవకముందే బతుకు కడతేరిపోతుందా?' అంది చినుకు గాభరాగా.



'ఏమో! ముత్యపు చిప్పలో పడే అదృష్టం పొందుతావేమో దిగులెందుకు' అంది గాలి.

'అంటే నింగిలో స్వేచ్ఛగా విహరించిన నన్ను చిప్పలోను, తర్వాత నగలో పొదిగి బంధీగా పడి ఉండమనా?' అంది చినుకు ఉక్రోషంగా. దాని దిగులును పోగొట్టే ఆఖరి ప్రయత్నంగా గాలి 'పోనీ తళతళమంటూ స్వచ్ఛంగా తామరాకు మీద నిల్చుందువులే' అంది.

'ఛీ.. నిలిచి ఉన్న ఆకునైనా తాకలేని బతుకూ ఓ బతుకేనా?' అంది చినుకు చీదరింపుగా.

సంతోషమే లేని ఆ చినుకు ధోరణికి గాలి నిట్టూర్చింది. పక్కకు చూసింది. ఎంతో కుతూహలంతో నేలను తాకాలని తహతహలాడుతోంది ఓ చినుకు. దాని ముఖమంతా ఉత్సాహం పరుచుకుని ఉంది. ఆశ్చర్యంతో దాన్ని పలకరించింది గాలి.

'నీకు మట్టిలో కలిసిపోతానని భయం లేదా?' అడిగింది.

'ఎందుకూ! అప్పుడు నేను మట్టిలో ఖనిజ లవణాల్ని కరిగించుకుంటాను. చెట్లు నన్ను పీల్చుకోగానే వాటిని అందించగలను. ఎంత మంచి అవకాశం' అంది చినుకు కులాసాగా.

'మరి ఏ వేడి వస్తువుపైనో పడి వెంటనే ఆవిరైపోతే' అంది గాలి.

'మరీ మంచిది. మళ్లీ నింగిలోకి ప్రయాణం. మబ్బు తునకలో భాగంగా స్వేచ్ఛా విహారం' అంది చినుకు తేలిగ్గా.

'ముత్యపు చిప్పలో పడి ముత్యమైపోతావేమో, నింగికెగిరే అవకాశం లేకుండా' అంది గాలి జాలిగా.

'ఆహా! ఎంత భాగ్యం. అప్పుడే కదా. జన్మకు సార్థకత. శాశ్వతత్వం' అంది చినుకు మురిసిపోతూ.

'తామరాకుపై నిలుస్తావనిపిస్తోంది నాకు' అంది గాలి చివరిగా.


'ఎంత చల్లని మాట చెప్పావ్. స్వచ్ఛతను కోల్పోని సంతోషపు బతుకు అప్పుడు' అంది చినుకు చలాకీగా.

ఆ ఆలోచనా ధోరణికి ముగ్ధురాలైంది గాలి. 'ఒకే మబ్బులో పుట్టిన రెండు చినుకులకీ ఎంత తేడా ఉంది? ఆనందమో, విచారమో... మన బతుకు తీరు తేల్చేది మన ఆలోచన విధానమే కదా' అనుకుంది గాలి.

- గుడిపూడి రాధికారాణి


నీడేది?

మొదటి బొమ్మ నీడను పట్టుకోండి



సబ్జెక్ట్ ల్యాబ్ గణితం

బొమ్మలు, అంకెలు, గుర్తుల్ని బట్టి లెక్క చేయగలరా?



కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?

స్కూల్ సవాల్

1. కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?
2. ప్రపంచంలో అతి పెద్ద ఎడారి?
3. డైనమోని కనిపెట్టిందెవరు?



- డీఎస్ రాజేష్, పదో తరగతి, ఎస్‌కేఆర్ఐఎమ్ స్కూల్, గోరంట్ల, అనంతపురం జిల్లా

జవాబులు: స్కూల్ సవాల్: 1. జాన్ లోగీ బైర్డ్ 2. సహారా ఎడారి 3. మైఖేల్ ఫారడే నీడేది: 2 సబ్జెక్ట్ ల్యాబ్- గణితం: 22 (నీలం గ్లాసు-8, పసుపు గ్లాసు-20, ఎర్ర గ్లాసు-10)


సమావేశంలో మాట్లాడుతున్న భాజపా జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యామ్‌సుందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు, జిల్లా ఇన్‌ఛార్జి నరేందర్‌రావు

ఆందోళనలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయాలి: భాజపా

భువనగిరి, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలపై ఆందోళనలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయాలని భాజపా జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యామ్‌సుందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా ముఖ్యుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. జనవరి నెలలో ప్రధాన సమస్యలను గుర్తించి ధర్నాలు, ఆందోళనల కార్యాచరణ రూపొందించాలని సూచించారు. అదే విధంగా సంస్థాగత నిర్మాణ కార్యక్రమాలు నెలరోజుల్లో పూర్తిచేయాలని కోరారు. వివిధ మండల మోర్చా కమిటీలను పూర్తిస్థాయిలో నియమించాలని, పోలింగ్ కేంద్రాల కమిటీల నియామకాలను పూర్తిచేయాలన్నారు. అన్ని మండలాల్లో శక్తి కేంద్రాల సమావేశాలు ఏర్పాటు చేసి భవిష్యత్తు కార్యాచరణను రూపొందించి పంపాలని మండలశాఖ అధ్యక్షులను కోరారు. సమావేశంలో పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి నరేందర్‌రావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వేముల అశోక్, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతంశెట్టి రవీందర్, దూడల బిక్షం, దోనూరి వీరారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు నర్ల నర్సింగరావు, పడమటి జగన్ మోహన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చందా మహేందర్‌గుప్తా, నాయకులు అంజనేయులు, ఉపేందర్ పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఏ నక్షత్రంవారు ఏయే వ్యాపారాలు చేస్తే లాభదాయకం...?, మానసిక ప్రశాంతతకు వాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆదిత్య 369 (బాలకృష్ణ, మోహిని).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': మసాలా వంటలు 'చింతకాయ చికెన్', 'గ్రీన్ మసాలా ఫిష్', కారం కారంగా "పొటాటో ఎగ్‌ఆమ్లెట్', చెఫ్స్ స్పెషల్ 'ఆవకాయ మటన్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 కిర్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి 07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 అల్లరే అల్లరి
08:30 సరదాగా కాసేపు
09:00 పటాస్
10:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు
10:15 పిట్టగోడ
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్2 (ఉ. 6:00, రా. 11:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 6:00, రా. 10:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 6:30, రా. 10:00)
★ అమృతం: సూపర్ ఎగ్స్ (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 8:30)
★ కౌంట్ యువర్ కేలరీస్ (మ. 1:30)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (ఉ. 9:30)
★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు ఆడుకునే బొమ్మలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు (మ. 2:00, రా. 7:00)
★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (ఉ. 10:00)
★ సుఖజీవనం (మ. 2:30, రా. 9:30)
★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్ళో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (ఉ. 10:30)
★ ఆరోగ్యమస్తు: 1. చెడు అలవాట్లు - కీళ్ల నొప్పులు, 2. నొప్పి నివారణ మాత్రలు - వాస్తవాలు, 3. చెవిలో శబ్దాలు (మ. 3:00, రా. 9:00)
★ డా. ఈటీవీ: మధుమేహం (ఉ. 11:00)
★ డా. ఈటీవీ: ENT (ఉ. 11:15)
★ డా. ఈటీవీ: క్యాన్సర్ కేర్ (మ. 3:30, రా. 7:30)
★ డా. ఈటీవీ: దంత సంరక్షణ (మ. 3:45, రా. 7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: గృహప్రవేశం (మోహన్‌బాబు, జయసుధ) 10-00: మార్నింగ్ షో: విచిత్ర వివాహం (గుమ్మడి, భానుమతి) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: రాజేంద్రుడు–గజేంద్రుడు (రాజేంద్రప్రసాద్, సౌందర్య) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: మొగుడుగారు (వినోద్‌కుమార్, రోజా) రాత్రి: 7-00: ఫస్ట్ షో: అదృష్టవంతులు (ఏఎన్నార్, జయలలిత) 10-00: సెకండ్ షో: మంచుపల్లకీ (చిరంజీవి, సుహాసిని).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్ప్రౌట్స్ చపాతీ ఛాట్ & గోధుమగడ్డి పుట్టగొడుగుల ఉప్మా, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎర్రియప్ప, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - రాగి అండ్ ఓట్స్ ఇడ్లీ, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - అల్లం స్మూతీ, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - ఉసిరి కొబ్బరికాయ అన్నం & గుమ్మడికాయ దప్పలం, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మసాలా ఎనగ్రై, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - టూటీ ఫ్రూటీ కేక్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - వెజిటబుల్ జ్యూస్ పిప్పి తో రోటి, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - వేరుశెనగ బఠానీల ఛాట్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - కొలంబి పాపిటో టెట్రాలో & శాలి బోటి, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) పచ్చి కందుల చికెన్ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - చాకొ చిప్ కుకీస్ & పొటాటో స్ట్రిప్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మిర్చి మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - మసాలా బఠానీ, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - స్ట్రాబెర్రీ జెల్లీ & స్పైసీ మింట్ యోగర్ట్, మ.3.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా మూర్గ్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, గొల్లపూడి, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం 03-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, కామారెడ్డి, కామారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీసంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 03-01-2018

SVBC: **ఉదయం:** 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయె - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 శ్రీకృష్ణ ఆలయదర్శిని, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం (ప్రణయకాల ఉత్సవం - తిరుమల), 05-00 లైవ్ ప్రణయకాల ఉత్సవం - తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - ప్రసన్న సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీలలితాసహస్రం, 06-30 హనుమాన్‌చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీకనకధారస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతి స్వరూపా అయ్యప్ప, 09-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 4-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 హనుమాన్‌చాలీసా, 6-00 శ్రీలలితాసహస్రం, 7-00 భక్తివిశేషాలు, 7-30 అమృతకలశం, 8-00 అయ్యప్ప పడిపూజ, 08-30 శ్రీమద్భగవద్గీత, 9-00 దుర్గాసప్తశతి, 9-30 మహాభారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11-00 గోదామృతం.

ZEE తెలుగు: **ఉదయం:** 07-00 టెలీషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: సైనికుడు, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌సెలబ్రిటి ఛాలెంజ్ ఇంటర్‌నేషనల్ రీరన్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్),11-00 రారండోయ్ వేడుకచేద్దాం (రిపీట్).

మా: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కోడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: అతడు, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 దసర వచ్చిందయ్య (రిపీట్).

GEMINI: **ఉదయం:** 06-00 టెలీషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: పెళ్లిచేసుకుందాం, 11-30 నాగిని 2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: ఆర్య, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జైజై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక- డబుల్ డోస్, 10-30 సినిమా: నేనున్నాను.

HBO: ఉదయం: 06-00 మ్యూనిక్, 08-47 ది ఎకౌంటెంట్, 11-00 ట్రాన్స్‌ఫార్మర్స్: డార్క్ ఆఫ్ ది మూన్, మధ్యాహ్నం: 01-47 టవర్ ఆఫ్ డెత్, 03-25 బీతోవెన్, **సాయంత్రం:** 05-01 ఐరన్ మ్యాన్, **రాత్రి:** 07-12 ది టుక్సెడో.

సమస్యాత్మక భూముల్లో వరి సాగు



రబీ సీజన్‌లో బావులు, బోర్ల కింద సాగుచేసే వరిపైరు చౌడు ఉన్న భూముల్లో సరిగా నిలదొక్కుకోలేక ఎర్రబడి ఎదుగుదల లోపిస్తుంది. ఇలాంటి భూముల్లో వరి నాటుకు ముందు సరైన మెలకువలు పాటిస్తే సమస్యను అధిగమించి మంచి దిగుబడులు పొందవచ్చని కేవీకే శాస్త్రవేత్త టి.యాదగిరిరెడ్డి సూచించారు.

మెలకువలు: ఈ భూముల్లో నీరు ఇంకే స్వభావం తక్కువ కాబట్టి పొలం చుట్టూ మురుగునీరు వెళ్లడానికి కాల్వలు ఏర్పాటు చేసుకోవాలి. మట్టిపరీక్ష చేయించి అవసరం మేరకు జిప్సం వాడాలి. సున్నం పాలు ఎక్కువగా ఉంటే గంధకం వేసుకోవాలి. పచ్చిరొట్ట పైర్లు వేసి పూత సమయంలో నేలలో కలియదున్నాలి. రబీలో అవకాశం లేని చోట కంపోస్టు ఎరువులు వేసుకోవాలి. లేదా పశువుల ఎరువు ఉంటే ఎక్కువగా వేసుకోవచ్చు. భూమిని ఎక్కువగా దమ్ము చేయకూడదు. ఎక్కువ సార్లు దమ్ముచేస్తే పొలం బుడగెత్తి మొక్కలు సరిగా నిలదొక్కుకోలేవు. ముదురు నారు నాటుకోవాలి. దగ్గర దగ్గరగా నాటుకోవాలి. కుదురుకు కనీసం 4 మొక్కలు నాటుకోవాలి. మొక్క తొలిదశలో, పొట్ట దశలో లవణాల వల్ల వరి మొక్కలకు హాని కలుగుతుంది కాబట్టి నీరు ఎక్కువగా పెట్టాలి. అప్పుడప్పుడు పాత నీరు తీసేస్తూ కొత్త నీరు పెట్టాలి. చెరకు కర్మాగారాల నుంచి వ్యర్థ పదార్థాలను తెచ్చి జిప్సమ్‌కు బదులుగా వాడుకోవచ్చు. ఎకరాకు 1 టన్ను ప్రెస్‌మడ్‌ను వేసుకోవచ్చు. ఈ భూమిలో జింక్ లోపం బాగా కన్పిస్తుంది. కాబట్టి ఎకరానికి 20 నుంచి 40 కిలోల జింకు సల్ఫేట్ వేసుకోవాలి. పైపాటుగా పైరుపై జింక్‌లోపం గమనిస్తే లీటరు నీటికి 2 గ్రాముల జింక్‌సల్ఫేట్ కలిపి పిచికారి చేసుకుని జింక్ లోపాన్ని నివారించుకోవచ్చు. భూసార పరీక్షలకు అనుగుణంగా రసాయనిక ఎరువులు వాడాలి. భాస్వరం, సూపర్‌ఫాస్ఫేట్ రూపంలో వేయాలి. ఇందులో కాల్షియం, గంధకం ఉండి చౌడు విరగడానికి ఉపయోగపడుతుంది. పాలచౌడు నేలలైతే మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేయకూడదు. రైతులు సమస్యాత్మక భూముల్లో సాగు చేసేటపుడు వరి రకాలను ఎంచుకోవడంలోనూ జాగ్రత్తలు పాటించాలి.

– న్యూస్‌టుడే, గరిడేపల్లి

వ్యాధి సోకిన జీవాలకు చికిత్స



జీవాలకు వ్యాధి సోకినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉందని సంగారెడ్డి జిల్లా పశుసంవర్థక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ రామారావు రాథోడ్ తెలిపారు.

★ సన్న జీవాలకు వ్యాధిని తట్టుకునే శక్తి తక్కువ. అందుకే వ్యాధి సోకినట్లు అనుమానం వచ్చిన వెంటనే చికిత్స ప్రారంభించటం మంచిది. ఎంత త్వరగా చికిత్స ప్రారంభిస్తే అంత త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది.

★ వ్యాధి సోకిన జీవాలను మంద నుండి వేరుచేసి ప్రత్యేకంగా చికిత్స చేయాలి. మందతో పంపించటం వల్ల వ్యాధి తీవ్రత ఎక్కువవుతుంది. వ్యాధి ముదిరితే చికిత్స కష్టంగా మారుతుంది.

★ వ్యాధి సోకినప్పుడు యాంటిబయాటిక్ ఇంజక్షన్లు వైద్యుల సలహా ప్రకారం వాడాలి.

★ జ్వరం తగ్గటానికి పారాసిటమాల్ ఇంజక్షన్లు, నొప్పులు, వాపులు తగ్గటానికి తగిన మందులు వాడాలి.

★ నీరసం, ఆకలిలేమి తగ్గటానికి, మేత మేయటానికి బీ-కాంప్లెక్స్, లివర్‌కు సంబంధించిన ఇంజక్షన్లు వాడితే ప్రయోజనం ఉంటుంది.

★ డీహైడ్రేషన్ తగ్గటానికి డెక్ట్రోజ్ సెలైన్ రక్తనాళాల్లోకి ఎక్కించాలి.

★ నోటిపుండ్లను 1 శాతం పొటాషియం పర్మాంగనేటు ద్రావణంతో శుభ్రంచేసి, జింక్ ఆక్సైడ్ ఆయింట్‌మెంట్ పూయాలి. ముఖంపైన, కాళ్లపైన పుండ్లకు ఈగ, దోమలు వాలకుండా వేపనూనె వంటివి వాడాలి.

★ జీవాలు వ్యాధులకు గురయినప్పుడు మేత మేయక నీరసంతో చనిపోతుంటాయి. ఈ జీవాల సంరక్షణపై ప్రత్యేకదృష్టి సారించకపోతే ఇబ్బందులు తలెత్తుతాయి. రాగి, జొన్న జావ లేదా అరటిపళ్లు తినిపించాలి. అందులో చిటికెడుఉప్పు, కొద్దిగా బెల్లంకలిపి ఇవ్వాలి. నమిలేందుకు వేపాకు లేత కొమ్మలు అందుబాటులో ఉంచాలి. విరేచనాలతో బాధపడుతూ, మరీ నీరసంగా ఉన్న జీవాలకు కొబ్బరి నీళ్లు తాగించాలి.

★ యాంటిబయాటిక్ మందుల్ని విచక్షణారహితంగా వాడకూడదు. యాంటిబయాటిక్ మందులను వాడటం ప్రారంభిస్తే 3-5 రోజుల పాటు వరుసగా వాడాలి. అలాకాకుండా మధ్యలో వేరే యాంటిబయాటిక్ వాడకూడదు.

★ పొటాషియం పర్మాంగనేటు ద్రావణాన్ని చిక్కగా తయారుచేసి వాడితేనే ప్రయోజనం ఉంటుందన్నది అపోహ మాత్రమే. ఎక్కువ మోతాదులో వాడితే దుష్ఫలితాలు ఉంటాయి.

– న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్

రోడ్డు పనులు...

నిత్యం ప్రమాదాలకు దారితీస్తున్న రహదారి

ఎప్పుడు పూర్తిచేసుకుంటాయో..?



సూర్యాపేట - దంతాలపల్లి ప్రధాన రహదారిలో గుండ్లశింగారం శివారులో ప్రమాదకరంగా మారిన కల్వర్టు గుంతలు

నూతనకల్, న్యూస్‌టుడే :

సూర్యాపేట - దంతాలపల్లి ప్రధాన రహదారి చివ్వెంల, ఆత్మకూర్(ఎస్), నూతనకల్, మద్దిరాల, తుంగతుర్తి మండలాల పరిధి నుంచి సుమారు 38 కిలోమీటర్లు విస్తరించి ఉంది. ఆర్‌ఎండ్‌బీ అధికారులు దశలవారీగా రోడ్డును ఆధునికీకరిస్తున్నారు. అస్తవ్యస్తంగా మారిన ఆత్మకూర్(ఎస్) మండల పరిధిలోని ముక్కుడుదేవులపల్లి క్రాస్‌రోడ్డు నుంచి నూతనకల్ వరకు, నూతనకల్ నుంచి ఎర్రపహాడ్ క్రాస్‌రోడ్డు, మద్దిరాల క్రాస్‌రోడ్డు నుంచి కుంటపల్లి వరకు ఆధునికీకరించడానికి రెండేళ్ల క్రితం రూ.4 కోట్లు నిధులు మంజూరు చేశారు. అప్పటి నుంచి కొనసాగుతున్న పనులు అక్కడక్కడ వదిలేసి తారువేయడం పూర్తిచేశారు. నూతనకల్‌లో సుమారు 260 మీటర్లు సీసీరోడ్డు వేయాల్సి ఉంది.



ఇటీవల ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి రోడ్డు వెంటున్న కల్వర్టుపైపులకు ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు (దాచినచిత్రం)

గతంలో ఉన్న సీసీరోడ్డు గుంతలుగా అధ్వానంగా తయారైంది. తారురోడ్డు - సీసీరోడ్డు కలిసే ప్రదేశంలో రోడ్డు మధ్యలో గుంత ఏర్పడింది. దగ్గరకు వస్తేకాని ఈ గుంత కనిపించకపోవడంతో తరుచూ వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ ప్రమాదంలో మహిళలు తీవ్ర గాయాలపాలవుతున్నారు. గుండ్లశింగారం శివారులో కల్వర్టు పైపులైన్‌లు పగిలిపోయి నడిరోడ్డుపై గుంతలు ఏర్పడి తరుచూ ప్రమాదాలు సృష్టిస్తున్నాయి. ఇటీవల మహబూబాబాద్ డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సు లారీని తప్పించబోయి నడిరోడ్డుపై ఉన్న గుంతలో పడి అదుపుతప్పి రోడ్డువెంట ఉన్న కల్వర్టు పైపులకు ఢీకొట్టడంతో సుమారు 8 మంది ప్రయాణికులు గాయపడ్డ సంఘటన దీనికి నిదర్శనం.

చర్యలు తీసుకుంటాం:

శిరీష్‌కుమార్, ఏఈ ఆర్‌ఎండ్‌బీ నూతనకల్

నూతనకల్ మండల కేంద్రంలో గతంలో ఉన్న సీసీరోడ్డుపై మరోమారు సీసీరోడ్డు వేయాల్సి ఉంది. తారురోడ్డు పనులు చేస్తుండటంతో సీసీరోడ్డు పనులు ఆలస్యమయ్యాయి. త్వరలో సీసీరోడ్డు వేయడానికి గుత్తేదారుడిపై ఒత్తిడి తీసుకువస్తున్నాము. గుండ్లశింగారం శివారులో కల్వర్టును ఆధునికీకరించడానికి సుమారు రూ.4.50 లక్షలు అవసరమని నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపించామని మంజూరైన వెంటనే కల్వర్టును నిర్మిస్తాము.

జిల్లా క్రికెట్ జట్టు ఎంపిక పోటీలు

భువనగిరి క్రీడావిభాగం, న్యూస్‌టుడే: ఉమ్మడి నల్గొండ జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శులు నాయిని శ్రీనివాస్, కొల్పుల అమరేందర్ ఆధ్వర్యంలో వెంకటస్వామి స్మారక తెలంగాణ టీ-20 జిల్లా స్థాయి ఎంపిక పోటీలను మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ ఎంపిక పోటీలను జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జడల అమరేందర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ సుర్వి లావణ్యలు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ, పట్టణాల్లో ఉన్న క్రీడాకారులలో ఉన్న ప్రతిభను వెలికితీయడానికి తన సొంత ఖర్చులతో వారి తడ్రి వెంకటస్వామి స్మారకార్థం పోటీలను నిర్వహించటం అభినందనీయమన్నారు. జిల్లా జట్టును బుధవారం ప్రకటించనున్నట్లు నల్గొండ జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి నాయిని శ్రీనివాస్ తెలిపారు. ఈకార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు చందుపట్ల వెంకటేశ్వర్‌రావు, అతికం అక్ష్మీనారాయణ, గోమారి సుధ్కార్‌రెడ్డి, జనగాం పాండు, కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, వెంకట్, సందీప్, అనిల్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జడల అమరేందర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ సుర్వి లావణ్య తదితరులు

ఈనాడు-ఈటీవీ **తెలంగాణ** నిర్వహిస్తున్న

ముత్యాల ముగ్గుల పోటీలో జనవరి 1 విజేతలు

1. జి.సరిత, మందమర్రి; 2. కె.స్వరూప, సెంటెనెరీ కాలనీ, పెద్దపల్లి; 3. కె.లావణ్య, నిజామాబాద్; 4. ఎస్.ఆకాంక్ష, నారాయణఖేడ్; 5. కె.కరుణ, హైదరాబాద్; 6. ఎం.నిరోష, మందమర్రి; 7. కె.వరలక్ష్మి, హైదరాబాద్, 8. ఎస్.సరస్వతి, గోపాల్‌పూర్; 9. ఎస్.స్రవంతి, భూపాలపల్లి; 10. స్వప్న, హన్మకొండ. విజేతల వివరాలను ఈనాడు డాట్ నెట్‌లో చూడవచ్చు.

ప్రాజెక్టుల భూసేకరణ పనులు

వేగవంతం చేస్తాం

భువనగిరి, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం, ఇతర ప్రాజెక్టుల భూసేకరణ పనులు వేగవంతం చేస్తామని కలెక్టర్ అనితారామచంద్రన్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుంచి నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి జోషీ నిర్వహించిన దూర దృశ్యసమీక్ష అనంతరం ఆమె మాట్లాడారు. యుద్ధప్రాతిపదికన ప్రాజెక్టులకు అవసరమైన భూములు సేకరించాలని ముఖ్య కార్యదర్శి ఆదేశం మేరకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతుందన్నారు. మార్చి నాటికి భూసేకరణకు అవసరమయ్యే నిధుల మంజూరీకి ప్రతిపాదనలు పంపించాలన్న ప్రభుత్వం సూచన మేరకు జిల్లా యంత్రాంగం సన్నద్ధమవుతుందన్నారు. సమీక్షలో జేసీ రవి గుగ్లోతు, శిక్షణలో ఉన్న అసిస్టెంట్ కలెక్టర్ ఆలె ప్రియాంక, ఆర్డీవో భూపాల్‌రెడ్డి, కాళేశ్వరం ప్రాజెక్టు 15వ ప్యాకేజీ ఈఈ హమీద్‌ఖాన్ పాల్గొన్నారు.



దూర దృశ్య శ్రవణ సమీక్షలో పాల్గొన్న కలెక్టర్ అనితారామచంద్రన్, జేసీ రవి, శిక్షణలో ఉన్న అసిస్టెంట్ కలెక్టర్ ఆలె ప్రియాంక

అక్రమ వెంచర్లలో రిజిస్ట్రేషన్లు ఆపాలి... చౌటుప్పల్, న్యూస్‌టుడే : చౌటుప్పల్ మండల పరిధిలో హెచ్‌ఎండీఏ ఆమోదం లేకుండా ఏర్పాటైన వెంచర్లలో ప్లాట్లకు, భవనాలకు రిజిస్ట్రేషన్లు జరుగకుండా ఆపాలని స్థానిక ఎంపీపీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కాయితి రమేశ్‌గౌడ్ మంగళవారం భువనగిరిలో కలెక్టర్ అనితారామచంద్రన్, సంయుక్త కలెక్టర్ రవినాయక్, డీపీవో భిక్షంలకు వినతిపత్రాలు సమర్పించారు. గత నెల 23న జరిగిన చౌటుప్పల్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో అక్రమ వెంచర్లపై చర్చించామని, సభ్యులందరూ వీటిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారని వినతిపత్రంలో పేర్కొన్నారు. మండల సభ తీర్మానం ప్రతిని వినతిపత్రంతో పాటు అందజేశారు. అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి హెచ్‌ఎండీఏ అనుమతిలేని వెంచర్లలో సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఎలాంటి రిజిస్ట్రేషన్లు జరుగకుండా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఎంపీటీసీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, బాతరాజు అండాలు తదితరులు ఉన్నారు.

కరవు నేలకు కృష్ణా నీళ్లు

● ఎత్తిపోతలతో 10 వేల ఎకరాల బీడు భూములు సాగులోకి

● 'గవ్వలసడి' అనువైన ప్రాంతం ● మంత్రి హరీశ్‌రావు ఆదేశాలతో సర్వే సన్నాహాలు



గవ్వలసడి ఎత్తిపోతల పథకం నిర్మించాల్సిన ప్రదేశం ఇదే

చందంపేట, న్యూస్‌టుడే: తలపున కృష్ణమ్మ.. అయినా చుక్కనీటిని వినియోగించుకోలేని దుస్థితి. బంగారం పండే భూములున్నా నీటి వసతి లేక వేల ఎకరాల భూమి నిరుపయోగంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో కరవు నేలపై కృష్ణా నీటిని పారించేందుకు ప్రభుత్వం సంకల్పించింది. ఇందుకు దాదాపు రూ.100కోట్ల వ్యయంతో ఎత్తిపోతల పథకాన్ని నిర్మించనున్నట్లు డిసెంబర్ 30న భారీ నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు చందంపేటకు వచ్చిన సమయంలో ప్రకటించిన విషయం తెలిసిందే. చందంపేట, నేరడుగొమ్ము మండలాల పరిధిలోని గిరిజన ఆవాస ప్రాంతాల్లో ఇన్నాళ్లుగా నిరుపయోగంగా ఉన్న దాదాపు 10 వేల ఎకరాల బీడు భూములు సాగుకళను సంతరించుకోనున్నాయి. త్వరలోనే నీటి పారుదల అభివృద్ధి సంస్థ అధికారులు సర్వేకు శ్రీకారం చుట్టనున్నారు. నాగార్జునసాగర్ జలాశయంలో నీటి మట్టం డెడ్ స్టోరేజికి చేరినా ఈ ఎత్తిపోతల ద్వారా భూముల్ని సాగుచేయవచ్చని గుర్తించారు. చందంపేట, నేరడుగొమ్ము మండలాలు కరవుకు మారుపేరు. ఎలాంటి సాగునీటి వనరులు లేని ఈ ప్రాంతంలో వర్షాధారంపై ఆధారపడి ఇక్కడి రైతులు పంటలు సాగు చేసుకుంటారు. ఈ మండలాల్లో పొగిళ్ల, కంబాలపల్లి, యల్మలమంద, పెద్దమూల, చిత్రియాల, రేకులగడ్డ, కాచరాజుపల్లి తదితర 20 గ్రామాలతో పాటు 25 ఆవాస ప్రాంతాలు నల్లమల గుట్ట పైభాగంలో స్థిరపడ్డారు. ఆ ప్రాంతాల్లో బోరు వేసినా నీరు పడే పరిస్థితి లేకపోవడంతో పూర్తిగా వర్షాధారంపై ఆధారపడి పంటలను సాగుచేయాల్సి ఉంటుంది. ఈ గ్రామసమీపంలో కృష్ణా వెనక జలాలు ఉన్నప్పటికీ తాగునీటికి సైతం చుక్కనీరు అందని పరిస్థితి.

త్వరలో సర్వే

స్థానిక ఎమ్మెల్యే.. పొగిళ్ల ఎత్తిపోతల అంశాన్ని భారీ నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్లడంతో సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. మంత్రి ఎత్తిపోతల పథక నిర్మాణానికి పచ్చజెండా ఊపారు. త్వరలో సంబంధిత అధికారులతో సర్వే చేపట్టనున్నారు. భూముల విస్తరణ, గ్రామ పటాలను సేకరించే పనిలో రెవెన్యూ అధికారులు నిమగ్నమయ్యారు. రెవెన్యూ అధికారుల నివేదిక ఆధారంగా నీటి పారుదలశాఖ అభివృద్ధి సంస్థ అధికారులు సర్వే నిర్వహించి ఎత్తిపోతల పథక అంచనా వ్యయాన్ని గుర్తించనున్నారు.

'గవ్వలసడి' అనువైన ప్రాంతం

పొగిళ్ల గ్రామశివారులో సాగర్ వెనుక జలాల్లో ఉన్న గవ్వలసడి ప్రాంతం ఎత్తిపోతలకు అనువైన ప్రాంతమని నీటి పారుదలశాఖ అభివృద్ధి సంస్థ అధికారులు పేర్కొంటున్నారు. రెండు ఎత్తయిన గుట్టల మధ్య ఉన్న ఈ ప్రాంతంలో ఎత్తిపోతలను ఏర్పాటు చేసినట్లయితే సాగర్ జలాశయంలో నీటి మట్టం డెడ్‌స్టోరేజికి చేరుకున్నప్పటికీ నీటిని వినియోగించుకునేందుకు వసతి ఉందని పలువురు అధికారులు అభిప్రాయపడుతున్నారు. 340 హెచ్‌పీ సామర్థ్యం ఉన్న నాలుగు మోటార్లతో 100 మీటర్ల ఎత్తుకు నీటిని లిఫ్ట్ చేయవచ్చని సంబంధితశాఖ అధికారులు ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌కు వివరించారు. ఈ నేపథ్యంలో గత నవంబరులో ఎమ్మెల్యేతో పాటు నీటిపారుదలశాఖ అభివృద్ధి సంస్థ అధికారులు, రెవెన్యూ అధికారులు ఈ ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికను రూపొందించారు.

గిరిజన ప్రాంతాలకు మేలు:

రామావత్ రవీంద్రకుమార్, ఎమ్మెల్యే



దశాబ్దాల తరబడి గిరిజన రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి ఇక్కట్లు తీరనున్నాయి. వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతులకు పొగిళ్ల గవ్వలసడి పథకంతో మేలు జరుగుతుంది. పొగిళ్ల శివారులోని గవ్వలసడి ప్రాంతం వద్ద ఎత్తిపోతల పథకం రూపకల్పన చేసేందుకు మంత్రి హరీశ్‌రావు సుముఖంగా ఉన్నారు. త్వరలోనే సర్వే పనులకు అధికారులు సిద్ధమౌతున్నారు. ఎత్తిపోతల పథకాలు కార్యరూపంలోకి వస్తే దాదాపు 10వేల ఎకరాల బీడు భూముల్లో కృష్ణా జలాలు పారుతాయి.

మునుగోడు

నియామకం

చౌటుప్పల్, న్యూస్‌టుడే : తెలంగాణ ప్రైవేటు ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా చౌటుప్పల్‌కు చెందిన గంగదేవి రవీందర్ నియమితులయ్యారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సామ వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రాంగోపాల్‌రెడ్డిలు తనకు నియామకపత్రాన్ని అందజేశారని రవీందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

మర్రిగూడ, న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు కృషి చేయాలని ఎంఈవో సుధాకర్ కోరారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో జరిగిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ ఛైర్మన్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ఎమ్మార్పీ వాహిద్, ఉపాధ్యాయులకు, ఛైర్మన్లకు శిక్షణ ఇచ్చారు.

ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతర పోరు

మునుగోడు, న్యూస్‌టుడే : ఉపాధ్యాయుల సమస్యలపై టీఎస్‌యూటీఎఫ్ నిరంతరం పోరు చేస్తోందని ఆ సంఘం మండల అధ్యక్షుడు సుధాకర్ అన్నారు. తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన కాలమానిని, దైనందినిని మంగళవారం స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈవో కూకుట్ల నర్సింహతో కలిసి ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈసారపు యాదగిరి, పుల్లయ్య, బిక్షమయ్య, భీష్మాచారి, బ్రహ్మచారి పాల్గొన్నారు.

టీపీయూఎస్ ఆధ్వర్యంలో : మండలంలోని పలివెల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య, ఎంఈవో కూకుట్ల నర్సింహ కాలమానిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు సతీష్, శ్రీనివాసచారి, జానకీరాణి, రాంభూపాల్, శోభారాణి, కవిత, లలిత, నాగమణి, రోహిణి పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు మెరుగుపర్చేందుకు కృషి

చౌటుప్పల్, న్యూస్‌టుడే : చౌటుప్పల్‌లో మౌలిక సదుపాయాలను మెరుగు పర్చేందుకు కృషి చేస్తున్నామని సర్పంచి బొంగు లావణ్య తెలిపారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మంగళవారం జరిగిన గ్రామ సభలో ఆమె మాట్లాడారు. గ్రామంలో అన్ని వార్డులకు పైపు లైన్లు వేయించి నీటి సరఫరా జరిగేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. గ్రామసభలో వార్డు సభ్యులు పెద్ది కృష్ణ, బాబాషరీఫ్, విప్లవకుమార్, గ్రంథాలయ కమిటీ అధ్యక్షుడు ఊడుగు మల్లేశ్, ఈవో-పీఆర్డీ నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణంలో భాగస్వాములు కావాలి

చండూరు, న్యూస్‌టుడే : గ్రామాల్లో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టడంలో ఆరోగ్య సిబ్బంది భాగస్వాములు కావాలని ఎంపీడీవో శైలజ సూచించారు. మంగళవారం స్థానిక పీహెచ్‌సీలో ఆరోగ్య సిబ్బందితో



చండూరులో మాట్లాడుతున్న ఎంపీడీవో శైలజ్హ

జరిగిన సమావేశానికి హాజరై మాట్లాడారు. ప్రజలను అవగాహన పరచడం ద్వారా నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయొచ్చని తెలిపారు. బిల్లుల చెల్లింపు ఆలస్యమవుతోందనే అపనమ్మకం వీడాలని ప్రస్తుతం వెంటనే స్వచ్ఛభారత్ కింద బిల్లులను చెల్లించడం జరుగుతోందని తెలిపారు. వైద్యాధికారి డా.చక్రవర్తి, ఏఎన్ఎమ్‌లు, ఆశావర్కర్లు, ఉపాధిహామి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మర్రిగూడ, న్యూస్‌టుడే : మర్రిగూడ మండలం రాంరెడ్డిపల్లి గ్రామంలో ఎంపీడీవో శేషుకుమార్ లబ్ధిదారులు నిర్మించుకున్న వ్యక్తిగత మరుగుదొడ్లను మంగళవారం పరిశీలించారు. స్వచ్ఛభారత్ మిషన్ కింద ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక సహాయకుడు వివేక్, జంగయ్య, యాదగిరిచారి తదితరులున్నారు.

ఆలోచనల్లో మార్పులు రావాలి

చౌటుప్పల్, న్యూస్‌టుడే : నూతన సంవత్సరంలో ప్రతీ ఒక్కరి ప్రవర్తనలో, ఆలోచనల్లో మంచి మార్పులు రావాలని చౌటుప్పల్ ఆర్డీవో ఎస్.సూరజ్‌కుమార్ ఆకాంక్షించారు. ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ద్వారా ముద్రించిన కాలమానిలను ఆయన మంగళవారం విడుదల



బ్రహ్మకుమారీల కాలమానిని విడుదల చేస్తున్న చౌటుప్పల్ ఆర్డీవో సూరజ్‌కుమార్

చేశారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారి స్వర్ణలత మాట్లాడుతూ, ఆత్మ, పరమాత్మల కలయికే రాజయోగ ధ్యానమని తెలిపారు. బ్రహ్మకుమార్ దేవేందర్ పాల్గొన్నారు.

'గ్రామజ్యోతి' కొండెక్కిందా..!

☆ అటకెక్కిన ప్రతిపాదనలు

☆ నామమాత్రంగా గ్రామాభివృద్ధి కమిటీలు ☆ గ్రామాల్లో రాజ్యమేలుతున్న సమస్యలు



నాంపల్లిలో ఇళ్ల మధ్యలో నిల్వ ఉన్న మురుగునీరు

నాంపల్లి, న్యూస్‌టుడే : సాధారణంగా ఏదైనా పథకాన్ని ప్రవేశపెట్టి అందులో ప్రజలను భాగస్వాములను చేస్తే దాని వల్ల వచ్చే ఫలితాలు అద్భుతంగా ఉండటం సహజం. కానీ పథకాన్ని ప్రారంభించి, అన్ని వర్గాల ప్రజలను అందులో మిళితం చేసినా ఫలితాలే కనిపించడం లేదంటే పథకంపై పర్యవేక్షణ, అమలు తీరు ఎలా ఉంటుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం ఇదే కోవలోకి చేరింది రెండున్నర సంవత్సరాల క్రితం ప్రారంభమైన 'గ్రామజ్యోతి' పథకం..

ఆరంభ శూరత్వమే..

మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యం, స్వచ్ఛ గ్రామాలు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 2015 ఆగస్టు 17న గ్రామజ్యోతి పథకాన్ని ప్రారంభించింది. పథకం ప్రారంభంలో పక్షం రోజులు హడావిడి చేసిన అధికారులు ఆ తరువాత గ్రామజ్యోతిని గాలికొదిలేశారు. పథకం ప్రారంభమై రెండున్నర సంవత్సరాలు కావొస్తున్నా నిధులు మంజూరు చేయకపోవడంతో గ్రామజ్యోతి పథకం ఆచరణలో మసకబారుతోంది. ఆశించిన ప్రయోజనాలు కనిపించకపోగా, అసలు పథకం అమలులో ఉందా లేదా అన్న సందేహం కలుగుతోంది. ఆరంభంలో గ్రామ సభలు ఏర్పాటు చేసి గ్రామజ్యోతి పథకం లక్ష్యాలను ప్రజలకు వివరించారు. గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో నడిపించడానికి ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశారు. విద్యా, వైద్యం, తాగునీరు, వ్యవసాయం, పారిశుద్ధ్యం, పశు సంవర్ధక శాఖ తదితర ఏడు అంశాలపై గ్రామ కమిటీలను నియమించారు. పథకం ప్రారంభించి ఏళ్లు గడుస్తున్నా కమిటీల్లో నిస్తేజమే కనిపిస్తోంది. గ్రామాల్లో గ్రామజ్యోతి వెలుగులు మచ్చుకైనా కనిపించడం లేదు. గ్రామజ్యోతి పథకం ఆరంభ శూరత్వం చూసి గ్రామాల రూపురేఖలే మారిపోతాయనుకున్న ప్రజలకు నిరాశే మిగిలింది.

మొక్కుబడిగా కమిటీలు

మండలంలో 21 గ్రామ పంచాయతీలు, 48 ఆవాస గ్రామాలు ఉన్నాయి. గ్రామజ్యోతి పథకంలో భాగంగా ఒక్కో గ్రామపంచాయతీకి ఏడు కమిటీల చొప్పున మొత్తం 147 కమిటీలను ఏర్పాటు చేశారు. నిర్దేశించిన కమిటీలలో ఛైర్మన్, కన్వీనర్‌తోపాటు నలుగురు సభ్యులను మొక్కుబడిగా ఎన్నుకున్నారు. ఆశ్చర్యమేమంటే కొందరు సభ్యులకు తాము కమిటీల్లో ఉన్నామనే విషయమే తెలియదు. కమిటీలు వేయాలి కదా అని తమకు నచ్చిన పేర్లను నమోదు చేసి చేతులు దులుపుకున్నారు.

సమస్యలు తిష్ఠ

గ్రామాలలో విద్యా, వైద్యం, తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు తదితర సమస్యలు పేరుకుపోయి ఉన్నాయి. తొలుత గ్రామసభలు పెట్టి సమస్యలపై ప్రతిపాదనలు తీసుకున్నారు. వాటి పరిష్కారం కోసం తీర్మానాలు చేశారు. అది అక్కడి వరకే పరిమితమైంది. ఆ తరువాత చేసింది శూన్యం. నిధుల లేమి పేరుతో కమిటీలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం లేదు. గ్రామ సభల జడేలేదు. గతంలో చేసిన అభివృద్ధి ప్రతిపాదనలూ అటకెక్కాయి. ఇప్పటికైనా



అంతర్గత రహదారిపై పేరుకుపోయిన చెత్త

అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసి గ్రామజ్యోతి పథకం కొండెక్కకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

నిధులు మంజూరు చేయాలి :

– పి.శైలజ, సర్పంచి, నాంపల్లి



సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అమలు జరగాలంటే నిధులు మంజూరు చేయాలి. రెండున్నర ఏళ్ల క్రితం గ్రామజ్యోతి పథకాన్ని ప్రవేశపెట్టిన ప్రభుత్వం ఇప్పటి వరకు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించలేదు. దీంతో అభివృద్ధి కమిటీలు సమావేశాలకే పరిమితమవుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం నిధులు మంజూరు చేసి గ్రామజ్యోతి పథకాన్ని అమల్లోకి తేవాలి.

ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలి : ఎమ్మెల్యే


డి.మల్కాపురం(చౌటుప్పల్‌గ్రామీణం), న్యూస్‌టుడే : మానసిక ప్రశాంతత కోసం ఆధ్యాత్మికత భావాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని దండుమల్కాపురం ఆంధోళ్ మైసమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే మంగళవారం పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ కాలమానిని దేవాలయ ఛైర్మన్ జింకల కృష్ణ, ఈవో చిట్టెడి వెంకట్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఎల్లగిరిలోని ఎల్లమ్మ పండుగ వేడుకలకు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు పెద్దిటి బుచ్చిరెడ్డి, సర్పంచి రిక్కల సుధాకర్‌రెడ్డి, కొత్త పర్వతాలుయాదవ్, దామోదర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, సత్తిరెడ్డి, మల్లేష్ పాల్గొన్నారు.



ఆంధోళ్ మైసమ్మ దేవాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం, న్యూస్‌టుడే : 2018 నూతన సంవత్సరం సందర్భంగా మంగళవారం చండూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ కరంటోతు జగ్రాంనాయక్ హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జక్కర్తి పాపయ్య, దొంతగోని సత్తయ్య, పాండు, కిషన్, పంతు పాల్గొన్నారు.

'తెరాస ప్రభుత్వం ప్రజలకు చేసిందేమి లేదు'



ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాన్ని అందిస్తున్న తెదేపా అభ్యర్థి పుల్కరం భిక్షంతోపాటు పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి విద్యాసాగర్

మునుగోడు, న్యూస్‌టుడే : తెరాస ప్రభుత్వం మూడున్నర ఏళ్ల పాలనలో అక్రమాలు, అవినీతి తప్ప ప్రజలకు చేసిందేమి లేదని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి విద్యాసాగర్, ఆ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శివర్గ సభ్యులు జక్కలి అయిలయ్యయాదవ్ అన్నారు. మునుగోడు మండలంలోని కిష్టాపురం ఎంపీటీసీ ఉప ఎన్నికకు తెదేపా బలపర్చిన అభ్యర్థి పుల్కరం భిక్షంతో కలిసి వారు మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజ్‌కుమార్‌కు నామినేషన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు మక్కెన అప్పారావు, జిట్టగోని యాదగిరి, కర్నాటి లింగయ్య, సింగం గిరిదర్, హుస్సేన్, జంగయ్య, నర్సింహ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

లింగోజిగూడెం(చౌటుప్పల్‌గ్రామీణం), న్యూస్‌టుడే : జాతీయ రహదారి-65పై చౌటుప్పల్ మండలం లింగోజిగూడెం శివారులో మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం.. చత్తీస్‌ఘడ్‌కు చెందిన గోరెలాల్ బసూర్(50) కొంత కాలం నుంచి లింగోజిగూడెంలోని వంశీరబ్బర్ పరిశ్రమలో కార్మికుడిగా పని చేస్తున్నాడు. పరిశ్రమ ఎదుట హైవేను దాటుతుండగా విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు వెళుతున్న గుర్తు తెలియని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బసూర్‌ను మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిపారు. స్థానిక ఎస్సై ఎన్.నవీన్‌బాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ముగిసిన కిష్టాపురం ఎంపీటీసీ ఉపఎన్నిక నామినేషన్ల ప్రక్రియ

మునుగోడు, న్యూస్‌టుడే : మండలంలోని కిష్టాపురం ఎంపీటీసీ ఉప ఎన్నికకు మంగళవారంతో నామినేషన్ల ప్రక్రియ ముగిసిందని, మొత్తం 11 నామినేషన్‌లు వచ్చినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజ్‌కుమార్ తెలిపారు. ఎంపీటీసీ ఉప ఎన్నికకు నామినేషన్ వేసిన వారిలో తెరాస నుంచి కదిరే లింగయ్య రెండు నామినేషన్‌లు, ఆకుల అనిల్ కుమార్(తెరాస) 01, చీమల రాజు (తెరాస)01, చీమల రాజు (ఇండిపెండెంట్) 01, మునుకుంట్ల గోపాల్ (కాంగ్రెస్) 02 నామినేషన్‌లు, బొమ్మకంటి నర్సింహ (భాజపా) 02, పుల్కరం బాలకృష్ణ (భాజపా) 01, పుల్కరం భిక్షం (తెదేపా) 01 చొప్పున నామినేషన్లు వేసినట్లు ఆయన తెలిపారు. బుధవారం నామినేషన్ల పరిశీలన, ఈనెల 6న ఉప సంహరణ అదే రోజు సాయంత్రం అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తామని పేర్కొన్నారు.

మునుగోడు

ముదిరాజ్ గ్రామ కమిటీలు ఎన్నిక

మునుగోడు, న్యూస్‌టుడే : మండలంలోని కిష్టాపురం, గూడాపూర్ గ్రామాలలో ముదిరాజ్ గ్రామ కమిటీల ఎన్నిక మంగళవారం ఆ సంఘం మండల అధ్యక్షుడు కాయిత వెంకన్న సమక్షంలో ఎన్నుకున్నారు. కిష్టాపురం గ్రామశాఖ అధ్యక్షుడిగా సింగినేని గోపాల్, ఉపాధ్యక్షుడిగా సింగినేని కన్నయ్య, కార్యదర్శిగా పెంటయ్య, కోశాధికారి అంజయ్యతోపాటు పలువురి ఎన్నుకున్నారు. గూడాపూర్ గ్రామశాఖ అధ్యక్షుడిగా కొంగల విష్ణు, ఉపాధ్యక్షులుగా వెంకన్న, కార్యదర్శిగా జిట్టబోయిన వెంకటేశం, కోశాధికారిగా కొంగల పెద్దిరాములుతోపాటు పలువురిని సభ్యులుగా ఎన్నుకున్నారు. కాయిత రామలింగం, రఘుపతి, రాంబానేష్ తదితరులు పాల్గొన్నారు.

కాలమానిని ఆవిష్కరణ

చౌటుప్పల్, న్యూస్‌టుడే : తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీయూటీఎఫ్) విద్యాభివృద్ధికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తోందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు లచ్చుమల్ల వెంకన్న తెలిపారు. చౌటుప్పల్ బంగారుగడ్డలోని మండల వనరుల కేంద్రంలో మంగళవారం ఆ సంఘం డైనందిని, కాలమానినిలను ఎంఈవో బోనగిరి రాములు చేతులమీదుగా విడుదల చేసి మాట్లాడారు. సత్యనారాయణరెడ్డి, మంజుల, నర్సింహ, వెంకట్‌రెడ్డి, రమేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చండూరు, న్యూస్‌టుడే : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో టీఎస్‌యూటీఎఫ్ ముందుంటుందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి రామలింగయ్య అన్నారు. ఆ సంఘం 2018 కాలమానిని మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎంఈవో రవీందర్‌తో కలిసి విడుదల చేశారు. బిక్షపతి, వెంకటేశ్వర్లు, అలివేలు, విజయమ్మ పాల్గొన్నారు.

అభివృద్ధి పథకాల అమలులో ముందు

మునుగోడు, న్యూస్‌టుడే : దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో అనేక అభివృద్ధి పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిందని తెరాస జిల్లా కార్యదర్శి గుర్రం సత్యం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తెరాస కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో తెరాస నాయకులు పూల వెంకటేశం, రాములు, లింగస్వామి, శేఖర్, దాసరి రవి, వెంకన్న, వెంకట్‌రెడ్డి, లక్ష్మయ్య, నర్సింహ, సైదులు, రాజు, పంతంగి నర్సింహ, హుస్సేన్, శివ పాల్గొన్నారు.

సినిమాలు

చౌటుప్పల్

అంజిరెడ్డి: హలో

శ్రీనివాస: ఎంసీఏ

సంక్షిప్త వార్తలు

సంస్థాన్ నారాయణపురం, న్యూస్‌టుడే : ప్రభుత్వ కార్యాలయాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలని మంగళవారం బీజేవైఎం నాయకులు తహసీల్దార్ శ్రీనివాస్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. సుర్వి రాజుగౌడ్, రాములు, ప్రదీప్, రాజు, గణేశ్, సురేష్ పాల్గొన్నారు.

వాయిళ్లపల్లి : మండలంలోని వాయిళ్లపల్లి సంతను వేలం పాట వేసి వచ్చే ఆదాయంతో సంత అభివృద్ధికి ఖర్చు చేయాలని గ్రామంలోని యువత మంగళవారం ఈవోపీఆర్డీ మల్సూర్ నాయక్, సర్పంచి బచ్చునగోని దేవేందర్‌కు వినతిపత్రం అందజేశారు.

చౌటుప్పల్, న్యూస్‌టుడే : శ్రీవిశ్వకర్మ మనుమయ సంఘం చౌటుప్పల్ పట్టణ కమిటీ ఎన్నిక మంగళవారం జరిగింది. గౌరవాధ్యక్షుడిగా మండలోజు భిక్షమాచారి, అధ్యక్షుడిగా శానగొండ రాజుచారి, ప్రధాన కార్యదర్శిగా పోలోజు శ్రీనివాసాచారి, కోశాధికారిగా పంతంగి మదనాచారి ఎన్నికైనట్టు ప్రకటించారు.

మర్రిగూడ, న్యూస్‌టుడే : మర్రిగూడ మండల సర్వసభ్య సమావేశం ఈనెల 8న జరగనుందని ఎంపీడీవో శేషుకుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. **మర్రిగూడ, న్యూస్‌టుడే** : సామాజిక తెలంగాణ సాధనకు సకల జనులు సంఘటితంగా పోరాడి సాధించుకోవాలని టీమాస్ మండల కన్వీనర్ ఏర్పులయాదయ్య పిలుపునిచ్చారు. మంగవారం మండలంలోని తిరుగండ్లపల్లి గ్రామంలో జరిగిన టీమాస్ గ్రామకమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా తిరుగండ్లపల్లి గ్రామశాఖ ఛైర్మన్‌గా చామకూరి యాదయ్య, కన్వీనర్‌గా వెంకటయ్య, సభ్యులుగా యాదయ్య, జంగయ్య, దుర్గయ్య, జహంగీర్, శ్రీను ఎన్నికయ్యారు.

చండూరు, న్యూస్‌టుడే:

గట్టుప్పల : గట్టుప్పలను మండలంగా చేయాలని గ్రామంలో చేపట్టిన నిరసన దీక్షలు మంగళవారం నాటికి 448వ రోజుకు చేరింది. ఈ కార్యక్రమంలో ఇడెం కైలాసం, బొల్లేపల్లి వెంకటేశ్‌గౌడ్, మల్లేష్, సత్తయ్య, నర్సింహ, రమేష్, వెంకటేశం, శంకరయ్య పాల్గొన్నారు.

ప్రజాసేవలో మేము సైతం..!

☆ చదువుతోపాటు సామాజిక కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యం



ఎన్ఎస్ఎస్ శిబిరంలో మొక్కలు నాటుతున్న విద్యార్థులు

సంస్థాన్ నారాయణపురం, న్యూస్‌టుడే : ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు చదువుతోపాటు సామాజిక కార్యక్రమాలపై దృష్టి సారిస్తున్నారు. గ్రామాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నారు.

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్(జాతీయ సేవా పథం) శీతాకాల శిబిరంలో భాగంగా ఇటీవల వారంరోజుల పాటు శిబిరాలు నిర్వహించారు.

100 మంది విద్యార్థులు రెండు విభాగాలుగా విడిపోయి మండలంలోని చిమిర్యాల గ్రామంలో 50 మంది, మర్రిగూడ మండలంలోని అంతపేట గ్రామంలో మరో 50 మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి యువతకు ఆదర్శంగా నిలిచారు. ప్రజలకు తెలియని విషయాలు తెలియపర్చడంతోపాటు మూఢనమ్మకాలు, గ్రామాభివృద్ధిలో ప్రజలను చైతన్యం చేస్తూ ప్రజలచే షభాష్ అనిపించుకున్నారు. సేవా భావాన్ని విద్యార్థి దశ నుంచే అలవర్చుకుంటే దేశాభివృద్ధికి తోడ్పడిన వారమవుతామనే ఉద్దేశంతోనే ఎన్ఎస్ఎస్‌లో చేరి సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని పలువురు వాలంటీర్లు తెలిపారు.

అవగాహన కల్పించడమే ఉద్దేశం



విద్యార్థులు చదువుతోపాటు సామాజిక అంశాలపై- సేవా కార్యక్రమాలపై అవగాహన కలిగి ఉండటం ఇతర గ్రామాల్లోని ప్రజలచే ఎలా కలిసి పోవాలి అనే వివిధ అంశాలపై అవగాహన కల్పించడమే 'జాతీయ సేవా పథం' ఉద్దేశం. ఈ కార్యక్రమం దేశ వ్యాప్తంగా గాంధీజీ ఆశయం, ఆలోచన మేరకు 1969న అధికారింగా దేశంలో అన్ని ప్రభుత్వ కళాశాలల నుంచి మొదట 40 వేల మంది వాలంటీర్లచే ప్రారంభించారు. దినదినాభివృద్ధి చెందుతూ ప్రస్తుతం జాతీయ సేవా పథకం పేరుతో 40 లక్షల మంది విద్యార్థులు వాలంటీర్లుగా మారి సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగానే ప్రతి ఏడాది కళాశాల నుంచి 100 మంది విద్యార్థులు గ్రామాలకు వెళ్తూ వారంరోజుల పాటు శీతాకాల శిబిరంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు.



చిమిర్యాల గ్రామంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

రోజు వారిగా చేపట్టిన సేవా కార్యక్రమాలు

☆ కళాశాల ప్రధానాచార్యులు మహ్మద్ అబ్దుల్ మతీన్ ఎన్ఎస్ఎస్ జెండా ఊపి ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించారు. వాలంటీర్లను విభాగాలుగా విభజించి రోజు వారి కార్యక్రమాలను రూపొందించి నిర్వహణ పనులు అప్పగించారు.

☆ గ్రామాల్లో మరుగుదొడ్లు, నిరక్షరాస్యత నిర్మూళన, స్వచ్ఛభారత్ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని నింపేదుకు వాలీబాల్, రింగ్ బాల్ వంటి ఆటలు నిర్వహించారు.

☆ పాఠశాలలో తరగతి గదుల చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రం చేయడం, చెత్తాచెదారం తొలగించి సాయంత్రం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

☆ గ్రామ పంచాయతీ చుట్టూ పరిసరాలను శుభ్రం చేశారు. సాయంత్రం మద్యపాన నిషేదం, బాల్య వివాహాలు వంటి విషయాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు.

☆ గ్రామంలో మొక్కలు పెంచడం, మూఢ నమ్మకాలపై ర్యాలీ, వాలంటీర్లు వ్యక్తి గత అభిప్రాయాలు, అభిరుచులు, భవిష్యత్తుపై చర్చించారు.

☆ ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. విష జ్వరాలపై అవగాహన కల్పించి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు.

☆ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంపై వ్యాసరచన పోటీల నిర్వాహన, ప్రముఖులచే వాలంటీర్లకు అవగాహస సదస్సులు నిర్వహించారు.

సంతృప్తి నిచ్చింది :

– శ్రీకాంత్, సీఈసీ విద్యార్థి


ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా పలు అంశాలపై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించడం సంతృప్తినిచ్చింది. శ్రమదానం చేయడం వంటి కార్యక్రమాలు చేయడం ఎంతో ఆనందంగా ఉంది. గ్రామాల్లో సామాజిక పరమైన విషయాలను తెలుసుకున్నాం. శ్రమదానం చేసి పరిసరాల పరిశుభ్రతకు కృషి చేశాం. విద్యార్థులమంతా కలిసి ఇంటింటికి తిరిగి అంటు వ్యాధులపై అవగాహన కల్పించాం.

శిబిరంలో చేరడం సంతోషంగా ఉంది :

– స్వాతి, ఎంపీసీ విద్యార్థిని

ఎన్ఎస్ఎస్ శిబిరంలో చేరక ముందు సామాజిక కార్యక్రమాలపై అవగాహన లేదు. గ్రామాలకు వెళ్లి వారం రోజుల పాటు ఉండి ప్రజలకు అందుబాటులో ఉండి సేవా కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉంది. శ్రమదానం, ప్రజలను చైతన్య పరచడం వంటి కార్యక్రమాలు చేయడంతో ఎంతో అనుభూతినిచ్చింది. చదువుకుంటే కలిగే లాభాలు, మూఢ నమ్మకాలపై అవగాహన కల్పించాం.

సేవా కార్యక్రమాలు.. భవిష్యత్తుకు బాటలు :



– అబ్దుల్ మతీన్, ప్రిన్సిపల్

ఈ కళాశాల ప్రారంభమైనప్పటి నుంచి విద్యార్థులచే ఎన్ఎస్ఎస్ శిబిరాలు నిర్వహిస్తున్నాం. 100 మంది విద్యార్థులను రెండు యూనిట్లుగా విభజించి ప్రతి ఏడాది రెండు గ్రామాల్లో శిబిరాలు ఏర్పాటు చేస్తున్నాం. విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ శిబిరంలో చేరడం వల్ల వారి అభివృద్ధి చెందడంతోపాటు సామాజిక అంశాలపై అవగాహన కలుగుతోంది. భవిష్యత్తులో వారు సమాజానికి ఎంతో ఉపయోగపడతారు. విద్యార్థి దశ నుంచే సేవా కార్యక్రమాలు అలవరుచుకుంటే భవిష్యత్తులో అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు.

పాఠశాలలను అభివృద్ధి చేయాలి

చౌటుప్పల్, న్యూస్‌టుడే : స్థానిక ప్రముఖుల, విద్యావంతుల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసుకోవాలని చౌటుప్పల్ మండల విద్యాధికారి బోనగిరి రాములు కోరారు. స్థానిక బంగారుగడ్డలోని మండల వనరుల కేంద్రంలో మంగళవారం జరిగిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలల యాజమాన్య, అభివృద్ధి కమిటీల సభ్యులకు నిర్వహించిన శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడారు. ప్రతీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అభివృద్ధి కమిటీలు స్థానికంగా నూరు శాతం అక్షరాస్యత సాధనకు, పిల్లలు మధ్యలో బడిమానకుండా చేయడానికి కృషి చేయాలని సూచించారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎస్.రమేశ్, జమదగ్ని, జి.రమేశ్, కె.వేణుగోపాల్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

అధిష్ఠానం హామీ ఇచ్చింది

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పాల్వాయి స్రవంతిరెడ్డి



మాట్లాడుతున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పాల్వాయి స్రవంతిరెడ్డి

సంస్థాన్ నారాయణపురం, న్యూస్‌టుడే : అధిష్ఠానం నాకు హామీ ఇచ్చిందని, మునుగోడు నుంచి నాకే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పాల్వాయి స్రవంతిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. అధిష్ఠానం మాట ఇచ్చిన తర్వాత కట్టుబడి ఉంటుందదని ఆశా భావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఒక వ్యవస్థ ఎవరి సొత్తు కాదని తెలిపారు. దేశంలో రాహుల్‌గాంధీ అధ్యక్షతన రానున్న రోజుల్లో కాంగ్రెస్‌కు మంచి రోజులు రానున్నాయని తెలిపారు. ప్రజాస్వామ్యంలో వ్యక్తి గత అభిప్రాయాలు చెప్పడం తప్పులేదన్నారు. తెరాస ప్రభుత్వంలో కుటుంబ పాలన తప్ప ప్రజా పాలన లేదన్నారు. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండు మల్లయ్య, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సాసం సంజయ్‌బాబు, ఎండీ నయాంషరీఫ్, బడే సాబ్, ప్రజ్ఞానాయక్, యాదయ్య, నరేష్ పాల్గొన్నారు.

ట్రస్టు సేవలు అభినందనీయం

మానవత్వం సేవా ట్రస్టు చేస్తున్న సేవలు అభినందనీయమని ఏఐసీసీ సభ్యురాలు పాల్వాయి స్రవంతి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో మానవత్వం సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పారిజాతం మొక్కను స్రవంతి నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ట్రస్టు ఛైర్మన్ గట్టు శంకర్ మాట్లాడారు. అనంతరం 70 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. తహసీల్దార్ శ్రీనివాస్‌కుమార్, సర్పంచి ఏర్పుల అంజమ్మ, వడ్డపల్లి గోపమ్మ, బాలకృష్ణ, మల్లయ్య, సంజయ్‌బాబు పాల్గొన్నారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

తాళ్లసింగారం(చౌటుప్పల్‌గ్రామీణం), న్యూస్‌టుడే : క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఎంపీపీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని తాళ్లసింగారం గ్రామ శివారులో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించే క్రీడలపై యువత ఆసక్తి కనబరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పాశం సంజయ్‌బాబు, సర్పంచి సుర్వి నర్సింహ, గుండు మల్లయ్య,



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి

పరమేష్, నవీన్, కృష్ణ, అనిల్, వరుణ్, మణి, సతీష్, శ్రీకాంత్, శశికాంత్, సాయి, ఉపేందర్ పాల్గొన్నారు.

నకిరేకల్

గ్రామాల అభివృద్ధికి సహకరించాలి

వంగమర్తి(శాలిగౌరారం), న్యూస్‌టుడే: గ్రామాభివృద్ధి ప్రతి ఒక్కరూ సహకరించాలని వంగమర్తి సర్పంచి సకినాల వరలక్ష్మి కోరారు. వంగమర్తిలో మంగళవారం పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై జరిగిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మరుగుదొడ్ల వినియోగం, శుభ్రత పరిశుభ్రత, స్వచ్ఛగ్రామం, నీటి వినియోగం వంటి అంశాలపై శిక్షకులు బుడిగె శ్రీనివాస్, శీలం వెంకన్నలు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సకినాల నర్సయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బండెపాలెం(కేతేపల్లి),న్యూస్‌టుడే: ప్రజల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతమవుతాయని కేతేపల్లి ఎంపీడీవో జయమ్మ పేర్కొన్నారు. బండెపాలెంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులకు మంగళవారం శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో బండెపాలెం సర్పంచి వంగూరి రాము, సీఆర్పీలు కె.మహేందర్, ఎ.మల్లయ్య, పంచాయతీ కార్యదర్శి సరస్వతి పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై ప్రచారం నిర్వహించాలి

రామన్నపేట, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలపై యువత ప్రచారం నిర్వహించాలని తెరాస (వి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుంగ బాలు కోరారు. రామన్నపేటలో మంగళవారం సంఘం నాయకులు తుంగ బాలును సన్మానించారు. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ అనేక సంక్షేమ పథకాల అమలుతో కేసీఆర్ ఆదర్శంగా నిలిచారన్నారు. బంగారు తెలంగాణ సాధనలో యువత భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో తెరాస(వి) నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చిన్నపాక రమేశ్, నాయకులు ఆరిఫ్, ఉపేందర్, హరి, మల్లేశ్, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

రామన్నపేట, న్యూస్‌టుడే: గీత కార్మికుల సంక్షేమానికి నిధులు కేటాయించాలని ఆ సంఘం మండల ఉపాధ్యక్షుడు బావండ్లపల్లి బాలరాజు కోరారు. రామన్నపేటలో మంగళవారం జరిగిన సంఘం సమావేశంలో మాట్లాడారు. అర్హులకు ప్రతినెల రూ.3వేలు పింఛను ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు పులి భిక్షం, కూనూరు ముత్తయ్య, కల్లూరి లింగస్వామి, పబ్బతి అంజనేయులు, ఎర్ర కాటమయ్య పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి, న్యూస్‌టుడే: నార్కట్‌పల్లిలోని రాజవీధి అనాథాశ్రమంలో మంగళవారం ఉపవాస ముగింపు కార్యక్రమాలను గ్రంథాలయ జిల్లా ఛైర్మన్ రేఖల భద్రాద్రి, ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డిలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కోశారు. కార్యక్రమంలో మర్రి రాజు, ఫాస్టర్ జయరాజు, మనీష, విక్రం తదితరులు పాల్గొన్నారు.

అక్కెనపల్లి(నార్కట్‌పల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: అక్కెనపల్లి పంచాయతీ పరిధిలోని బాజకుంటలోని ఆంగ్ల మాధ్యమం ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు సోమవారం మాజీ ఎంపీటీసీ కొమ్ము యాదయ్య బెల్టులను, బూట్లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదువుకొని సేవా దృక్పథంతో పని చేయాలని కోరారు.

చిట్యాల, న్యూస్‌టుడే: చిట్యాలలోని భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు యువజన సంఘాల సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ నీటి క్యానును మంగళవారం బహూకరించారు. కార్యక్రమంలో కేంద్రం బోధకురాలు ఆవుల గీత తదితరులు పాల్గొన్నారు.

పెద్దకాపర్తి: గ్రామంలో తాటిచెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు జారిపడి వడ్డగాని భిక్షం (50) గీతకార్మికుడు సోమవారం రాత్రి మృతిచెందారు. కల్లుగీసేందుకు వనంలోకి వెళ్లిన భిక్షం రాత్రి వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు వనంలోకి పరిశీలించగా మృతదేహాన్ని గుర్తించారు. మృతుని కుటుంబానికి పరిహారం చెల్లించాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పామనగుల్ల అచ్చాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వెలిమినేడు: డిసెంబర్ 31న జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో గాయపడిన హైదరాబాద్ అంబర్‌పేటకు చెందిన దేవరుప్పల శ్రీకాంత్ (22) హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందారని చిట్యాల ఏఎస్సై జి.సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

చిట్యాల,న్యూస్‌టుడే: చిట్యాలలోని తొమ్మిదోవార్డులో చెత్త సేకరణ బుట్టలను మంగళవారం పంచాయతీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచి గుండెబోయిన శ్రీలక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు శేపూరి రవీందర్ పాల్గొన్నారు.

సినిమాలు

నకిరేకల్: **వెంకటేశ్వర** - ఎంసీఏ
రామకృష్ణ - 2 కంట్రీస్
చిట్యాల: సుజన -ఎంసీఏ

ఆవిర్భావ సభను విజయవంతం చేయండి

శాలిగౌరారం, న్యూస్‌టుడే: ఈనెల 4న శాలిగౌరారంలో జరుగు తెలంగాణ సామాజిక, ప్రజాసంఘాల ఐక్యవేదిక టీ-మాస్ ఫోరం ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం కేవీపీఎస్ నాయకులు సభ కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు గద్దపాటి అరవింద్, మక్క బుచ్చిరాములు, తాడూరి విద్యావతి, బట్ట రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



మరమ్మతులకు నోచుకోని వర్క్ఇన్‌స్పెక్టర్ నివాసం



చెరుకుపల్లిలో శిథిలమైన మూసీ సిబ్బంది గృహాలు



నిరుపయోగంగా ఉన్న గజఈతగాని నివాసం

శిథిలమైన 'మూసీ' భవనాలు

దర్పణం

జిల్లాలో రెండోపెద్ద ప్రాజెక్టుగా ఉన్న మూసీ జలాశయం సిబ్బందికి నిర్మించిన నివాస భవనాలు శిథిలమవుతున్నాయి. ఆనాడు నిర్మించిన నివాస గృహాలు తిరిగి ఇప్పటికి మరమ్మతులు చేయలేదు. మూసీ డ్యామ్ దిగువన, అతిథిగృహం వద్ద, కేతేపల్లి, చెరుకుపల్లి, పిల్లలమర్రి, సూర్యాపేట పట్టణాల్లో ఇంజినీర్లు, వర్క్ఇన్‌స్పెక్టర్లు, గ్యాంగ్‌మెన్‌లకు ఈ గృహాలను నిర్మించారు. మొదట్లో సిబ్బంది వీటిలో నివాసముండేవారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన వారు ఖాళీ చేయడం, ప్రాజెక్టు నిండకపోవడంతో సిబ్బంది స్థానికంగా ఉండకపోవడంతో రూ.లక్షలు ఖర్చుచేసి నిర్మించిన నివాసగృహాలు శిథిలమవుతున్నాయి.

– కేతేపల్లి, న్యూస్‌టుడే:

గౌరవ గృహాలకు వెంటనే నిధులు మంజూరు: ఏపీడీ

కడపర్తి(నకిరేకల్), న్యూస్‌టుడే: గౌరవ గృహాలకు అడిగిన వెంటనే నిధులు మంజూరు చేస్తున్నామని ఉపాధిహామీ క్లస్టర్ ఏపీడీ ముత్తయ్య చెప్పారు. మంగళవారం కడపర్తిలో మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు ఎంపీడీవో బి.యాకూబ్‌నాయక్‌తో కలిసి చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. అర్హులైన ప్రతి పేదకుటుంబానికి మరుగుదొడ్డిని మంజూరు చేస్తున్నామన్నారు. ఎంపీడీవో యాకూబ్‌నాయక్ మాట్లాడుతూ మండలంలో ఆరు గ్రామాల్లో మొదటి దశలో ఓడీఎఫ్ సాధించేందుకు కృషిచేస్తున్నామని వివరించారు. సర్పంచి దుబ్బాక మంగమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఈవో జి.చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధిహామీ ఈసీ స్వాతి, టీఏ శ్రీధర్‌రావు, పంచాయతీ కార్యదర్శి పి.నాగమణి, ఎఫ్ఏ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



పిట్టంపల్లిలో గౌరవ గృహాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ


పిట్టంపల్లి(కట్టంగూరు), న్యూస్‌టుడే: మరుగుదొడ్డి నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపీపీ కొండ లింగస్వామి కోరారు. పిట్టంపల్లిలో మంగళవారం లబ్ధిదారులతో మాట్లాడారు. ఉపసర్పంచి నాగార్జున, సాంకేతిక సహాయకుడు శ్రీను, తెరాస నాయకులు పాల్గొన్నారు.

ఈదులూరు(కట్టంగూరు), న్యూస్‌టుడే: ఈదులూరులో మరుగుదొడ్డి నిర్మాణం పూర్తిచేసుకున్న లబ్ధిదారులకు మంగళవారం ఈవోపీఆర్డీ లక్ష్మయ్య చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. సర్పంచి ఐతగోని నారాయణ, కార్యదర్శి స్వామి, క్షేత్రసహాయకుడు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట, న్యూస్‌టుడే: వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం లక్ష్యాన్ని పూర్తిచేయాలని సర్పంచి నకరేకంటి మొగిలయ్య, ఈవోపీఆర్డీ పెరిక శ్రీరాములు కోరారు. రామన్నపేటలోని పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రామన్నపేటను బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామంగా ప్రకటించేందుకు అందరూ కృషి చేయాలన్నారు. సమావేశంలో ఉప సర్పంచి కూనూరు క్రిష్ణ, వార్డుసభ్యులు వనం చంద్రశేఖర్, బుర్రి రవీందర్, గొలుసుల ప్రసాద్, ఎండీ జమీరొద్దీన్, నాయకులు పాల్గొన్నారు.

భాజపా జిల్లా కార్యవర్గ సభ్యునిగా సంజీవరెడ్డి

సిరిపురం (రామన్నపేట), న్యూస్‌టుడే: భాజపా జిల్లా కార్యవర్గ సభ్యునిగా సిరిపురానికి చెందిన ఏళ్ల సంజీవరెడ్డి నియమితులయ్యారు. మంగళవారం భువనగిరిలోని పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు ఆయనకు నియామకపు ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుదర్‌రావు మాట్లాడారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గర్దాసు సురేశ్, మడూరి ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.



ఏళ్ల సంజీవరెడ్డికి నియామక పత్రాన్ని అందజేస్తున్న భాజపా జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్, డాక్టరు కాసం వెంకటేశ్వర్లు

భగవద్గీతా ప్రచార మండలి కార్యవర్గం

నకిరేకల్, న్యూస్‌టుడే: నకిరేకల్ భగవద్గీతా ప్రచార మండలి నూతన కార్యవర్గం మంగళవారం గీతామందిరంలో ప్రమాణస్వీకారం చేసింది. అధ్యక్షురాలిగా గుండా అరుణ, ఉపాధ్యక్షులుగా వీర్లపాటి జయమ్మ, సోమా గీత, వీర్లపాటి జానయ్య, వేమారపు నర్సమ్మ, ప్రధాన కార్యదర్శిగా ఉప్పల ప్రమీల, తదితర కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో వెంకటేశ్వర దేవాలయ అధ్యక్షుడు భోనగిరి వెంకటేశ్వర్లు, భజన మండలి అధ్యక్షుడు గంజి మారయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

పెర్కకొండారం(శాలిగౌరారం), న్యూస్‌టుడే: పెర్కకొండారం కాంగ్రెస్ కమిటీ, యువజన కమిటీల నూతన కార్యవర్గాన్ని డీసీసీ ఉపాధ్యక్షులు నూక సత్తయ్య, మండల నాయకులు నూక జానయ్యల సమక్షంలో మంగళవారం ఎన్నుకున్నట్లు కమిటీ తెలిపింది. అధ్యక్షులుగా దేవరకొండ వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంటు యామగాని వెంకన్న, ఉపాధ్యక్షులు గుండెబోయిన రాజు, జక్కుల సైదులు, ప్రధాన కార్యదర్శి నంద్యాల మల్లారెడ్డి, సహాయ కార్యదర్శి బత్తుల సైదులు, కార్యదర్శులుగా మాచర్ల శంభులు, అలిశెట్టి సోమయ్య, కోశాధికారి పాక పిచ్చయ్య, ప్రచార కార్యదర్శి టేకుల రమేష్ తదితర కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

యువజన కాంగ్రెస్ కమిటీ ఎన్నిక: గ్రామశాఖ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా పల్స సైదులు, వర్కింగ్ ప్రెసిడెంటు బత్తుల జలెందర్, ఉపాధ్యక్షులు దేవరకొండ నాగరాజు, పగిడిమర్రి వెంకన్న, ప్రధాన కార్యదర్శి రెడిమళ్ల బాలకృష్ణ, సహాయ కార్యదర్శి నారగాని శంకర్, కార్యదర్శులుగా కన్నెబోయిన రవి, ఆలూరి జాన్‌రెడ్డి, శీలం తిరుమలేష్, కోశాధికారి ఆరాల వేణు, ప్రచార కార్యదర్శి దర్నెబోయిన శ్రవణ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు పేర్కొన్నారు.

చికిత్స పొందుతూ మృతి

బ్రాహ్మణవెల్లంల(నార్కట్‌పల్లి), న్యూస్‌టుడే: బ్రాహ్మణవెల్లంలలో సోమవారం ఓ మహిళ కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యకు ప్రయత్నించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బ్రాహ్మణవెల్లంలకి చెందిన దామెర లక్ష్మమ్మ(32) కుటుంబంలో కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. చేసేది లేక సోమవారం కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యకు ప్రయత్నించారు. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందారు. సోదరుడు లింగస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై గోవర్ధన్ తెలిపారు.

పాడి సంపద అభివృద్ధికి కృషి

చెరుకుపల్లి(కేతేపల్లి), న్యూస్‌టుడే: వ్యవసాయ రంగానికి ప్రధానమైన పశుసంపద అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని పశువైద్యాధికారి మల్లేష్ పేర్కొన్నారు. చెరుకుపల్లిలో మంగళవారం పాడి గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చెరుకుపల్లి గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బంటు మహేందర్, ఎల్ఎస్ఏలు గిరిజారాణి, వసీముద్దీన్, నగేష్, గోపాలమిత్రలు, రైతు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్



చేనేతకారులపై నిర్లక్ష్యం తగదు

వెల్లంకి (రామన్నపేట), న్యూస్‌టుడే: చేనేత కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ విమర్శించారు. వెల్లంకిలో మంగళవారం సంఘం గ్రామసభలో మాట్లాడారు. రాయితీపై నూలు తదితర వస్తువులను పంపిణీ చేస్తున్నట్లు సీఎం కేసీఆర్ తప్పుడు ప్రచారం చేయటం తగదన్నారు. కార్మికులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు వనం ఉపేందర్, వనం పురుషోత్తం, ఈపూరి చెన్నయ్య, పున్న అంజయ్య, దత్తాద్రి పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో వైద్యుల నిరసన

నకిరేకల్, న్యూస్‌టుడే: భారత వైద్య మండలి(ఎంసీఐ) స్థానంలో జాతీయ వైద్య కమిషన్(ఎన్ఎంసీ) ఏర్పాటు చేయడానికి ఉద్దేశించిన బిల్లును వ్యతిరేకిస్తూ మంగళవారం నకిరేకల్‌లో ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్యులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఓపీ సేవలను నిలిపివేశారు. కార్యక్రమంలో సర్జన్స్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, ఐఎంఏ ప్రతినిధి రాపోలు మంజుల మాట్లాడుతూ వైద్య విద్య భారంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఔషధ వ్యాపారుల సంఘం ప్రతినిధి చిలుకూరి వెంకటేశ్వర్లు, వైద్యశాలల సిబ్బంది పాల్గొన్నారు.

సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి


నార్కట్‌పల్లి, న్యూస్‌టుడే: సేవా దృక్పథాన్ని అలవర్చుకొని సమాజంలో సేవా కార్యక్రమాలు నిర్వహించటంలో ప్రతి ఒక్కరూ ముందుండాలని ఆల్ ఇండియా మానవత్వ సందేశ సేవా సమితి కన్వీనర్ మౌలానా ఇస్మాయిల్ అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో బుధవారం కామినేని ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసి మాట్లాడారు. కులమతాలకతీతంగా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అబ్దుల్ కరీం, మహ్మద్ ఆసీఫ్, రఫీ, పీఆర్‌వో సర్దార్, యాసిన్‌ఖాన్, ఉరూజ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

నివాళి

చందుపట్ల(నకిరేకల్), న్యూస్‌టుడే: భాజపా కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షుడు యానాల శ్రీనివాస్‌రెడ్డికి పితృవియోగం కలిగింది. ఆయన తండ్రి లింగారెడ్డి (65) మంగళవారం చందుపట్లలో అనారోగ్యంతో మృతిచెందారు. లింగారెడ్డి మృతిపై భాజపా కిసాన్‌మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు గోలి మధుసూదన్‌రెడ్డి, భాజపా జిల్లా అధ్యక్షుడు నూకల నర్సింహారెడ్డి, మండలశాఖ అధ్యక్షుడు గుడుగుంట్ల సాయన్నగౌడ్, నర్సింగ్ సోమేశ్వర్, ఎమ్మెల్యే వీరేశం సతీమణి పుష్ప తదితరులు సంతాపం తెలిపారు. లింగారెడ్డి మృతదేహానికి నివాళి అర్పించారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే

నకిరేకల్, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషిచేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చెప్పారు. మంగళవారం నకిరేకల్‌లో టీయూటీఎఫ్ నూతన సంవత్సర దైనందిని, కాలమానిని ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు కందాళ పాపిరెడ్డి, టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వి.నారాయణయాదవ్, నకిరేకల్‌శాఖ అధ్యక్షుడు ఎస్.వెంకటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి బి.ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.


నకిరేకల్‌లో టీయూటీఎఫ్ దైనందిని, కాలమానిని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

కేతేపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కేతేపల్లి ఎంపీపీ గుత్తా మంజుల పేర్కొన్నారు. పీఆర్టీయూ నూతన సంవత్సర దైనందిని, కాలమానిని మంగళవారం మండల వనరుల కేంద్రంలో ఆవిష్కరించారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు ఉపాధ్యాయుల భాగస్వామ్యంతోనే విజయవంతమవుతాయని చెప్పారు. కార్యక్రమంలో ఎంఈవో వై.వెంకటేశ్వర్లు, పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ముదిరెడ్డి నిరంజన్‌రెడ్డి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.వెంకటరెడ్డి, టి.శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వట్టిమర్తి(చిట్యాల), న్యూస్‌టుడే: కాంగ్రెస్ వట్టిమర్తి గ్రామశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన కాలమానిని నల్గొండలో సీఎల్పీ ఉపనేత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలు ఆవిష్కరించారని నాయకులు పర్నె రవీందర్‌రెడ్డి, నర్రా భిక్షంరెడ్డిలు తెలిపారు. కార్యక్రమంలో అలుగుబెల్లి రవీందర్‌రెడ్డి, మేడి నర్సింహ, నర్రా శ్రీకాంత్‌రెడ్డి, మేడి రాజు, జాల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని పీఆర్టీయూ నూతన సంవత్సర దైనందిని, కాలమానిని మంగళవారం ఎంపీపీ లోకసాని లావణ్య, జడ్పీటీసీ సభ్యురాలు అయిత గోని సునీత వెంకన్నగౌడ్, ఎంపీడీవో గంజి హరీష్‌కుమార్, ఎంఈవో నాగయ్యలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు పున్న శ్రీనివాస్, లోకసాని రవికాంత్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన సంవత్సర దైనందినిని మంగళవారం మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ దైనందిని ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు మార్గదర్శిలా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎడ్ల సైదులు, శేఖర్‌రెడ్డి, క్రిష్ణ, భానుప్రకాష్, శ్రీనివాసరెడ్డి, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



